WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, నవంబర్ 3, 2024 | సంపుటి - 21 | సంచిక 45 | వెల - 7 | పేజీలు -12 + 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## 25నుంచి పార్లమెంట్ సమావేశాలు

కీలక బిల్లులకు ఆమోదించే అవకాశం

పార్లమెంట్ శీతాకాల సమావేశాల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం సమాయత్తమవుతోంది. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకూ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలిసింది.

## క్రమంగా పెరుగుతున్న చలి

పలు జిల్లాల్లో క్రమంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు

2లో..



# వింత రోగాలతో జనం విలవిల

## ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు కిటకిట

### కాళ్ళ, కీళ్ల నొప్పులతో జ్వర పీడితులు

- రోజురోజుకూ పెరుగుతున్న రోగుల సంఖ్య
- రాష్ట్ర వ్యాప్తంగా ఆగని ప్రై"వేట్" ఆస్పత్రుల దోపిడీ
- కొరవడిన పాలకుల నిఘా, నియంత్రణ

గంగుల రాంగోపాల్, బ్యూరో చీఫ్

హైదరాబాద్, నవంబర్2(నినాదం):

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాళ్ళ కీళ్ల నొప్పులు వింత రోగాలతో గత రెండు,మూడు నెలలుగా జనం విలవిలలాడుతుండగా రోగులతో ఆసుపత్రులు కిటకిటలాడుతు న్నాయి. జ్వర పీడుతుల సంఖ్య కూడా రోజురోజుకూ పెరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో దాదాపుగా ఇదే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సూది ఉంటే మందు లేక, అన్నీ ఉన్న చోట వైద్య, సిబ్బంది అందుబాటులో లేక, ఒక వేళ ఉన్నా సమయానికి రాక జనం అవస్థలు పడుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రాణాలు కాపాడుకునేందుకు చేసేదేమీ లేక అప్పులు చేసి ప్రై"వేట్" ఆస్పత్రుల్లో గుమ్మరిస్తున్నారు. ప్రైవేట్ ఆసుపత్రులలో లేని పోని టెస్టుల పేరుతో అందివచ్చిన అవకాశాన్ని అనుకూలంగా మలుచుకుంటూ పేదల రక్తమాంసాన్ని పీల్చి పిప్పి చేస్తున్నా పాలకుల నిఘా, నియంత్రణ కొరవడి ప్రైవేట్ ఆసుపత్రులలో దోపిడీ ఆగకుండా కొనసాగుతుంది. తెలంగాణ జిల్లాల్లోని పట్టణాలు, పల్లెల్లో వింత జ్వరాలు విజృంభించి కాళ్ళ, చేతి, కీళ్ల, ఒళ్ళు నొప్పులతో బాధితులు బాధపడుతున్నారు. వింత జ్వరాలు జనాలను పట్టి పీడిస్తున్నాయి.

4లో..

రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల్లోనూ ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు రోగులతో కిటకిట లాడుతున్నాయి. మరోవైపు డెంగ్యూ ఫీవర్ పేరుతో కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రులు బాధితులను నిలువు దోపిడి చేస్తున్నాయి. ప్రభుత్వం ఆసుపత్రుల్లోని వైద్య, సిబ్బందికి ఫీవర్ లపై ప్రజలకు అవగాహన కల్పించకపోవడంతో పాటు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయకపోవడం ఈ పరిస్థితికి కారణం అనే ఆరోపణలు పెద్ద ఎత్తున వెల్లువెత్తుతున్నాయి. ప్రతి ఇంటిలోనూ ఎక్కువ సంఖ్యలో జ్వర పీడీతులు ఉండడం, తక్కువ ఖర్చుతో ఆర్ఎంపి, పిఎంపీలతో వైద్యం చేయించుకోవడానికి ముగ్గు చూపుతున్నారు. వారు సొంతంగా మెడికల్ షాప్ లకు వెళ్లి మందులు తీసుకోవడం, లేదా ఆర్ఎంపి, పిఎంపీ వైద్యులతో చికిత్స చేయించుకుంటున్నారు.

## కమీషన్లకు కక్కుర్తిపడి

# కేంద్ర నిధులు డైవర్ట్

### మోదీ హయాంలో రాష్ట్రానికి అత్యధిక సీఆర్ఐఎఫ్ నిధులు

- గత పాలనలో ప్రొటోకాల్ పాటించలే
- పగలు పంతాలతో సాధించి దేమిటి ?
- కలిసికట్టుగా అభివృద్ధి చేద్దాం
- ప్రజల ఆకాంక్షల నెరవేరుద్దాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్, నవంబర్2 (నినాదం):

ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో తెలంగాణ రాష్ట్రానికి అధిక సీఆర్ఐఎఫ్ నిధులు మంజూరయ్యాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శనివారం కరీంనగర్ జిల్లా చొప్పదండి శాసనసభ నియోజక వర్గంలోని మల్యాల మీదుగా మేడిపల్లి మండలం కాచారం వరకు రూ.25 కోట్లతో డబుల్ లైన్ రోడ్డు విస్తరణ పనులను కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ పగలు, పంతాలు, రాజకీయ కక్షలతో సాధించేదేమీ లేదని, గొడవలు, కార్యకర్తలు కొట్టుకోవడం తప్ప అన్నారు.

▸▸తరువాయి2లో

## విషవాయువు లీక్.. 30 మంది కార్మికులకు అస్వస్థత

02

అమరావతి, నినాదం:

బాపట్ల జిల్లా నిజాంపట్నం మండలం గోకర్ణమఠంలో రాయల్ మెరైన్ రొయ్యల ప్రాసెసింగ్ కంపెనీలో విషవాయువు లీకై 30 మంది కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. శనివారం ఉదయం కంపెనీలోని పైపులైన్ నుంచి లీకేజీ ఏర్పడి విషవాయువు వెలువడిరది. దీంతో అక్కడే పనిచేస్తున్న సుమారు 30 మంది కార్మికులు తీవ్ర అస్వస్థ లోనయ్యారు. కార్మికులకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, కళ్లు మండడం, కళ్లు ఎర్రగా కావడంతో వారిని నిజాంపట్నం , పిట్టవానిపాలెం ప్రభుత్వ ఆస్పత్రులకు తరలించారు.

## బిఆర్ఎస్ కూడా మూసీ ప్రణాళిక చేసింది

### ఇప్పుడేమో కాదని వాదిస్తోంది: అసదుద్దీన్ ఓవైసీ

హైదరాబాద్,నవంబర్2(నినాదం):

మూసీ ప్రక్షాళన కోసం ఆనాడు బిఆర్ఎస్ ప్రణాళికలు చేసి ఇవాళ్ల మాటమార్చి మాట్లాడడం దారుణమని, భారాస నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'మూసీ ప్రక్షాళన కోసం భారాస ప్రణాళికలు చేయలేదా? ఆ ప్రణాళిక వద్దని నేను చెప్పలేదా? అప్పటి విషయాలన్నీ ఇప్పుడు బయటపెట్టాలా? నేను నోరు విప్పితే భారాస వాళ్లు ఇబ్బంది పడతారని అన్నారు. ఇళ్లు కదల్చకుండా మూసీ ప్రక్షాళన చేస్తే స్వాగతిస్తాం. భారాస విధానాలు స్థిరంగా ఉండాలి. ఆ పార్టీకి జీహెచ్ఎంసీలో ఎక్కువ సీట్లు మా చలవే. ఎంఐఎం మద్దతుతోనే ఎక్కువ సీట్లు వచ్చాయి. 24 మందిని మార్చి ఉంటే భారాస మళ్లీ గెలిచేది. అప్పట్లో ఆ పార్టీ నేతలకు అహంకారం ఉండేది.

2లో..





## అందుకే జగన్, షర్మిల మధ్య ఆస్తుల తగాదాలు

న్యూఢిల్లీ, (నినాదం):

మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కేసుల వ్యవహారం కేంద్రం చేతుల్లోనే ఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఆరోపించారు. జగన్ అక్రమాస్తుల కేసు 11 ఏళ్లుగా తేలలేదు కాబట్టే ఇప్పుడు ఆస్తుల పంచాయితీ వచ్చిందని నారాయణ ఆరోపించారు. ఢిల్లీ వేదికగా నారాయణ మీడియాతో మాట్లాడారు.

2లో..



## జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత

### ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టిన ఆర్మీ

న్యూఢిల్లీ, నినాదం:

జమ్ము కశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత కొనసాగుతోంది. తాజాగా అనంత్‌నాగ్ జిల్లాలో శనివారం ఉదయం ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. ఈ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కి ఉన్నారన్న సమాచారంతో హల్కన్ గలి ప్రాంతంలో భద్రతా బలగాలు, స్థానిక పోలీసులు సంయుక్త ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో ఉగ్రవాదులకు భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి.

2



## ఎక్స్ ఉద్యోగులకు ఎలాన్ మస్క్ షాక్

న్యూఢిల్లీ, నినాదం:

బిలియనీర్ ఎలాన్ మస్క్ ఆధీనంలోని మైక్రోబ్లాగింగ్ సైట్ ఎక్స్ తన ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. నవంబర్ 5న జరగున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా బరిలోకి దిగిన మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను ప్రమోట్ చేయడంలో బిజీగాఉన్న మస్క్.. తన ఎక్స్ ప్లాట్‌ఫామ్‌లో ఉద్యోగులకు ఉద్వాసన పలికినట్లు తెలిసింది.

2

## మూడేళ్ల బాలికపై అత్యాచారం

అమరావతి, నినాదం:

తిరుపతి జిల్లా వడమాలపేటలో మూడేళ్ల బాలికపై అత్యాచారం జరిగింది. వరుసకు మామ అయ్యే యువకుడు బాలికకు చాకెట్లు ఆశచూపి దారుణానికి పాల్పడ్డాడు. నిన్న సాయంత్రం గ్రామంలోని స్కూల్ సమీపంలోకి తీసుకెళ్లి ఆ చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడి ఆమెను చంపివేశాడు.

2



## బిజెపి రాష్ట్రాల్లో చీకట్లు..

# తెలంగాణలో వెలుగులు

- 11 నెలల్లోనే సంక్షేమం, అభివృద్ధి పరుగులు
- 48 గంటల్లోనే రెండు వాగ్దానాలను నెరవేర్చాం
- 11 నెలల్లోనే దాదాపు 50వేల మంది యువతకు ఉద్యోగాలు

### బిఆర్ఎస్ దుష్పరిపాలనకు చరమగీతం పాడాం... పేదలకు ఆరోగ్యశ్రీని పది లక్షలకు పెంచాం

### ప్రధాని మోడీ విమర్శలకు సీఎం రేవంత్ ఘాటు సమాధానం

కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో ఆనందం వెల్లువిరుస్తోంది.. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే రెండు వాగ్దానాలను నెరవేర్చాం.. 11 నెలల్లోనే దాదాపు 50వేల మంది యువతకు ఉద్యోగాలు కల్పించామని సీఎం రేవంత్ ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ప్రియమైన నరేంద్ర మోదీ జీ. నా రాష్ట్రం, నా ప్రభుత్వం గురించి మీరు చేసిన ప్రకటనలలో అనేక అపోహలు, అవాస్తవాలపై స్పష్టత ఇవ్వడానికి నేను సంతోషిస్తున్నాను. డిసెంబర్ 7 న తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి రాష్ట్రంలో ఆనందం ఆశలు వెల్లువెత్తాయి. దశాబ్దం బీఆర్ఎస్ దుష్పరిపాలన పోయి ప్రజల్లో సంతోషం వెల్లివిరిసిందన్నారు.

02

హైదరాబాద్,నవంబర్2(నినాదం):

కాంగ్రెస్ హయాంలో చీకట్లను తరిమేసి వెలుగులు నింపామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రుణమాఫీ, తక్కువ ధరకే గ్యాస్ సిలిండర్ ఇలా తదితర అంశాలను వివరిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ మేరకు ప్రధాని మోడీ విమర్శలకు ఘాటు సమాధానం ఇచ్చారు. బాధ్యతలు స్వీకరించిన రెండు రోజుల్లోనే, తెలంగాణ ప్రభుత్వం మొదటి, రెండవ వాగ్దానాన్ని నెరవేర్చింది. అన్ని టీజీఎస్ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల ఆరోగ్య సంరక్షణ, ఆసుపత్రి కవరేజీని విడుదల చేసింది.



## అద్భుతమైన స్కీములకు స్కాములుగా ముద్ర

బూట్ల చప్పుళ్లతో తెల్లారుతున్న తెలంగాణ

ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై కెటిఆర్ విమర్శలు

వివరాలు 2లో..

## ప్రజాపాలన అంటే ప్రతిపక్షం గొంతు నొక్కడమా?

ప్రశ్నిస్తే కేసులు పెట్టి బెదిరిస్తారా

### శ్రీనివాస్ గౌడ్ తదితరులపై కేసులు దారుణం

ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

## 25నుంచి పార్లమెంట్ సమావేశాలు

**న్యూఢిల్లీ, నినాదం:**

పార్లమెంట్ శీతాకాల సమావేశాల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం సమాయత్తమవుతోంది. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకూ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలిసింది. 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' ప్రతిపాదనపై ఈ శీతాకాల సమావేశాల్లో కీలకంగా చర్చించనున్నారు. వక్ఫ్ సవరణ బిల్లు 2024కు కూడా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోద ముద్ర పడే అవకాశం ఉంది. 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' ప్రతిపాదన, వక్ఫ్ సవరణ బిల్లు.. ప్రధానంగా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ రెండు అంశాల చుట్టూనే వాడీవేడిగా సాగనున్నాయి. 'వన్ నేషన్ –వన్ ఎలక్షన్' ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఇప్పటికే ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదికను మంత్రివర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. జమిలి ఎన్నికల నిర్వహణ కోసం 18 రాజ్యాంగ సవరణలను ఈ హైలెవల్ కమిటీ సిఫార్సు చేసింది. కాగా, వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. పార్లమెంట్‌లో బిల్లును అడ్డుకుంటామని 15 విపక్ష పార్టీలు ఇప్పటికే హెచ్చరించాయి.దేశంలోని ఓటర్లు అందరూ లోక్ సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒకేసారి ఓటు హక్కును వినియోగించు కోవడం. కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రతినిధులను ఎన్నుకునేందుకు ఒకే సమయంలో కాకపోయినా... ఒకే ఏడాదిలో ప్రజలు ఓటేస్తారు.

## రాష్ట్రంలో క్రమంగా పెరుగుతున్న చలి

**హైదరాబాద్ : నినాదం:**

తెలంగాణలో క్రమంగా చలి ప్రభావం మొదలైంది. దీపావళికే తీవ్ర చలి ఉండాల్సి ఉండగా కొంత ఆలస్యంగా పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోతున్నాయి. ఇలా చలి తీవ్రతను పెంచుతున్నాయి. చలి ప్రభావంతో జనం గజగజ వణుకుతున్నారు. ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోతుండటంతో చలి తీవ్రత పెరుగుదలకు కారణమైంది. సాయంత్రం ఆరు గంటలు అయ్యిందంటే ప్రజలు చలికి ఇళ్ల తలుపులు మూసుకుంటున్నారు. మళ్లీ ఉదయం ఎనిమిది గంటలు అయితేగానీ తలుపులు తీయడం లేదు. అప్పటి వరకు రోడ్లు కూడా నిర్మానుష్యంగా మారుతున్నాయి. చలి తీవ్రతకు చిన్నపిల్లలు, వృద్ధులు, బస్టాండ్లు, రహదారులపై యాచకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెల్లవారుజామున వాకింగ్‌కు వెళ్లే జనం, పాల వ్యాపారులు, పేపర్ బాయ్స్, మునిసిపల్ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. వివిధ పనులు, అవసరాల రీత్యా తెల్లవారుజామున ద్విచక్ర వాహనాలపై తిరిగేవారు అవస్థలు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చలిమంటలు కాచుకుంటున్నారు. సంక్రాంతి, శివరాత్రి ముగిసేవరకు చలి తీవ్రత తీవ్రంగా ఉండనుంది.

## బిఆర్ఎస్ కూడా మూసీ ప్రణాళిక చేసింది

ఎక్కువ మంది సంతానం ఉండాలని చంద్రబాబు, స్టాలిన్ అంటున్నారు. అదే విషయాన్ని నేను చెప్పి ఉంటే రాద్దాంతం చేసేవారు. దక్షిణ భారత్‌లో జననాల రేటు తక్కువగా ఉందని చంద్రబాబు గుర్తించారు. జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాదికి నష్టం. అసెంబ్లీ, లోక్‌సభ స్థానాల సంఖ్య తగ్గుతుంది. బాగా పనిచేసిన రాష్ట్రాలను ప్రోత్సహించకుండా శిక్షిస్తే ఏం లాభమని అసదుద్దీన్ ప్రశ్నించారు.

## అందుకే జగన్, షర్మిల మధ్య ఆస్తుల తగాదాలు

జగన్ అక్రమస్తుల కేసును మోదీ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని అన్నారు. అప్పుడు అన్నా చెల్లెళ్ల పంచాయితీ కూడా తేలిపోతుందని చెప్పారు. 11 ఏళ్ల నుంచి జగన్ బెయిల్‌పై ఉన్నారని గుర్తుచేశారు. ఆయన కోర్టుకు కూడా వెళ్లడం లేదని విమర్శించారు. మాయల పకీర్ ప్రాణం పక్షిలో ఉన్నట్లుగా జగన్ కేసుల వ్యవహారం బీజేపీ చేతిలో ఉందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కారం చేయకుండా రాజకీయం చేస్తుందని మండిపడ్డారు. తమిళనాడు, కేరళ, ఢిల్లీరాష్ట్రాలను లెఫ్ట్ నెంట్ గవర్నర్ల ద్వారా ఇబ్బందులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. సమాఖ్య వ్యవస్థను దెబ్బ తీసేలా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఒక దేశం ఒకే ఎన్నిక అనేది దేశనికి మంచిది కాదని అన్నారు. అధికారం కోసం దేశం వినాశనమైనా పరవాలేదని అనేలా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రాంతీయ పార్టీలు బలేపడేకొద్ది జాతీయ పార్టీలు నష్టపోతున్నాయని అన్నారు. సీపీఐ ప్రజా క్షేత్రంలో ఎదురీదుతుందని చెప్పారు. సీపీఐ క్షేత్ర స్థాయిలో బలపడటానికి కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. జార?ండ్‌లో సీపీఐ పార్టీ 9 సీట్లలో సొంతగా పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. మహారాష్ట్రలో ఇండియా కూటమి పొత్తులో భాగంగా ఒక స్థానంలో పోటీ చేస్తుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోదీ కాంగ్రెస్ రాష్ట్రాలను విమర్శించడం సిగ్గుచేటు అని అన్నారు. అధికారం కోసం సౌత్, నార్త్ అని బీజేపీ ప్రచారం చేస్తుందని మండిపడ్డారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అన్ని సక్రమంగా ఉన్నాయా అని ప్రశ్నించారు. మూసీ నది ప్రక్షాళనను వ్యతిరేకిస్తే హైదరాబాద్‌కు ద్రోహం చేయడమేనని అన్నారు. మూసీ ప్రక్షాళన విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు పోటా పోటీగా పోరాటం చేస్తున్నాయని సీపీఐ నారాయణ పేర్కొన్నారు.

## విషవాయువు లీక్.. 30 మంది కార్మికులకు అస్వస్థత

ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం అందించేందుకు బాపట్ల, గుంటూరు ఆస్పత్రికి తరలిస్తున్నారు. ఒక ప్రాంతంలో మాత్రమే విషవాయువు లీకైందని అగ్నిమాపక సిబ్బంది ప్రాథమిక అంచనాకు వచ్చారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. విషవాయువు లీకేజీలో యాజమాన్యం నిర్లక్ష్యంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. విషయం తెలుసుకున్న మంత్రి సత్యగాని ప్రసాద్ మాట్లాడుతూ బాధితులకు వెంటనే మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

## ఎక్స్ ఉద్యోగులకు ఎలాన్ మస్క్ షాక్

తాజా రౌండ్‌లో ఎక్స్‌లోని ఇంజినీరింగ్ విభాగం ఉద్యోగులను తొలగించినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. అయితే ఎంతమంది ఉద్యోగులను తొలగిస్తున్నది ఇంకా స్పష్టత రాలేదని సదరు నివేదిక తెలిపింది. రెండు నెలల క్రితం కంపెనీకి సంబంధించిన విషయాలపై ఉద్యోగులకు ఓ పేజీ నివేదిక ఇవ్వాలని ఎక్స్ కోరింది. దాని ఆధారంగా ఉద్వాసన పలికినట్లు సదరు నివేదిక పేర్కొంది. ఉద్యోగులకు మెయిల్స్ ద్వారా లేఆఫ్స్ సమాచారం అందించినట్లు తెలిసింది. అయితే, ఈ తాజా లేఆఫ్స్‌పై ఎక్స్ బహిరంగంగా ఎలాంటి ప్రకటనా చేయలేదు.

## జమ్ము కశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదులు ఏరివేత

ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. కాగా, కశ్మీర్ లోయలో శుక్రవారం ఉత్తరప్రదేశ్‌కు చెందిన వలస కార్మికులపై ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన చేసిన విషయం తెలిసిందే. ఈ కాల్పుల ఘటనలో ఇద్దరు కార్మికులు చనిపోగా.. ఇద్దరు గాయపడ్డారు. గాయపడిన వారిని శ్రీనగర్‌లోని జేవీసీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో అప్రమత్తమైన భద్రతా బలగాలు కశ్మీర్ లోయలో ఉగ్రవాదుల కోసం తీవ్రంగా గాలింపు చేపడుతున్నారు. మరోవైపు శనివారం ఉదయం నుంచి శ్రీనగర్‌లోని ఖాన్యార్ ప్రాంతంలో తుపాకుల మోత మోగుతోంది. ఇక్కడ ఉగ్రవాదులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు జరుగుతున్నట్లు కశ్మీర్ జోన్ పోలీసులు తెలిపారు. శుక్రవారం యూపీకి చెందిన ఇద్దరు వలస కార్మికులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపిన విషయం తెలిసిందే. దీంతో అప్రమత్తమైన భద్రతా బలగాలు, పోలీసులు సంయుక్తంగా ఆ ప్రాంతంలో కార్డన్‌సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. అప్రమత్తమైన భారత దళాలు.. వారిపై ఎదురు కాల్పులకు దిగారు. ప్రస్తుతం అక్కడ ఎదురుకాల్పులు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఇప్పటి వరకూ ఇరువైపులా ఎలాంటి ప్రాణ నష్టం జరిగినట్లు నివేదికలు లేవని వెల్లడిరచారు.



# కమీషన్లకు కక్కుర్తి పడి కేంద్ర నిధులు డైవర్ట్

మొదటిపేజీ తరువాయి




ఎన్నికల వరకే రాజకీయాలు పరిమితం కావాలని, ఆ తరువాత అభివృద్ధి అంతిమ లక్ష్యంగా ప్రజల ఆకాంక్షల నెరవేరుద్దాం అని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నడూ ప్రోటోకాల్ పాటించక కేంద్రం మంజూరు చేసిన నిధులను కూడా దారి మళ్లించిందని మండిపడ్డారు. కమీషన్లు, పేరు ప్రఖ్యాతలకే ప్రాధాన్యమిచ్చిందే తప్ప నిబంధనల ప్రకారం పని చేయలేదని, అధికారులను పనిచేసుకోనివ్వలేదన్నారు. చొప్పదండి నియోజక వర్గం మల్యాల మండల కేంద్రానికి రావడం, అభివృద్ధి చేద్దాం అని స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభతో కలిసి రూ.25 కోట్ల వ్యయంతో మల్యాల చౌరస్తా నుండి కాచారం వరకు నిర్మిస్తున్న డబుల్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందని అన్నారు. చాలా రోజుల తరువాత ప్రోటోకాల్ ను పాటించడం కన్పించిందని, ఇది మంచి వాతావరణం, అధికారులుకూడా ఆనందంగా ఉన్నారని తెలిపారు. గతంలో ఎట్లుందో మీరు చూశారు. గత బీఆర్ఎస్ పాలన ప్రోటోకాల్ పాటించలేదు, నిబంధనలను ఉల్లంఘించి కమీషన్లకే పరిమితమై పనులు చేయలే, నిబంధనలు పాటించలేదని అధికారులను కూడా పని చేయకుండా ఒత్తిడి తెచ్చారని, పేరు ప్రఖ్యాతులకే బీఆర్ఎస్ ప్రాధాన్యతనిచ్చి కమీషన్లు దండుకుందని ధ్వజమెత్తారు. గతంలో కేంద్ర నిధులను దారి మళ్లించారని ఆరోపించారు. ఎన్నికల వరకే రాజకీయాలు పరిమితం కావాలని,నియోజక వర్గ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయాల న్నదే మా అభిమతమన్నారు. ఈసారి కేంద్రం ఇచ్చిన నిధుల సద్వినియోగమయ్యేలా చూడాలని సూచించారు. రూ.25 కోట్ల నిధుల మల్యాల నుండి కాచారం వరకు డబుల్ లైన్ రోడ్డు పనుల శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందని, రోడ్డు విస్తరణ కోసం నిధులు మంజూరు చేసిన ప్రధాని నరేంద్ర మోదీ, నితిన్ గడ్కారీ కి కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గానికి గడ్కరీ అత్యధిక నిధులు మంజూరు చేశారని, తెలంగాణ రాష్ట్రానికి సీఆర్ఐఎఫ్ నిధులు కేటాయిం చిన ప్రధాని మోదీ, గడ్కరీకి ధన్యవాదాలు చెప్పారు. పగలు, పంతాలతో సాధించేదేమీ లేదన్నారు. కార్యకర్తలు కొట్టుకోవడం, గొడవలు జరగడం తప్ప జరిగేదేమీ లేదని, గొడవలు పక్కనపెట్టి రాజకీయాలకు అతీతంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నియోజక వర్గం అభివృద్ధి చేసుకోవాలన్నారు. అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు. రోడ్డు విస్తరణ విషయంలో సహకరిస్తున్న స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అభినందించారు.

## మూడేళ్ల బాలికపై అత్యాచారం

మొదటిపేజీ తరువాయి

తమ కూతురు కనిపించడం లేదని తల్లిదండ్రులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు విచారణ ప్రారంభించారు. అనుమానితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు శనివారం వెల్లడిరచారు. క్లూస్‌ను సేకరించి నిందితుడిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. బాలిక మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించామని వెల్లడిరచారు. కేసును ఫాస్ట్ ట్రాక్‌కోర్టులో గాని, ప్రభుత్వ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కాగా ఈ ఘటనపై సీఎం చంద్రబాబు, హోం మంత్రి అనిత స్పందించారు. ఈ సందర్భంగా ఘటనపై వారు విచారం వ్యక్తం చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాలిక కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, చిన్నారి కుటుంబానికి రూ. 10 లక్షలు అందజేయాలని కలెక్టర్‌ను సీఎం ఆదేశించారు.

# బిజెపి రాష్ట్రాల్లో చీకట్లు..మా రాష్ట్రంలో వెలుగులు



మొదటిపేజీ తరువాయి

గత 11 నెలల్లో తెలంగాణాలోని సోదరీమణులు, తల్లులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా ప్రయాణించారు. రాష్ట్రవ్యాప్తంగా 101 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారు. ఒక సంవత్సరంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 3,433.36 కోట్లు ఖర్చు చేశాం. మా మొదటి సంవత్సరం పూర్తి కాకముందే, మేము రైతులకి భరోసా ఇస్తూ రైతు రుణమాఫీని అమలు చేశాం. 22 లక్షల 22 వేల మంది రైతులు ఇప్పుడు ఎలాంటి రుణం లేకుండా, రాజులా జీవిస్తున్నారు. రూ. 2,00,000 వరకు రైతుల రుణాలన్నీ మాఫీ చేయబడ్డాయి. 25 రోజుల్లో 18 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశాం' అని సీఎం చెప్పుకొచ్చారు. ఇళ్లకు 200 యూనిట్ల వరకు గృహ విద్యుత్ ఛార్జీ లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీంతో మహిళలు మమ్మల్ని ఆశీర్వదిస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు ఎక్కువగా ఉంటే, కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో కేవలం రూ.500 కే సిలిండర్ లభిస్తుండడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మా హయాంలో ఇప్పటివరకు 1.31 కోట్లకు పైగా గ్యాస్ సిలిండర్ రీఫిల్‌లు జరిగాయి. 42,90,246 మంది లబ్ధిపొంది ఆనందం వ్యక్తం చేస్తున్నారు. యువత కోసం ఉద్యోగ నియామకాలను చేపట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించింది. అన్ని స్థాయిల పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహిస్తోంది. గ్రూప్ 1, 2, 3, 4 పరీక్షలను 11 నెలల కంటే తక్కువ సమయంలో నిర్వహించి, కాంగ్రెస్ ప్రభుత్వం 50,000 మంది అర్హులైన యువతకు ఉద్యోగాలు కల్పించింది. ఇది ఏ బీజేపీ రాష్ట్ర ప్రభుత్వం చేయని రికార్డు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలంగా పాఠశాల విద్యార్థులను విస్మరించింది. దశాబ్దం తర్వాత సంక్షేమ హాస్టళ్లలో పేద పిల్లలకు మెస్, కాస్మోటిక్ ఛార్జీలను 40 శాతానికి పైగా పెంచాం. గతంలో నిర్లక్ష్యానికి గురైన మూసీ నదిని శుభ్రం చేసి పునర్వైభవం తీసుకొస్తున్నాం. గత 10 ఏళ్లలో ఆక్రమణలకు గురై, ధ్వంసం చేసిన మా సరస్సులు, నాలాలు విలువైన నీటి వనరులను కూడా మేము పరిరక్షిస్తున్నాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్క అంగుళం సరస్సు కూడా ఆక్రమణకు గురికాలేదు. అలాగే మేము ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. మేము యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, జఎ స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల కోసం బాల్ రోలింగ్‌ను సెట్ చేశాం. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానంపై పవిత్రమైన నిబద్ధతతో ఉన్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు.గత 11 నెలల్లో మేము తెలంగాణలో చీకట్లను పారద్రోలి వెలుగులను నింపాం' అని రేవంత్ రెడ్డి ఎక్స్‌లో పోస్టు చేశారు.ప్రధాని మోదీ విమర్శలకు 'ఎక్స్' వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి సమాధానమిచ్చారు.

## అద్భుతమైన స్కీములకు స్కాములుగా ముద్ర

హైదరాబాద్:

కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అద్భుతమైన స్కీములను స్కాములని దుష్ప్రచారం చేసిన దుర్మార్గులు ఇకనైనా తీరు మార్చుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హితవు పలికారు. గత పదేండ్లలో తెలంగాణలో వేల కోట్ల అభివృద్ధి జరిగిందని కేంద్రం ప్రకటించిన లెక్కలను చూసైనా బుద్ధి తెచ్చుకోవాలంటూ చురకలంటించారు. కళ్లముందు ఆవిష్కృతమైన ఈ అద్భుతాలను చూసి ఇప్పటికైనా మారాలని సూచించారు. పంటల దిగుబడిలోనే కాదు, పశు సంపదలోనూ గత పదేండ్లు పండగేనని చెప్పారు. కులవృత్తులకూ కేసీఆర్ కొండంత అండగా నిలవడం వల్లే పశుసంపదలోనూ గణనీయ వృద్ధి సాధించని తెలిపారు. గ్రామీణ తెలంగాణలో ఉపాధి పెంచాలనే తపన, సంపద సృష్టిలో అందరినీ భాగస్వామ్యం చేయాలనే తాపత్రయం తమదని వెల్లడిరచారు. తెలంగాణలో ఉన్న డిమాండ్ తగ్గట్టుగా ఇక్కడే మాంసం, పౌల్ట్రీ ఉత్పత్తులు పెంచే ప్రయత్నం చేశామన్నారు. ఇతర రాష్ట్రాలనుంచి ప్రతినిత్యం వచ్చే వందలాది లారీల దిగుబడికి గత పదేండ్లలో కళ్లెంవేశాని చెప్పారు. ప్రతి ఆలోచన వెనక ఒక సుదీర్ఘ అధ్యయనం ఉందని, కేసిఆర్ లక్ష్యం ఆరోగ్య తెలంగాణ నిర్మాణమని స్పష్టం చేశారు. నేడు గొర్లు, చేప పిల్లల పంపిణీని నిలిపేసి కుల వృత్తులను రూపుమాపే కుట్రలు చేస్తున్న పాలకులారా కేంద్ర లెక్కలు చూసైనా బుద్ధి తెచ్చుకోవాలంటూ ఎక్స్ వేదికగా సూచించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయని కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామిక తెలంగాణలో మరోసారి ఎనుకటికాలంలా బూటుకాళ్ల శబ్దాలతో తెల్లవారే రోజులొచ్చాయని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు పెడతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హక్కులను అడిగితే బెదిరింపులకు పాల్పడుతారని, పోరాడితే సస్పెన్షన్లు చేస్తారని మండిపడ్డారు. ఇది నియంతృత్వ రాజ్యమని, ప్రభుత్వం నిర్బంధాన్ని నిర్మిస్తున్నదని చెప్పారు. పోరాటం తెలంగాణకు కొత్తకాదని, ఈ మట్టి పొత్తిళ్లలోనే పోరాటం ఉన్నదని తెలిపారు. ఆ సహజత్వాన్ని ఎత్తిపడుతూ నిర్బంధాన్ని ఎదురిస్తామని, ప్రజాస్వామిక తెలంగాణ పునరుద్ధరణకై పోరాడుతామని చెప్పారు. హైదరాబాద్‌లో 144 సెక్షన్ అమలులో ఉండగా, 13 జిల్లాల్లో అధికారికంగా, 20కిపైగా జిల్లాల్లో అనధికారికంగా కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ యాక్ట్‌ను అమలు చేస్తున్నది. ఈ నేపథ్యంలో కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.



## ప్రజాపాలన అంటే ప్రతిపక్షం గొంతు నొక్కడమా?

**హైదరాబాద్:**

ప్రజాపాలన అంటే ప్రజా సమస్యల పట్ల పోరాటం చేస్తున్న ప్రతిపక్షాల గొంతు నొక్కడమేనా అని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కేసులు కొత్త కాదని, ఎన్ని బెదిరింపులకు పాల్పడినా, అక్రమ కేసులు పెట్టినా ప్రజల తరుపున ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. ప్రజల కోసం పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. తమ నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడాన్ని హరీశ్ రావు తీవ్రంగా ఖండిరచారు. పేదల ఇండ్లు ఎందుకు కూలగొట్టారని ప్రశ్నించినందుకు కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం హేయమైన చర్య అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తనపై తన కుటుంబ సభ్యులతోపాటు పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టినంత మాత్రానా భయపడేది లేదని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. హన్వాడ మండల కేంద్రంలో 60, 70 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టేందుకు జాబితాలు సిద్ధం చేసినట్టు తెలిసిందని ఏ ఒక్కరూ భయపడవద్దని మీకు అండగా మేమున్నామని భరోసా ఇచ్చారు. వరద భాస్కర్ ఇంటికి పోతే అతనిని పోలీస్ వాళ్లు కొట్టారని బాధపడితే అడుగుదామని పోతే సీఐ లేరంటే కింద కూర్చున్నాం.. దానికి కూడా కేసు నమోదు చేసారా అంటూ ప్రశ్నించారు. కూలగొట్టిన దివ్యాంగుల ఇండ్లను కట్టివ్వమని కోరినం అదికూడా తప్పా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. అప్పన్నపల్లి బ్రిడ్జి నిర్మాణం రెండేండ్లలో పూర్తి చేశాం, పేదలకు మెరుగైన వైద్యం అందించాలని పెద్ద దవాఖాన నిర్మాణం చేశాం. వీటిపై అసత్య ప్రచారాలతో ఎన్నికల్లో ఓడిరచారు. ఇప్పటికీ అదే తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. పేదల పక్షాన అడుగుతున్న వారిపై తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని కేసులకు భయపడేది లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమాల్లో అనేక కేసులు నమోదు చేసినా జంకలేదు. ఇప్పుడు మీరు పెట్టే కేసులకు బెదిరిపోతామా.. మీ బండారాన్ని బయటపెట్టేందుకు ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రజలకు వివరిస్తామన్నారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అధికారులు, పోలీసులు కూడా గుర్తెరిగి ప్రవర్తించాలని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు.



# దేశవ్యాప్తంగా కులగణన జరగాల్సిందే

**కాంగ్రెస్ దీనికి కట్టుబడి ఉంది**

**కులగణనపై సలహాలు, సూచనలు తీసుకుంటం**

**సంక్షేమం అంటే కాంగ్రెస్ పార్టీ పేటెంట్**

**కులగణన కారక్రమం కోసం 5న రాహుల్ రాక**

**టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్**

హైదరాబాద్:

దేశవ్యాప్తంగా కులగణన జరగాలన్నది తమ పార్టీ నిర్ణయమని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. నవంబర్ 5న బోయినపల్లిలోని మహాత్మా గాంధీ ఐడియాలాజీ సెంటర్‌లో కులగణనపై సలహాలు, సూచనల కోసం నిర్వహించే కార్యక్రమంలో కాంగ్రెస్?అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ చీఫ్?ఖర్గే పాల్గొంటారని పేర్కొన్నారు. కులగణన ప్రక్రియకు సంబంధించిన వివరాలు తెలుసుకుంటారని చెప్పారు. గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 'సీఎం రేవంత్ రెడ్డి ఉండగా మళ్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రస్తావన ఎందుకు వస్తుందన్నారు. తెలంగాణ ప్రజల నమ్మకానికి అనుగుణంగా మేం ప్రజా పాలన అందిస్తున్నం. బీజేపీలో మహేశ్వర్ రెడ్డికి గౌరవం లేదు. ఆయనకు అక్కడ కనీసం సీటు కూడా లేదు. కిషన్ రెడ్డికి, మహేశ్వర్ రెడ్డికి పచ్చి గడ్డి వేస్తే భగ్గుమంటుందని అంటారు. పక్క పార్టీల గురించి మేం మాట్లాడం. కాంగ్రెస్ లో ఉన్న ప్రజాస్వామ్యం.. స్వేచ్ఛ వేరే పార్టీలో ఉండదు. ప్రధాని మోదీ ఇస్తానన్న సంక్షేమ పథకాలు.. ఉద్యోగాలు ఏవి..? సంక్షేమం అంటే కాంగ్రెస్ పార్టీ పేటెంట్. పీసీసీ తరుపున అన్ని పార్టీలను పిలిచి ఆల్ పార్టీ మీటింగ్ నిర్వహించి సలహాలు తీసుకుంటాం. కుల గణన సర్వే ఎక్కడ బ్రేక్ లేకుండా జరగాలి అనేదే ప్రభుత్వం ఆలోచన. కేసీఆర్ కి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే.. సమగ్ర కుటుంబ సర్వే రిపోర్ట్ ఎందుకు బయటపెట్టలేదఅని ప్రశ్నించారు.




# కాంగ్రెస్‌లో భగ్గుమన్న వర్గ విభేదాలు..!









**-పరస్పరం కొట్టుకున్న కార్యకర్తలు**
**-రసభసగా కుల గణన సదస్సు**
**-కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి అరెస్టు**

**ఆసిఫాబాద్ నవంబర్ 02(నినాదం న్యూస్ ):** కొమురం భీమ్ జిల్లా లో కాంగ్రెస్ లోని వర్గ విభేదాలు ఒకేసారి భగ్గుమన్నాయి. కాంగ్రెస్ టి.పి.సి.సి. కమిటీ ఆదేశాల మేరకు శనివారం ఆసిఫాబాద్ రోజున స్థానిక ఏ రోజ్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కులగణన సదస్సులో వర్గ విభేదాలు బహిర్గతమయ్యాయి. కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి అజ్మీర శ్యాం నాయక్ కు సమాచారం ఇవ్వకపోయినా ఈ సదస్సుకు హాజరై ప్రసంగిస్తున్నప్పుడు డిసిసి అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ అనుచరుడైన తిర్యాని మండలం కు చెందిన అనిల్ గౌడ్ అనే కార్యకర్త శ్యాం నాయక్ ను అడ్డుకోవడంతో పరస్పరం ఇరు వర్గాల తోపులాట జరిగింది. అంతేకాకుండా పరస్పరంగా కుర్చీలతో కొట్టుకున్నారు. పోలీసులు ఇరు వర్గాలకు సర్ది చెప్పిన వినకుండా ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు శ్యాం నాయక్ తోపాటు ఆయన వర్గీయులను సదస్సు నుంచి బయటకి తీసుకువచ్చారు. దీంతో శ్యాం నాయక్ అతని వర్గీయులు గేటు ముందే ఆందోళనకు దిగారు. సాక్షాత్తు పోలీసుల సమక్షంలోనే తన కార్యకర్తలపై విశ్వ ప్రసాద్ వర్గీయులు దాడి చేసిన పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ తమనె సదస్సు నుండి బయటకు పంపడం ఎంతవరకు సమంజసం,అని పోలీసులపై మండిపడ్డారు. వెంటనే తన కార్యకర్తలపై దాడి చేసిన విశ్వప్రసాద్ వర్గీయులను అరెస్టు చేయాలని పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేసాడు.అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. నిష్పక్షపాతంగా పోలీసులు వ్యవహరించాల్సి ఉండగా కేవలం ఒకే వర్గంకే పోలీసులు వత్తాసు పలుకుతుండడం పై డిఎస్పి రామానుజం తో శ్యాం నాయక్ వాగ్వివాదం కి దిగారు. అసెంబ్లీ ఎన్నికల నుండే ఆసిఫాబాద్ జిల్లాలో వర్గ విభేదాలు ఉన్నాయి. వర్గ విభేదాలు అప్పటి నుండి కొనసాగుతున్నాయి. ప్రస్తుతం తీవ్రమైనాయి అందువల్లనే జిల్లాలో కాంగ్రెస్ పార్టీ రెండు నియోజకవర్గాల్లో ఓడిపోయింది. కాగా శనివారం రోజున కులగణన సదస్సు కొద్ది మంది తోనే రసభసగా కొనసాగింది. ఇది ఇలా ఉండగా రోజ్ గార్డెన్ కు గెట్ కు తాళం వేసుకొని ప్రజా సంఘాల నాయకులు, విశ్వ ప్రసాద్ వర్గీయుల తోనె సదస్సు కొనసాగించారు.

**జిల్లాలో పార్టీ ఓటమికి డిసిసి అధ్యక్షుడే కారణం**
**కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి శ్యాం నాయక్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చెందకపోవడానికి కారణం డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్ అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శ్యాం నాయక్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఓడించడానికి బిఆర్ఎస్ పార్టీ తో కుమ్మక్కై నా ఓటమికు కారణమయ్యారన్నారు. తిర్యానీ మండలంలో అనిల్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయి, బి ఆర్ ఎస్ పనిచేశాడని ఆరోపించారు. డిసిసి అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీలో ఆధిపత్యం కోసం కార్యకర్తలకు తీరని అన్యాయం చేస్తున్నాడని ఆరోపించారు. ఆయన హయం లో ఏ కార్యకర్తకు అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. జిల్లాలో పార్టీలో వర్గ విభేదాలకు ప్రోత్సహిస్తూ పార్టీ ప్రతిష్టను భంగం కలిగిస్తున్న డిసిసి అధ్యక్షుడికి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. నాపై , నా కార్యకర్తలపై అకారణంగా దాడి చేసిన డిసిసి అధ్యక్షుడు వర్గీయుడు అనిల్ గౌడ్ , ఇతరులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి : మంత్రి



**చేవెళ్ల నవంబర్ 02 (నినాదం న్యూస్):-** ప్రజలకు వినియోగదారులకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రూరల్ డెవలప్మెంట్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం లోని శంకర్ పల్లి మున్సిపల్ పట్టణ కేంద్రంలో ఐ బి ఎస్ కాలేజీ ఆవరణం లో నూతనంగా చేసిన ఐడియల్ హెూటల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ ,రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి వర్యులు గౌరవనియులు దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు నూతన హెూటల్లో ప్రారంభించిన నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు వినియోగదారులకు నాణ్యమైన రుచికరమైన ఆహార పదార్థాలను అందించాలని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యత ప్రమాణాలకు రాజు పడకుండా నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్, రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి జ్యోతి,రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి శంకర్పల్లి మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి ,సీనియర్ నాయకులు, నియోజకవర్గ నాయకులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ధాన్యం రవాణాకు లారీల కొరత లేకుండా చూడాలి

**-కలెక్టర్ కోయ శ్రీ హర్ష**





**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 02( నినాదం న్యూస్):** జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యం మిల్లులకు తరలించేందుకు లారీల కొరత లేకుండా చూడాలని పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. కలెక్టరేట్లో శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు సమకూర్చి ధాన్యం రవాణా లో సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒకవేళ అవసరం మేరకు వాహనాలు సమకూర్చలేని పరిస్థితి ఉంటే ఇప్పుడే టెండర్ రద్దు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి.వేణు, జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేందర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**రైతులకు టార్పాలిన్లు ఇవ్వాలి**

అకాల వర్షాల దృష్ట్యా ధాన్యం తడవకుండా రైతులకు టార్పాలని ఇవ్వాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. మంథని మున్సిపాలిటీ పరిధిలో శనివారం కలెక్టర్ శ్రీహర్ష పర్యటించారు. మంథని వ్యవసాయం మార్కెట్ యార్డును సందర్శించి అక్కడ నిల్వ ఉన్న ధాన్యం గురించి ఆరా తీశారు. టార్పాలిన్ ఇవ్వడం లేదని ఓ రైతు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఎందుకు ఇవ్వడం లేదంటూ కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ప్రశ్నించారు. టార్పాలిన్ అందుబాటులో ఉన్న మేరకు రైతులకు ఇవ్వాలన్నారు. మార్కెట్ యార్డులో ఉన్న ధాన్యాన్ని ఎందుకు తూకం వేయలేదని కలెక్టర్ ప్రశ్నించగా తేమ శాతం రాలేదని కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ తెలిపారు. ధాన్యం ఎప్పటికప్పుడు తూకం వేయాలన్నారు. మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ శ్రీ హర్ష కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయుష్మాన్ భారత్ కు సంబంధించి రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అవుట్ పేషంట్ల వివరాలను తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న సేవల గురించి ఆరా తీశారు. శ్రీరామ్ నగర్లో ఇంటింటి సర్వే సన్నద్ధతను పరిశీలించారు. ఒక ఇంట్లో రెండు కుటుంబాలుంటే వేర్వేరుగా వివరాలు సేకరించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ రెనోవేషన్ పనులను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట మంథని ఆర్డీవో సురేష్, తహసిల్దార్ రాజయ్య ,మున్సిపల్ కమిషనర్ మనోహర్, రామగుండం తహసిల్దార్ కుమార స్వామి తదితరులు న్నారు.

గడువులో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

అభివృద్ధి పనులను గడువులోగా పూర్తి చేయాలని పెద్దపల్లి కలెక్టర్ శ్రీ హర్ష ఆదేశించారు.కలెక్టరేట్లో శనివారం ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ శ్రీ హర్ష సమీక్షించారు. అంగన్వాడి కేంద్రాల మరమ్మతులు, టాయిలెట్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రశాలలో చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేయించి బిల్లులు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ ఈఈగిరీష్ బాబు,ఏఈలు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఆందోళన వద్దు



**ఆసిఫాబాద్.నవంబర్ 02(నినాదం న్యూస్ ):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కు గురైన విద్యార్థినిల ఆరోగ్య విషయంలో తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఐటీడీఏ పీవో ఖుష్బూగుప్తా అన్నారు. శనివారం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆమె సందర్శించారు. హాస్టల్ కు వచ్చిన తల్లిదండ్రు లుతో మాట్లాడారు. బయట నుంచి తెచ్చి తిన్న ఆహారంతో ఫుడ్ పాయిజన్ అయ్యే ఉండవచ్చని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని ఉపాధ్యాయ సిబ్బంది దగ్గరుండి పర్యవేక్షిస్తు న్నారని.. ఎలాంటి ఆందోళన వద్దని పీవో భరోసా ఇచ్చారు.

## కులగణనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి



**బెల్లంపల్లి నవంబర్ 2 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి మున్సిపాలిటీ 13వ వార్డు కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం కులగణన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కులగణన కార్యక్రమానికి ప్రజలందరు సహకరించాలని కోరారు.ప్రభుత్వం చేపట్టిన ఈ కులగణన కార్యక్రమం ద్వారా రిజర్వేషన్ల రూపకల్పన జరిగి రిజర్వేషన్ల ప్రకారం ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానికులు సలీం,నూనె ప్రభాకర్,అన్వర్,ఫజల్,ఆర్ పి రజిత,అంగన్వాడి టీచర్ ఉమ,స్వప్న,పలువురు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏ.సీ.బి.కి చిక్కిన లంచవతారాలు



**ఆసిఫాబాద్ , నవంబర్ 2 (నినాదం న్యూస్ )** కొమురం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం లోని సిమెంట్ రోడ్ల బిల్లుల చెక్కుల చెల్లింపులో లంచం డబ్బులు తీసుకుంటూ శనివారం రోజున సాయంత్రం కరీంనగర్ ఏసీబీ అధికారులకు జైనూర్ తాసిల్దార్ దుశెట్టి తిరుపతి ,పోచం లోద్ది పంచాయతీ ప్రత్యేక అధికారి, పోచం లోది పంచాయతీ ఇంచార్జి కార్యదర్శి శేఖర్ లు చిక్కారు. పోచం లోద్ధి పంచాయతీలో చేసిన సిమెంట్ రోడ్ల బిల్లులు 9 లక్షల పదివేలు రావాల్సి ఉండగా, చెక్కులు ఇవ్వలంటే తాసిల్దార్ దుశెట్టి తిరుపతి , రెండు శాతం లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడని,ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి శేఖర్ ద్వారా పనులు చేసిన కాంట్రాక్టర్ కేంద్రే సుబోద్ కాంత్ కరీంనగర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించినాడు. లంచవతారల గూర్చి సమాచారం ఇవ్వడంతో ఏసీబీ అధికారులు పకడ్బందీగా వల పన్ని లంచవతారలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. జైనూర్ తాసిల్దార్, పోచంలొద్ది పంచాయతీ ప్రత్యేక అధికారి తిరుపతి, ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి శేఖర్ ల పై కేసు నమోదు చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఏసీబీ అధికారులు దాడులు చేసి రెవెన్యూ కార్యాలయంలో పట్టుకోవడంతో ఈ ప్రాంతం లో సంచలనంగా సృష్టించింది . ఏసీబీ పట్టించిన సుబోద్ కాంత్ మాట్లాడుతూ తాసిల్దార్ అవినీతికి పాల్పడుతున్నారని లంచం డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులకు సంప్రదించడంతో వారు వచ్చి పట్టుకోవడం వల్ల ఏసీబీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కులగణన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయం



**బెల్లంపల్లి నవంబర్ 2 (నినాదం న్యూస్):** మంచిర్యాల పట్టణంలోని పద్మ నాయక గార్డెన్ లో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు,డిసిసి జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పలు రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కులగణన గురించి విషయమై పలువురు నేతలు,సామాజిక కార్యకర్తలు ప్రసంగించారు.అదేవిధంగా దళిత సంఘాల ఐక్యవేదిక బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు కుంభాల రాజేష్ పాల్గొని మాట్లాడారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టడం సాహసోపేత నిర్ణయంగా భావించవచ్చని ఆయన అన్నారు.ఎన్నో సంవత్సరాల నుండి ఏ ప్రభుత్వం చేయని సమగ్ర ఇంటింటి కుటుంభ సర్వే రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టడం అభినందనీయమని,అధికారులు నేతలు నిష్పక్షపాతంగా ఈ కులగణన చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక బెల్లంపల్లి వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం గోపాల్,ముఖ్య సలహాదారులు ఉంద్రాల మల్లయ్య,పట్టణ కార్యదర్శి పట్టి నవీన్,కార్యవర్గ సభ్యులు ఎల్తూరి శంకర్,కామెర దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల పహారాలో కుల గణన సదస్సు...!

**-హాజరైన డిసిసి అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు**



**ఆసిఫాబాద్ నవంబర్ 02(నినాదం న్యూస్ ):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం రోజున స్థానిక ఏ రోజ్ గార్డెన్ లో సామాజిక, ఆర్థిక,రాజకీయ, ఉద్యోగ, ఉపాధి, కులగనన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, ఆదేశాల మేరకు జిల్లా స్థాయి కుల గణన సదస్సును డిసిసి అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ సదస్సు నియోజకవర్గ ఇన్చార్జి శ్యాం నాయక్ కు సమాచారం ఇవ్వకపోయినా హాజరైనాడు ఆయన ప్రసంగిస్తుండగా డీసీసీ అధ్యక్షుడు,నియోజకవర్గ ఇన్చార్జి వర్గాల కార్యకర్తలు పరస్పర తోపులాట,భౌతిక దాడులకు దిగడంతో, స్థానిక పోలీసులు ఈ సదస్సుకు హాజరైన నియోజకవర్గ ఇన్చార్జి శ్యాం నాయక్ ను అతని వర్గీవులను సదస్సు నుండి బయటకు తీసుకువచ్చారు. ఏ రోజ్ గార్డెన్ గేటుకు తాళం వేసి,పోలీసులు అధికారులు అదనపు బలగాలను తీసుకువచ్చి పహారా ఏర్పాటు చేశారు. నియోజకవర్గ ఇన్చార్జి శ్యాం నాయక్ అతని వర్గీయులు గేటు బయట ఆందోళన కొనసాగుతుండగానే లోపల సదస్సును కాంగ్రెస్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులతో సదస్సును కొనసాగించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ప్రసంగిస్తూ రాష్ట్రంలోని అన్ని కులాలకు సమన్యాయం జరిగే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కులగణను ఏర్పాటు చేసిందని తెలిపారు. అన్ని వర్గాల,కులాల, ప్రజా సంఘాల సూచనలు సలహాలను పరిగణలోకి తీసుకొని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు అందిస్తామని తెలిపారు. ఈ సదస్సుకు హాజరైన కుల, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఈ కుల గణనను పారదర్శకంగా కొనసాగించాలని, కులాల ధామాషా ప్రకారం స్థానిక సంస్థల్లో, ఆర్థిక సామాజిక, రాజకీయ, ఉద్యోగ,ఉపాధి, అవకాశాలు కల్పించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అన్ని వర్గాల నాయకులు ఈ కుల గణనను నిజాయితీగా, పారదర్శకంగా ఎటువంటి లోటు పాట్లు, లొసుగులు లేకుండా చేయాలని కోరారు.

**-కావాలనే రాజకీయం చేస్తున్నారు**
**డిసిసి అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కుల గణన సదస్సు కు ఎవరికి కూడా ప్రత్యేకంగా ఆహ్వానం పంపలేదని . అన్ని వర్గాలకు కుల సంఘాల పెద్దలకు అవ గాహన కల్పించేందుకే ఈ సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. కానీ కొంతమంది రాజకీయం చేయాలని దురుద్దేశంతోనే సదస్సుకు వచ్చి గొడవలు సృష్టించారని ఇది సరైన పద్ధతి కాదని అన్నారు . ఈ విషయం పై అధిష్టానం దృష్టికి తీసుకువెళ్తామన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**ఆసిఫాబాద్ నవంబర్ 2(నినాదం న్యూస్ ):** ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి. ఎస్. చౌహన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని ఎన్ ఐ సి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్థాన్ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో 34 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు కార్యచరణ రూపొందిస్తున్నామని, ఈనెల 15వ తేదీ నుండి వరి కోతలు ప్రారంభం అవుతాయని తెలిపారు. సహకార శాఖ, ఐ కె పి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

సంపాదకీయం

# సర్వేలో సమగ్రత లోపించరాదు !

ఓ దశాబ్దం క్రితం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డ తరవాత...కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక సమగ్ర సర్వే అనేది ఒకటి చేపట్టారు. అప్పుడు ప్రజలకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించారు. ఇప్పుడు మరోమారు కులగణన చేపట్టబోతున్నారు. ఆనాటి సర్వే వివరాలు ఏమయ్యాయో అని నేటి ప్రభుత్వం చెబుతోంది. సర్వే వివరాలను కూడా ఏం చేశారో నాటి కెసిఆర్ సర్కార్ లోని అధికారులు కూడా చెప్పడం లేదు. ప్రభుత్వం అంటే ఇది కాంగ్రెస్, కెసిఆర్ వ్యవహారం కాదు. ఇది ప్రజలకు సంబంధించిన వ్యవహారం . ఆనాడు సర్వేలో పాల్గొన్న అధికారులు ఉన్నారు. ఆ వివరాలు ఏమయ్యాయో నిలదీయాలి. అలాగే సర్వ ఏ వివరాలను పబ్లిక్ డాక్యుమెంట్ చేయాలి. కంప్యూటర్‌లో నిక్షిప్తం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలి. ప్రభుత్వాలు తమ ఇష్టానుసారంగా కార్యక్రమాలు చేపట్టడం, దాచి పెట్టడం సరికాదు. రోజు ట్విట్టర్ లేదా, మీడియా ముందు అనేక విషయాలు పంచుకుంటున్న కెటిఆర్, హరీష్ రావులు, వారి అనుచరగణం ఆనాటి సర్వే వివరాలను వెల్లడిరచాలి. ఎక్కడ ఏం చేశారో చెప్పాలి. ఇది ప్రజల డిమాండ్‌గా గుర్తించాలి. ఎందుకంటే ప్రభుత్వం బిసి కులగణనతో మారోమారు జనంలోకి వెళుతున్న వేళ గతంలో చేపట్టిన సర్వే వివరాలను వెల్లడిరచాలి. ఇదేమీ రహస్య డాక్యుమెంట్ కాదని గుర్తించాలి. అలాగే ఇది తమ వ్యక్తిగతం అనుకోవడానికి కూడా లేదు. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈనెల 6వ తేదీ నుంచి ఇంటింటికి సమగ్ర సర్వే కు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దపడిరది.

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులాల సర్వే ఆధారంగా కులగణనను చేపట్టనుంది. ఈ నేపథ్యంలోనే దీనికోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేస్తోంది. అందులో భాగంగా ఇప్పటికే బిసి కమిషన్, పిసిసి ఎవరి స్థాయిలో వారు సమావేశాలు నిర్వహిస్తున్నారు. పనిలో పనిగా సర్వేలో అన్న వివరాఉల రాబట్టాలి. కులాలతో పాటు,ప్రజల ఆర్థిక స్థితిగతులు, నిరుద్యోగులు సంఖ్య, అక్షరాస్యుల సంఖ్య, రేషన్ కార్డుల వివరాలు ఇలా మొత్తం వివరాలు సేకరించాలి. దీంతో ప్రజలకు ఏ పథకం అందాలో..అందకూడదో కూడా తెలుసుకునే అవకాశం వస్తుంది. ప్రజల సొమ్ముతో అనేక పథకాలు ప్రవేశ పెట్టిన ప్రభుత్వం..అవి సక్రమంగా పేదలకు అందుతున్నాయో లేదో కూడా తెలుసుకోవాలి. దుబారా అవుతుంటే గుర్తించాలి. ఇందిరమ్మ ఇళ్లు ఇసతామంటున్న క్రమంలో ఇళ్లు లేని వారి ఆర్థిక స్థితిగతులను కూడా గుర్తించాలి. ఈ సర్వే దేశానికి దిక్సూచి కావాలని కోరుకుంటున్న సిఎం రేవంత్ అందుకు అనుగుణంగానే సర్వేకు సంబంధించిన విధివిధానాలు ఉండేలా చూసుకోవాలి.అన్ని జిల్లాల్లో ఈ సర్వేపై సమావేశాలు నిర్వహించి కాంగ్రెస్ శ్రేణులను అందుకు సమాయత్తం చేయాలి. పిసిసి అధ్యక్షుడు ఇప్పటికే అన్ని జిల్లాల డిసిసి అధ్యక్షులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే డిసిసి అధ్యక్షులు, మంత్రులు,ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పోటీ చేసిన అభ్యర్థులు,టిపిసిసి ఆఫీస్ బేరర్లు, కార్పొరేషన్ చైర్మన్‌లు, వ్యవసాయ మార్కెట్, దేవాలయ, గ్రంథాలయ కమిటీలు, సీనియర్ నాయకులు కూడా సర్వేలో పాల్గొని ఆయా జిల్లాల్లో కులగణన ప్రాధాన్యత, ప్రచార అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.

## ఇప్పటికే జీఓ నెం 199

కులగణన కోసం ప్రభుత్వం ఇప్పటికే జీఓ నెం 199 ద్వారా బిసి కమిషన్ చైర్మన్‌గా నిరంజన్‌ను, రాపోలు జయ ప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మి లను మెంబర్లుగా నియమించింది. ఇక రాష్ట్ర ప్లానింగ్ డిపార్ట్ మెంట్‌ను నోడల్ డిపార్ట్ మెంట్‌గా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు, ఎస్సీ, ఎస్టీ పౌరులతో పాటు ఇతర బలహీనవర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలపై ప్రణాళికలు రచ్చించి వాటిని అమలు చేయడం కోసం ఫిబ్రవరిలోనే శాసనసభలో ఈ సర్వే కోసం ప్రభుత్వం ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఇంటింటికి సమగ్ర సర్వే ,కులగణనను సంబంధించిన ప్రశ్నావళిని ప్రభుత్వం విడుదల చేసింది. మొత్తం 56 ప్రధాన ప్రశ్నలతో పాటు 19 అనుబంధ ప్రశ్నలతో కలిపి మొత్తం 75 ప్రశ్నలను ఖరారు చేసింది. పార్ట్‌-1లో యజమాని, కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలకు సంబంధించి 58 ప్రశ్నలుండగా పార్ట్‌-2లో కుటుంబ వివరాలకు సంబంధించి 17 ప్రశ్నలున్నాయి. మొత్తం 7 పేజీల్లో వీటిని పూరించాల్సి ఉంటుంది. కుటుంబ యజమానితో పాటు కుటుంబంలోని సభ్యుల వ్యక్తిగత వివరాలను ప్రభుత్వం సేకరించనుంది. పార్ట్‌-1లో వ్యక్తిగత వివరాల్లో మతం, సామాజిక వర్గం, కులం, ఉప కులంతో పాటు మాతృభాష, వైవాహిక స్థితి, పాఠశాల రకం, విద్యార్హత, ఉద్యోగం, ఉపాధి, కుల వృత్తి, వార్షిక ఆదాయం, ఐటి రిటర్న్, స్థిరాస్తులు, ధరణి పాసుబుక్ నెంబర్, రిజర్వేషన్‌తో పొందిన ప్రయోజనాలు, గత ఐదేళ్లలో ప్రభుత్వం నుంచి లబ్దిపొందిన సంక్షేమ పథకాల పేర్లు, రాజకీయ నేపథ్యం, వలస వివరాలను సేకరిస్తారు. ఇందులో ఇంకా ఏమైనా వివరాలు అవసరమో గుర్తించాలి. ఈ గణన తెలంగాణ అభివృద్ధికి కేంద్రంగా కావాలి.

ప్రభుత్వానికి ఓ సమగ్రమైన నివేదికలా ఉండాలి. ఏ కార్యక్రమం చేపట్టాలన్నా, పథకాలు రచించాలన్నా ఇదో నిఘంటువులా ఉండాలి. ఇకపోతే కుటుంబ వివరాలు పార్ట్‌-2లో నమోదు చేస్తారు. ఇందులో గత ఐదేళ్లలో తీసుకున్న రుణాల వివరాలు, పశుసంపద, స్థిరాస్తి, చరాస్తి వివరాలు, రేషన్ కార్డు నెంబర్, నివాస గృహం రకం, మరుగుదొడ్డి, గ్యాస్ కనెక్షన్ వివరాలు తెలపాల్సి ఉంటుంది. ఆధార్ వివరాలు తప్పనిసరి కాదని ఇందులో స్పష్టం చేశారు. సమగ్ర కుటుంబ సర్వే లాంటి ప్రశ్నలనే ప్రభుత్వం ఇందులో పొందుపరిచింది. అయితే ఆధార్ కూడా పొందుపర్చాలి. ఓటరు వివరాలను కూడా పొందుపరిస్తే మంచిది. గత ప్రభుత్వంలో జరిగిన సర్వేలో 8 అంశాలు, 94 ప్రశ్నలు చేరుస్తూ 2014 ఆగస్టు-19వ తేదీన సమగ్ర కుటుంబ సర్వే ద్వారా రాష్ట్రంలోని కోటి గృహాలు, 3.68 కోట్ల జనాభాకు సంబంధించి ఆర్థిక సామాజిక వివరాలను సేకరించింది. ఆ వివరాలు లేవంటున్నారు. అప్పటితో పోలిస్తే ఈ కులగణన సర్వేలో దాదాపు 90శాతం ప్రశ్నలు మళ్లీ పునరావృతం అయ్యాయి. కుటుంబసభ్యుల అనారోగ్య వివరాలు అందులో ఉండగా ఇప్పుడు కులాలకు సంబంధించిన ప్రశ్నలు అదనంగా ఉన్నాయి. గతంలో ఆధార్ వివరాల నమోదు తప్పనిసరి చేయగా ఇప్పుడు ఐచ్చికంగా ఉంచారు. అయితే సర్వే అన్నప్పుడు ఒక్కో కుటుంబానికి సంబంధించిన అన్ని వివరాలు తీసుకుంటేనే సమగ్రంగా ఉంటుంది. అలాగే భూములు, పశువుల వివరాలు కూడా కుటుంబ సభ్యుల ద్వారానే తెలుస్తాయి అవి కూడా సేకరించాలి. అప్పుడే సమగ్ర సర్వేకు అర్థం ఉంటుంది. ఈ దిశగా సర్వే విధానాలతో ముందుకు సాగితే మంచిది.

# వింత రోగాలతో జనం విలవిల



**హైదరాబాద్, నవంబర్2(నినాదం):**

తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాల్లో కొద్ది రోజులు గా జ్వర బాధితుల సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. వైరల్ ఫీవర్ బారిన పడిన రోగాలు వైద్య పరీక్షల కోసం ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రి, మెడికల్, ల్యాబ్ లకు క్యూ కడుతున్నారు. రక్త పరీక్షల్లో డెంగ్యూ పాజిటివ్, ప్లేట్లెట్ పడిపోవడంతో ఆందోళన చెందుతున్నారు. కొంత మంది మందులు రాయించుకుని ఇంటికి వెళుతుండగా, పరిస్థితి తీవ్రంగా ఉన్న రోగులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రుల కన్నా ప్రైవేట్ ఆసుపత్రుల వైపు ఎక్కువ మొగ్గు చూపుతున్నారు. క్షేత్ర స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పిహెచ్ సీ, కమ్యూనిటీ హెల్త్ కేంద్రాలు ఉన్నా జ్వర బాధితులకు సరైన వైద్యం అందించలేకపోతున్నారు. జిల్లా ఆసుపత్రులకు వింత జ్వరాల బాధితులను రెఫర్ చేస్తుండడంతో పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.

### దీంతో ప్రైవేట్ ఆసుపత్రులన్ని

జ్వర పీడితులతో కిక్కిరిసి పోతున్నాయి. ప్రధానంగా డెంగ్యూ లక్షణాలతో ఆసుపత్రులకు వస్తున్న వారు అధికంగా ఉంటున్నారటా.. తరువాత స్థానంలో సీజనల్ జ్వరాలు, మలేరియా, టైఫాయిడ్ కేసులు ఉంటున్నాయి. రాష్ట్ర వైద్య ఆరోగ్య అధికారులు చెబుతున్న లెక్కలకు ఆసుపత్రులకు వస్తున్న బాధితుల సంఖ్య ఎక్కడా పొంతన కుదరడంలేదు. అనునిత్యం పదుల సంఖ్యలో బాధితులు ఆసుపత్రుల్లో చేరుతున్నారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలల్లోనూ జ్వర బాధితుల సంఖ్య గణనీయంగా పెరిగింది. రాష్ట్రంలోని జిల్లాల్లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి ఫీవర్ సర్వే చేపట్టాలని జనాలు కోరుతున్నారు. ఈ సర్వే జరపకపోవడం వల్ల ముందుగా వ్యాధులను వాటి తీవ్రత పసిగట్ట లేని పరిస్థితి ఏర్పడింది. గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులకు గురి అవుతున్న వారి సంఖ్యను అంచనా వేయాలని ప్రజలు వైద్యశాఖ అధికారులకు కోరుతున్నారు.

### ప్రైవేట్ ఆసుపత్రి ఇష్టారాజ్యం

రాష్ట్రంలోని జిల్లాలు, పట్టణాలు, నగరాల్లోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో సేవలు ఫీజులు, వసూలుపై వైద్య ఆరోగ్య శాఖ నిఘా, నియంత్రణ కరువైంది.నామమాత్రపు అనుమతి తీసుకుని ప్రైవేట్ ఆసుపత్రులు నడుపుతున్నా తనిఖీలు లేవు. డెంగ్యూ, మలేరియా ,టైఫాయిడ్, రకరకాల వ్యాధుల పేర్లు చెప్పి పరీక్షలకు చికిత్స, మందులకు, రోగుల నుండి ముక్కుపిండి భారీగా ఫీజు వసూలు చేస్తున్నా చర్యలు లేవు. ప్రైవేట్ ఆస్పత్రుల తనిఖీలు చేయాల్సిన వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఆ శాఖలోని కొంత మంది ఉన్నతాధికారులు, ఉద్యోగులు సహకరించడంతో యదార్ధంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ తతంగం ఆగకుండా కొనసాగు తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని ఏ జిల్లాలో ఎన్ని నర్సింగ్ హోమ్ లు, ఆసుపత్రు లు, క్లీనిక్ డయాగ్నస్టిక్స్ ,స్కానింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఎంత మంది తాత్కాలిక, శాశ్వత అనుమతులు తీసుకుని నడిపిస్తున్నారు. అనేది జిల్లాల్లోని వైద్యశాఖ అధికారులే సరిగా చెప్పలేకపోతున్నారు. సీజనల్ వ్యాధులు మొదలైనప్పటి నుండి తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని ఆసుపత్రుల్లో తీరే మారింది. జ్వరం తీవ్రత పెరగడంతో చాలా మంది మొదట ఆసుపత్రులకు వచ్చేందుకు జంకినా, ప్రస్తుతం జ్వరం తీవ్రత పెరగడంతో ఎక్కువ మంది ఆస్పత్రుల్లో చేరుతున్నారు. డెంగ్యూ చెప్పి ఆసుపత్రిలో చేరితే అవసరం ఉన్న లేకున్నా రక్త,మూత్ర పరీక్షలతోపాటు స్కానింగ్ చేస్తూ గతంలో ఉన్న ఫీజు కంటే అధికంగా వసూలు చేస్తున్నారు. ఎవరైనా రోగి బంధువులు అదిగితే డెంగ్యూ ప్రభావం ఎక్కవ ఉందని చెబుతూ రోగుల ముక్కు పిండి ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రతి ప్రైవేట్ ఆస్పత్రుల్లో తాము ఏ ఏ సేవలు అందిస్తున్నారో వాటి వివరాలతో పాటు వసూలు చేస్తున్న ఫీజు వివరాలు ఆసుపత్రి రోగులకు కనిపించేలా పెట్టాలని నిబంధనలు ఉన్నా కొన్ని ఆస్పత్రులు మినహా ఏ ఆసుపత్రిలో పెట్టడం లేదు. ఫీజుల విషయంలో రోగి బంధువులు నిలదీస్తే వ్యాధి తగ్గక ముందే వేరే ఆసుపత్రిలోకి తీసుకువెళ్లాలని హుకుం జారీ చేస్తున్నారు.



### డెంగ్యూ పేరు చెప్పి ఆస్పత్రులకు

వచ్చే వారి నుంచి భారీగా వసూలు చేస్తున్నారని రోగులు ఆందోళన, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ఆసుపత్రులు ఫీజులు వసూళ్లలపై నిలదీస్తే తమకు ఉన్న రాజకీయ పలుకుబడిని ఉపయోగిస్తున్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లోని ఫీజులు వసూళ్లపై రోగులు బంధువులు జిల్లా వైద్యశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని, ఫిర్యాదులపై స్పందన కరువైందని ప్రజలు ఆరోపిస్తున్నారు. కనీసం ఆసుపత్రిలో తనిఖీ చేయడం లేదని రోగులు విమర్శిస్తున్నారు. కొత్త నర్సింగ్ హోంలు తప్ప మిగతా ఆసుపత్రులను పట్టించుకోవడం లేదని వైద్య ఆరోగ్యశాఖలోని కొంత మంది అధికారులు ప్రైవేట్ యాజమాన్యాలతో చేసుకున్న లోపాయికారి ఒప్పందంతో ఆ వైపు చూడడం లేదని ప్రజల నుండి విమర్శలు వెత్తుతున్నాయి. గత సంవత్సరం నుండి ఏ ఆసుపత్రి పై వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకున్న దాఖలు లేవని ఆరోపణలున్నాయి.

### పరీక్షల పేర ల్యాబ్ ల భారీ దోపిడీ

రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల్లో సీజన్ వ్యాధులు ప్రజలను పట్టి పీడిస్తున్నాయి. గత రెండు,మూడు నెలలుగా పల్లెలు, పట్టణాల్లో విష జ్వరాలతో పాటు డెంగ్యూ, టైఫాయిడ్ లతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా వందల సంఖ్యలో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం కోసం మండల, డివిజన్, కేంద్రాలతో పాటు నగరానికి పరుగులు పెడుతున్నారు. కేసులు నమోదైన అధికార యంత్రాంగం బయట పెట్టడం లేదు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని పల్లెలు, పట్టణాల్లో వందల సంఖ్య జ్వర పీడితులు ఉన్నట్టు తెలుస్తుంది. అయితే రోగ నిర్ధారణ కోసం ఏ ఆసుపత్రికి వెళ్లినా ముందుగా రక్త పరీక్షలు చేయించు కోవాల్సిందేనని అంటున్నారు. వైద్యులు ఇదే అదునుగా ప్రైవేట్ ఆసుపత్రిల్లో కేంద్రాల నిర్వాహకులు అధిక వసూళ్లకు పాల్పడుతు న్నారు. కమీషన్లకు కక్కుర్తి పడి ఆసుపత్రుల వైద్యులు, ఆర్ఎంపి, పిఎంపిలు అనవసరమైన పరీక్షలు చేయిస్తున్నారు. అవసరం అయితే రక్తం నమూనాలు తమకు అనుకూ లంగా ఉన్న ల్యాబ్ కు తీసుకువెళ్లి పరీక్షలు నిర్వహిస్తున్నారు. జిల్లా వైద్య శాఖ పర్యవేక్షణ నియంత్రణ కొరవడంతో ప్రజలు జేబులకు చిల్లు పడుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా డెంగ్యూ నిర్ధారణ పరీక్షల కోసం బాధితుల నుంచి ప్రైవేట్ ల్యాబ్ నిర్వాహకులు ఒక్కక్కరి నుంచి సుమారు రూ.1200 నుండి1500 వసూలు చేస్తున్నారని రోగుల బంధువులు ఆరోపిస్తున్నారు. ఆస్పత్రులకు అనుబంధంగా లేని కేంద్రాల్లో తక్కువ మొత్తంలో వసూలు చేస్తుండగా ఆసుపత్రి అనుబంధంగా ల్యాబ్ లు ఉంటే అడిగినంత ఇవ్వాల్సి వస్తుందని రోగుల బంధువులు పేర్కొంటున్నారు. అధిక ఫీజులు చేస్తున్న ల్యాబ్ నిర్వాహకులు, ఆసుపత్రులపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## తెలంగాణలో అన్ని పరీక్షలు టీహబ్‌లో అయినా రోగులకు అందని సేవలు

తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాల్లో అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా అన్ని రకాల రక్త పరీక్షల నిర్వహణ ఉన్న అందుకు తగినంత ప్రచారం జరగడం లేదు. డెంగ్యూ నిర్ధారణ పరీక్షల కోసం రక్త పరీక్షలు సేకరించి టీ హబ్ పంపుతున్నారు. కొన్ని సెంటర్లలో, జిల్లా ఆసుపత్రి కేంద్రాల్లో ల్యాబ్లకు పంపిస్తున్నారు. వీటిపై అవగాహన, ప్రచారం లేక రోగులు ప్రైవేటు ల్యాబ్ లకు ఆశ్రయించి దోపిడి గురవుతూనే ఉన్నారు. ఇదిలా ఉండగా డెంగ్యూ పేరిట రోగుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామని పలు జిల్లాల వైద్యాధికారులు చెబుతుం డగా ఫిర్యాదులు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోకపోగా ఏ ఆసుపత్రి పైన ఫిర్యాదు చేశామో ఆ ఆసుపత్రి నుండి కొంత దండుకొని చూసి చూడనట్లు చేస్తున్నారని రోగుల బంధువులు పేర్కొంటుండగా రోగులు ప్రైవేట్ ఆసుపత్రికి ఆశ్రయించకుండా ప్రభుత్వ ఆసుపత్రికి చేరాలని అన్ని రకాల వైద్య సదుపాయాలు ఉన్నాయని, అలాగే టిహబ్ లో అన్ని రకాల రక్త పరీక్షలు ఉచితంగా చేస్తున్నట్లు ప్రతి ఆరోగ్య కేంద్రంలో శాంపుల్ కలెక్షన్ సెంటర్లు ఉన్నాయని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారాలు పేర్కొంటున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో భారీ ఫీజు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, తమకు ఫిర్యాదు వస్తే ఆ ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని, నిబంధనలు మేరకు ఫీజు వసూలు చేయాలని లేని పక్షంలో ఆ ఆసుపత్రిని సీజ్ చేస్తామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పేర్కొంటుండటం గమనార్హం.

# కులగణనకు భారీగా కసరత్తు

### సమగ్ర వివరాలు సేకరణ దిశగా అడుగులు

### ప్రజలు సహకరిస్తే సజావుగా సర్వే

**హైదరాబాద్, నినాదం:**

నవంబర్ 6వ తేదీ నుంచి ప్రారంభమయ్యే బిసి కులగణన సర్వే ఈనెల 30వ తేదీలోపు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే 85 వేల మంది ఎన్యూమరేటర్లు ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించనున్నారు. ప్రతి 10 మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్‌వైజర్‌ను ప్రభుత్వం నియమించింది. ఇక గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు సైతం ఈ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు. వీరితో పాటు పాఠశాల ఉపాధ్యాయులను కూడా ఈ సర్వేకు వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. పాఠశాల వేళలు అయిపోయిన తరువాత ఒక్కో ఉపాధ్యాయుడు ప్రతిరోజు 5 నుంచి 7 ఇళ్లను సందర్శించనున్నారు. ఈ నేపథ్యంలోనే ఎన్యుమరేటర్‌లకు, సూపర్‌వైజర్‌లకు, ఇతర సిబ్బందికి ఆకర్శణీయమైన వేతనాన్ని చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే సర్వే జరిగే ప్రతి గ్రామంలో ముందుగా డప్పు చాటింపు వేయించాలని, సర్వే నిర్వహించే సమయంలో కలెక్టర్‌లు క్షేత్రస్థాయిలో తిరిగి తనిఖీలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. గ్రేటర్ హైదరాబద్ పరిధిలో 21 వేల మంది ఎన్యుమరేటర్‌లను ప్రభుత్వం వినియోగించుకుంటుంది. రాష్ట్రంలో కులగణనను చాలా పకడ్బందీగా నిర్వహిస్తామని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కూడా స్పష్టం చేశారు. ఈ కులగణన సందర్భంగా తప్పుడు సమాచారం ఇచ్చినా.. తప్పుడు సమాచారం నమోదు చేసినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కులగణన సర్వే సందర్భంగా కులం పేరు తప్పుగా నమోదు చేయించుకుంటే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. కులగణన బృహత్తర కార్యక్రమమని, ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాటి కేసీఆర్ సారథ్యంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఎక్కడ ఉందో తెలియదని అన్నారు. ఆ వివరాలు ఏమయ్యాయో ఆ దేవుడికే తెలుసునన్నారు. అయితే ఆనాటి వివరాలు తెలియవని అంటే సరిపోదు. అవి ఏమయ్యాయో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. సర్వేలో కేవలం బిసి జనాభా గురించి కాకుండా రాష్ట్ర సమగ్ర అభివృద్దిని దృష్టిలో పెట్టుకుని అన్ని వివరాలు సేకరిస్తే మంచిది. ఈ గణన ద్వారా బీసీలతో పాటు అన్ని కులాల జనాభా లెక్కలు, వారి ఆర్థిక స్థిగతులు తెలుస్తాయి. సర్వే సక్రమంగా జరిగేలా చూడాలి. 80వేల నుంచి 90వేల మంది ఎన్యుమరేటర్లు జనగణనలో పాల్గొంటారు. ఎవరూ దీన్ని రాజకీయం చేయొద్దు. అపోహలు, ఆటంకాలు సృష్టించడం మంచిది కాదని నిరంజన్ అన్నారు. సర్వేకు వచ్చే సిబ్బందికి సమగ్రమైన వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ కులగణన అనేది ఎక్స్ రే మాత్రమే కాదని.. హెల్త్ చెకప్ లాంటిందని కూడా సీఎం రేవంత్ అభివర్ణించారు. అందువల్ల అసమగ్రతకు తావు లేకుండా సాగాల్సి ఉంటుంది.

# తారాస్థాయికి అమెరికా అధ్యక్ష ఎన్నికలు

### జాతీయ అందర్జాతీయ పరిణామాలపై ప్రకటనలు

### పోటాపోటీగా విమర్శలతో పదునెక్కుతున్న ప్రచారం

వాషింగ్టన్ :

అమెరికా అధ్యక్ష ఎన్నికలు తారాస్తాయికి చేరుకున్నాయి. మరి కొద్ద ఇరోజుల్లో ఎన్నిక జరుగనున్న నేపథ్యంలో ప్రధాన అభ్యర్థులు ట్రంప్, కమలా హారిస్ ప్రచారం ఉధృతం చేశారు. తాజాగా దేశ ఆర్థిక విధానాలపై ప్రకటనలు చేస్తున్నారు. విదేవాంగ విధానంపైనా మాట్లాడు తున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో తాను విజయం సాధించి అధికారంలోకి వస్తే దేశంలో సరికొత్త ఆర్థిక అద్భుతాన్ని సృష్టిస్తానని రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అన్నారు. మిచిగాన్‌లోని డెట్రాయిట్‌లో జరిగిన ప్రచార ర్యాలీలో ఆయన మాట్లాడుతూ డెమోక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్ ఆర్థిక విధానాల్లో పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. ఆమె విఫల ఆర్థిక అజెండా కారణంగా ఇటీవలే ప్రైవేటు రంగంలో 30 వేల ఉద్యోగాలు తుడిచిపెట్టుకుపోయాయన్నారు. తయారీరంగంలోనూ దాదాపు 50వేల ఉద్యోగాలు కోల్పోయామని పేర్కొన్నారు. హారిస్ అధికారంలోకి వస్తే ఆర్థికవ్యవస్థ విపత్తులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. 'హారిస్ విధానాలు దేశాన్ని నాశనం చేసేలా ఉన్నాయి. వాటివల్ల అమెరికన్ కార్మికులు మునిగిపోతున్నారు. ఆమె ఒక రాడికల్ లెఫ్ట్ మార్క్సిస్ట్, ఎఅఇని రద్దు చేస్తానని, మీ తుపాకులు జప్తు చేస్తానని ప్రతిజ్ఞ చేసింది. కాని నేను మాత్రం దేశంలో ఉన్న ద్రవ్యోల్బణాన్ని అంతం చేస్తానని, పన్నులు తగ్గిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వేలకొద్దీ కర్మాగారాలను అభివృద్ధి చేస్తాను. నా పాలనలో హింసాత్మక నేరాలు జరగకుండా అణచివేస్తాను' అని పేర్కొన్నారు. దేశ సమస్యలే కాకుండా ప్రపంచదేశాల పరిస్థితులను నిరంతరం గమనిస్తుంటానని డొనాల్డ్ ట్రంప్ అన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను నివారించడానికి, రష్యా- ఉక్రెయిన్‌కు మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నిస్తానన్నారు.

# త్వరలో ఏపీకి భారీగా పెట్టుబడులు

- మంత్రి నారా లోకేశ్ టూర్ సక్సెస్
- వారం రోజులపాటు అమెరికాలో పర్యటించిన లోకేశ్



**అమరావతి, నవంబర్ 02 (నినాదం న్యూస్) :** రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన విజయవంతంగా ముగిసింది. గత వారం రోజులుగా అమెరికాలో మంత్రి పర్యటించారు. రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా లోకేష్ అమెరికా పర్యటన కొనసాగింది. వారం రోజుల పర్యటనలో 100కు పైగా దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో వరుసగా భేటీ అయ్యారు. పరిశ్రమదారుల్లో నమ్మకం కలిగించడంలో మంత్రి సక్సెస్ అయ్యారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు గల అనుకూలతలతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌ను ఆవిష్కరించారు. ఐదేళ్ల విధ్వంసక పాలనలో దెబ్బతిన్న బ్రాండ్ ఏపీని పునరుద్ధరించడమే లక్ష్యంగా లోకేష్ టూర్ సాగింది. మంత్రి లోకేష్ ప్రతిపాదనలపై పలు దిగ్గజ కంపెనీలు సానుకూల సంకేతాలు ఇచ్చాయి. లోకేష్ భేటీల నేపథ్యంలో జనవరిలో దావోస్‌లో జరిగే పెట్టుబడుల సదస్సులో పెద్ద ఎత్తున ఒప్పందాలు జరిగే అవకాశం ఉంది. లోకేష్ పర్యటన విజయవంతంపై ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. అమెరికాలో లోకేష్ బిజీబిజీగా గడిపారు. దిగ్గజ కంపెనీలతో భేటీ అవుతూ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఇది మంచి అవకాశం అంటూ పారిశ్రామిక వేత్తలకు వివరించారు. ఈ క్రమంలో ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు దిగ్గజ కంపెనీలు ముందుకు వస్తున్నట్లు తెలుస్తోంది. కంపెనీలు వస్తే రాష్ట్రంలో చాలా మందికి ఉపాధి లభించే అవకాశం ఉంది. జగన్ హయాంలో ఎక్కడా కూడా పరిశ్రమలు పెట్టేందుకు ఎవరూ ముందుకు రాని పరిస్థితి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏపీ అభివృద్ధే లక్ష్యంగా దూసుకెళ్తోంది. అయితే జగన్ అమెరికా వెళ్లినా, ఢిల్లీకి వెళ్లినా స్వప్రయోజనాల కోసమే తప్ప రాష్ట్ర అభివృద్ధి గురించి ఆలోంచించిన పరిస్థితి లేదు. గత ఐదేళ్లలో పెట్టుబడుల ఊసే లేని నవ్యాంధ్రకు పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా ఏపీ మంత్రి లోకేష్ అమెరికా పర్యటన సాగింది. ప్రముఖ దిగ్గజ కంపెనీల అధిపతులతో విస్తృతంగా చర్చించారు.

ఏపీలో ఏఏ రంగాలలో పెట్టుబడులకు అవకాశం ఉందో వివరించారు. ముఖ్యంగా ఐటీ, ఎలక్ట్రానిక్స్ పునరుద్పాదక ఇంధనం, ఎలక్ట్రానిక్ కార్లు, రియల్‌ఎస్టేట్ రంగంలోని ప్రముఖులతో సంప్రదింపులు జరిపి అమరావతి మొదలుకుని ఉత్తరాంధ్ర, గోదావరి, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడే విధంగా ఆయా రంగాల్లో అవకాశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఆయన పర్యటనలో సీఎంవో సంయుక్త కార్యదర్శి కార్తికేయ మిశ్రా కూడా పాల్గొన్నారు. గత నెల 25వ తేదీన హైదరాబాద్ నుంచి అమెరికా వెళ్లిన లోకేష్ మర్నాటి నుంచి వరుసగా వారం రోజుల పాటు అనేక సంస్థల సీఈవోలు, అధినేతలతో సమావేశమయ్యారు. శుక్రవారం అట్లాంటాలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణతో తన పర్యటనను ముగించుకున్న లోకేష్ భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం స్వదేశానికి బయలుదేరుతారు. ఆదివారం హైదరాబాద్‌కు చేరుకుంటారని టీడీపీ వర్గాలు తెలిపాయి.

# గుంతలు లేని రోడ్లే మా ధ్యేయం

- గత పాలకుల వల్ల గర్భిణులు రోడ్ల మీదే ప్రసవాలు
- మంచి రోడ్లు నాగరికతకు చిహ్నం
- సంక్రాంతి వరకు గుంతల రోడ్లు కనిపించొద్దు
- సీఎం నారా చంద్రబాబు



అమరావతి, **నవంబర్ 02 (నినాదం న్యూస్) :** రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లే తమ ధ్యేయం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి పరవాడలో గుంతలు పడిన రోడ్లను పూడ్చే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రజలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. గుంతలు లేని రోడ్లకు శనివారం అనకాపల్లి జిల్లాలోని వెన్నెలపాలెంలో శ్రీకారం చుట్టామని తెలిపారు. గుంతల రోడ్లు నరకానికి రహదారులు అని.. రోడ్ల మీద గర్భిణీలు డెలివరీ అయ్యారని.. ఈ పాపం గత పాలకులదే అంటూ మండిపడ్డారు. గుంతల రోడ్ల వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగాయని ఎంతోమంది చనిపోయారని అయినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ఐదేళ్లలో రహదారుల కోసం కేవలం రూ.1000 కోట్లు ఖర్చు పెట్టారన్నారు. మంచి రోడ్లు నాగరికతకు చిహ్నమని.. అభివృద్ధికి ఆనవాళ్లు మంచి రహదారులు అని చెప్పుకొచ్చారు. వచ్చే సంక్రాంతికి రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు ఉండాలన్నారు. వర్షం వస్తే గతంలో రోడ్లు స్విమ్మింగ్ పూల్‌ను తలపించే విధంగా ఉన్నాయన్నారు. రౌడీ రాజకీయాలు వద్దని.. అభివృద్ధి రాజకీయాలు కావాలని వెల్లడించారు. "నేను ఎక్కడకు వెళ్ళినా పరదాలు లేవు, చెట్లు కొట్టడం లేదు. మళ్లీ రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయి. మంచి రోడ్లు వస్తాయి" అని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలను, మద్యాన్ని తాకట్టు పెట్టి డబ్బులు తెచ్చారని వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలన్నారు. డబ్బులు ఊరికనే రావు... సంపద సృష్టిస్తే డబ్బులు వస్తాయన్నారు. రూ.860 కోట్లు తో రాష్ట్రంలో మొత్తం గుంతలు పూడుస్తున్నామన్నారు. రాష్ట్రంలో జగన్ విధ్వంసం సృష్టించారన్నారు. గాడి తప్పిన వ్యవస్థలను...గాడిలో పెడతానని తెలిపారు. రానున్న రోజుల్లో అన్ని రోడ్లు వేస్తామని ఇందుకోసం ఒక పక్కా ప్రణాళిక వేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. సురక్షిత ప్రయాణం కోసమే: మంత్రి నాదెండ్ల మరోవైపు విశాఖపట్నం పూర్ణ మార్కెట్ రామకృష్ణ థియేటర్ వద్ద గుంతల పూడ్చివేత కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, జనసేన, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా గుంతలేని రహదారి కోసం ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారన్నారు. గతంలో రోడ్ల కోసం జనసేన సోషల్ మీడియా క్యాంపెయిన్ చేసిందని గుర్తుచేశారు. వైసీపీ కారణంగా ఈరోజు రోడ్లు గుంతలు పూడ్చుకునే స్థాయికి దిగజారాల్సి వచ్చిందన్నారు. ప్రజల సురక్షితవంతమైన ప్రయాణం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి చెప్పుకొచ్చారు.


**గుంతల రహిత రాష్ట్రంగా ఏపీ : మంత్రి రామానాయుడు**

వచ్చే సంక్రాంతి నాటికి రూ.600 కోట్లతో గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. సాక్షి ప్రకటనలకు ఖర్చుపెట్టిన రూ.300 కోట్లు కూడా కనీసం రోడ్లకు జగన్ ఖర్చు పెట్టలేదని విమర్శించారు. గత ఐదు సంవత్సరాల పాలనలో అద్వాన రోడ్లతో ప్రమాదాలకు గురై ఆసుపత్రి పాలవడం, వాహన మరమ్మతులకు జేబులు గుల్లవడం చూశామన్నారు. జగన్ పాలనలో మ్యాప్‌ను చూసి కాకుండా గుంతల రోడ్లను చూసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గుర్తించే స్థాయికి జగన్ దిగజార్చారంటూ రామానాయుడు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

# విజయనగరంలో ఎమ్మెల్సీ ఎన్నికల హడావుడి

**4వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ - 28వ తేదీన ఎన్నికలు**

**విజయనగరం, నవంబర్ 02 (నినాదం న్యూస్) :** విజయనగరం స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికకు హడావుడి మొదలైంది. శనివారం నుంచి ఎన్నికలకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైంది. పట్టభద్రులైన ఓటర్ల నమోదు ప్రక్రియ ఆరంభమైంది. దీంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉవ్విల్లూరుతున్న వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఆశావహుల్కెన అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేసేందుకు



సిద్ధమవుతున్నారు. స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికకు శనివారం షెడ్యూల్ విడుదల అయింది ఈరోజు నుంచి విజయనగరం జిల్లాలో ఎన్నికల నియమావళి అమలు కానుంది. ఈ నెల 28వ తేదీన విజయనగరం జిల్లా స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నిక జరగనుంది. ఈ నెల 4వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 12న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. ఈ నెల 14వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుంది. ఈ నెల 28న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు ఎమ్మెల్సీ ఎన్నికకు ఓటింగ్ జరుగుతుంది. రఘురాజుపై అనర్హత వేటుతో విజయగనరం జిల్లా ఎమ్మెల్సీ స్థానం ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే.

# మేరుగ నాగార్జునపై సీఐడీ విచారణ జరపాలి

**- మాజీ మంత్రి నక్కా ఆనందబాబు**



**గుంటూరు, నవంబర్ 02 (నినాదం న్యూస్) :** లైంగిక వేధింపులు, మోసం చేశారనే ఆరోపణలతో మాజీ మంత్రి మేరుగ నాగార్జునపై తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై వేమూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు స్పందించారు. మాజీ మంత్రి మేరుగ నాగార్జునపై సీఐడీ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. విజయవాడ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు లోత్కెన విచారణ చేయాలన్నారు. ట్రైబల్ టీచర్‌ను మేరుగ నాగార్జున హత్య చేసినట్లు మహిళ చెప్పిందని.. ట్రైబల్ టీచర్ హత్యపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. ల్కెంగిక వేధింపులతో పాటు మేరుగ నాగార్జున అవినీతి అక్రమాలపై విచారణ జరపాలని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు డిమాండ్ చేశారు. కాగా.. మాజీ మంత్రి నాగార్జునపై ఓ మహిళ ల్కెంగిక వేధింపుల ఫిర్యాదు చేయడం సంచలనం సృష్టిస్తోంది. తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో విజయవాడకు చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేశారు. "మాజీ మంత్రి నాగార్జున ఆయన నిర్వహించే శాఖ పరిధిలో పలు కాంట్రాక్టులు ఇప్పిస్తానని నా వద్ద రూ.90 లక్షలు తీసుకున్నారు. ఎన్నిసార్లు తిరిగినా పనులు ఇప్పించలేదు. కాంట్రాక్టు పనులు ఇప్పించమని అడగడానికి వెళ్లిన నాపై మాజీ మంత్రి నాగార్జున నాలుగుసార్లు అత్యాచారం చేశాడు" అంటూ బాధితారులు వాపోయింది.

# మాడగడ మేఘాలకొండకు అటవీశాఖ బ్రేక్

**అల్లూరి, నవంబర్ 02 (నినాదం న్యూస్) :** ఆంధ్రా ఊటీగా పేరుగాంచిన అరకులోయలో మేఘాల కొండ చూపరులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అయితే ఇప్పుడు మేఘాల కొండకు అనుకోని కష్టం వచ్చింది. మేఘాల కొండపై అటవీ శాఖ కన్నుపడిరది. ఇటీవల దేశవ్యాప్తంగా పర్యాటకపరంగా ఫేమస్ కావడంతో అరకులోయ మండలం మాడగడ మేఘాలకొండకు అటవీశాఖ బ్రేక్ వేసింది. మాడగడ ప్రాంతం తమ రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో ఉందని ఇతరులు ప్రవేశించరాదని అటవీశాఖ బోర్డు పెట్టేసింది. మాడగడ కొండకు టూరిస్టుల తాకిడిని దృష్టిలో పెట్టుకొని రూ.16 కోట్లతో డబల్ రోడ్డు నిర్మాణ పనులను ఇటీవలే పాడేరు ఐటీడీఏ మొదలుపెట్టింది, అయితే ఇంతలోనే అడవి శాఖ మాడగడ మేఘాల కొండ ప్రాంతం తనదంటూ బోర్డు పెట్టిన వైనం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ప్రతిరోజు వందల వాహనాలు, వేల జనంతో కిటకిటలాడే మేఘాలకొండ శనివారం ఉదయం వెలవెల పోయిన పరిస్థితి ఏర్పడిరది. ఈ హఠాత్పరిణామంతో మేఘాల కొండను ఆధారం చేసుకుని బ్రతుకుతున్న మాడగడ గ్రామస్తులు ఒక్కసారిగా అయోమయానికి గురయ్యారు. ఈ స్థలం రెవెన్యూ శాఖలోనే ఉందని సర్వేనెంబర్ 84, 85, 86 ప్రకారం తమకే చెందుతుందని రెవెన్యూ శాఖ వారు నిన్న (శుక్రవారం) సబ్ కలెక్టర్ హయాంలో సర్వే అనంతరం వెల్లడిరచారు. అటవీ శాఖ ఈ దుందుడుకు చర్యను మాడగడ గ్రామ సర్పంచ్ జ్యోతి తీవ్రంగా ఖండిరచారు. మేఘాల కొండ అందాలు... కాగా.. మేఘాల కొండ అందాలను చూసేందుకు పర్యాటక ప్రేమికులు తరచూ వస్తుంటారు. రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు ఎదురు చూసే పర్యాటకులు.. వేకువ జామున కొండల మధ్యలో నుంచి వచ్చే పొగమంచును చూసి పరవశించి పోతుంటారు. అరకులోయ మండలం లంతంపాడు సమీపంలో ఉన్న కొండపై నుంచి చూస్తే తెల్లటి మేఘాలు కొండల మధ్యలో నుంచి వెళ్తూ చూపరులను ఆకట్టుకుంటాయి. వేకుజామునే ఈ సుందర దృశ్యాలను చూసేందుకు పర్యాటక ప్రేమికులు తరలివస్తుంటారు. ఇంతటి అందమైన దృశ్యాలకు అటవీ శాఖ బ్రేక్ వేయడంపై పర్యాటకులు కూడా ఆశ్చపోతున్నారు. ఎందుకిలా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఎంత త్వరగా వీల్కెతే అంత త్వరగా మేఘాల కొండను చూసేందుకు అనుమతించాలని పర్యాటక ప్రేమికులు కోరుతున్నారు.

# శ్రీశైల మల్లన్న ఆలయంలో కార్తీక మాసోత్సవాలు

**- నెల రోజులపాటు గర్భాలయ దర్శనాల నిలిపివేత**

**శ్రీశైలం, నవంబర్ 02 (నినాదం న్యూస్) :** అష్టాదశ శక్తిపీఠాల్లో ఒకట్కెన శ్రీశైల మల్లన్న ఆలయంలో కార్తీక మాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. శనివారం నుంచి డిసెంబర్ 1 వరకు కార్తీక మాసోత్సవాలను నిర్వహించనున్నారు. ఆధ్యాత్మికంగా దివ్యమైనదిగా భావించే ఈ మాసంలో మల్లికార్జున స్వామివారి దర్శనానికి లక్షలాది మంది భక్తులు తరలివస్తారు. ఈనేపథ్యంలో నెల రోజులపాటు గర్భాలయ దర్శనాల ను అధికారులు నిలిపివేశారు. అదేవిధంగా శని, ఆది, సోమవారాల్లో మలన్న స్పర్శదర్శనాన్ని కూడా బంద్ చేశారు. మంగళవారం నుంచి శుక్రవారం వరకు సామూహిక అభిషేకాలు, స్పర్శ దర్శనాలు యధావిధిగా కొనసాగుతాయి. కార్తికమాసంలో దీపాలు వెలిగించడాన్ని భక్తులు శుభప్రదంగా భావిస్తారు. ఈ నేపథ్యంలో ఆలయ ఉత్తర మాఢ వీధుల్లో మట్టి దీపాలు వెలిగించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. కార్తీకమాస పర్వదినాలు, సెలవు రోజులలో భక్తుల సంఖ్య అధికంగా ఉండే అవకాశం ఉంది. కావున భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు వీలుగా కార్తీక



మాసమంతా కూడా గర్భాలయ ఆర్జిత అభిషేకాలను పూర్తిగా నిలిపివేశారు. అలాగే కార్తీకమాస రద్దీ రోజులలో అనగా శని, ఆది, సోమ వారాలు శుద్ధ ఏకాదశి, కార్తీక పూర్ణిమ మొదలైన రోజులు స్వామివారి స్పర్శదర్శనం పూర్తిగా నిలిపివేశారు. ఈ రద్దీ రోజుల్లో సామూహిక ఆర్జిత అభిషేకాలను కూడా నిలిపివేశారు. కార్తీకమాసంలో ఉచిత స్పర్శదర్శనం తాత్కాలికంగా రద్దు చేశారు. సాధారణ రోజుల్లో రోజుకు మూడు విడతలుగా స్పర్శదర్శనం, మూడు విడతలుగా సామూహిక ఆర్జిత అభిషేకాలకు అవకాశం కల్పించబడుతుంది. కాగా భక్తులు స్పర్శదర్శనం టికెట్లను, ఆర్జిత అభిషేకాల టికెట్లను ఆన్‌ల్కెన్‌లో మాత్రమే పొందవలసి ఉంటుంది. ఇప్పటికే నవంబర్ నెల టికెట్ల కోటాను దేవస్థానం వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచడం జరిగింది. టికెట్ల లభ్యతను బట్టి ప్రారంభ సమయానికి కంటే ఒక గంట ముందు వరకు కూడా భక్తులు ఆన్‌లైన్ ద్వారా టికెట్లను పొందే అవకాశం కల్పించబడింది. టికెట్లను వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చు లేదా మొబ్కెల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని కూడా టికెట్లు పొందవచ్చు.

# 13న తిరుమలలో కైశిక ద్వాదశి

**సూర్యోదయానికి ముందే మాడవీధుల్లో ఊరేగింపు**

**తిరుమల, నవంబర్ 02 (నినాదం న్యూస్) :** తిరుమలలో నవంబరు 13వ తేదీన కైశిక ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీవారి ఆలయంలో సాలకట్ల కైశిక ద్వాదశి ఆస్థానాన్ని టిటిడి ఘనంగా నిర్వహించనుంది. వేంకటతురైవార్, స్నపనబేరంగా పిలిచే ఉగ్రశ్రీనివాస మూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా ఒక్క కైశిక ద్వాదశి రోజు మాత్రమే సూర్యోదయానికి ముందు మాడవీధులలో ఊరేగిస్తారు. చారిత్రక వివరాలలోనికి వెళితే కైశిక ద్వాదశిని ప్రబోధనోత్సవం అని, ఉత్తానద్వాదశి అని కూడా వ్యవహరిస్తారు. వివిధ గ్రంధాల్లో పేర్కొన్న విధంగా స్థితికారుడైన శ్రీమహావిష్ణువును మేల్కొల్పే పర్వదినాన్ని కైశికద్వాదశిగా వ్యవహరిస్తారు. శ్రీమహావిష్ణువు ఆషాఢశుక్ల ఏకాదశినాడు గాఢ నిద్రలోకి వెళ్ళారు. కైశికద్వాదశినాడు ఆయనను మేల్కొల్పు చేయడం రివాజు. సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు స్వరూపంగా భావించే కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వర స్వామి కొలువైవున్న శ్రీవారి ఆలయంలో కైశికద్వాదశి మహోత్సవాన్ని ప్రతిఏటా టిటిడి ఘనంగా నిర్వహిస్తుంది. పురాణాల ప్రకారం శ్రీవైష్ణవ క్షేత్రాల్లో నిర్వహించే ముఖ్యమైన పర్వదినాల్లో కైశికద్వాదశి ఒకటి. శ్రీ వరాహ స్వామి కైశికపురాణంలోని 82 శ్లోకాలతో శ్రీ భూదేవికి కథగా చెప్పిన రోజును కైశిక ఏకాదశిగా పిలుస్తారు. ఈ కథ ఆధారంగా కైశిక ద్వాదశి ప్రత్యేకతను సంతరించుకుంది. కైశికద్వాదశి



పురాణ నేపథ్యం విశేష ఘట్టాలతో కూడుకు న్నది. శ్రీనంబదువాన్ (సత్యమూర్తి) అనే భక్తుడు స్వామి వారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించడానికి వెలుతుండగా మార్గమధ్యంలో ఒక బ్రహ్మరాక్షసుడు తారసపడి తినేస్తానన్నాడు. అందుకు నంబదువాన్ సమాధానంగా తాను ప్రస్తుతం శ్రీవారికి సంకీర్తనార్చన చేయడానికి వెళుతున్నానని తప్పక తిరిగివచ్చి ఆ బ్రహ్మరాక్షసుని క్షుద్బాధను తీరుస్తానని ప్రమాణం చేశాడు. అన్న ప్రకారం స్వామివారికి కైశిక రాగంలో అక్షరమాలను నివేదించి బ్రహ్మరాక్షసుని చెంతకు వచ్చాడు. భక్త నంబదువాన్ భక్తికి, సత్యనిరతికి ముగ్ధుడై స్వామివారు మోక్షం ప్రసాదించారు. ఈ విధంగా ఉత్తానద్వాదశికి కైశికద్వాదశి అనే నామకరణం కలిగింది. 14వ శతాబ్దంలో ఉగ్రశ్రీనివాసమూర్తి ఊరేగింపు జరుగుతూ ఉండగా సూర్య కిరణాలు స్వామివారి విగ్రహం వీరీద పడగానే భాగీ అగ్ని ప్రమాదం జరిగింది. అప్పటి నుండి సూర్యోదయానికి ముందే ఊరేగింపు నిర్వహిస్తున్నారు. ఉగ్రశ్రీనివాసమూర్తిని శ్రీదేవి భూదేవి సమేతంగా సూర్యోదయానికి ముందే తెల్లవారుజామున ఆలయ అర్చకులు తిరుమాడ వీధులలో ఊరేగిస్తారు. అనంతరం ఆలయం లోపల ఉదయం 6 నుండి ఉదయం 7.30 గంటల వరకు కైశిక ద్వాదశి ఆస్థానాన్ని పురాణ పారాయణం ద్వారా ఘనంగా నిర్వహిస్తారు. దీనితో సాలకట్ల కైశికద్వాదశి ఉత్సవం పూర్తవుతుంది.

# ఆశ్చర్యపోయేలా మాజీ ఎంపీ గోరంట్ల వ్యాఖ్యలు

**- బాధితుల పేర్లను బయట పెట్టడం అత్యంత బాధాకరం**

**- మహిళా కమిషన్ మాజీ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ**

**విజయవాడ, నవంబర్ 02 (నినాదం న్యూస్) :**




అత్యాచారానికి గురైన బాధితుల పట్ల మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ వ్యాఖ్యలు అమానవీయంగా ఉన్నాయని మహిళా కమిషన్ మాజీ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. మాధవ్ వ్యాఖ్యలపై విజయవాడ సీపీ రాజశేఖర్ బాబుని శనివారం కలిసి వాసిరెడ్డి పద్మ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ.. అత్యాచార బాధితుల పట్ల గోరంట్ల మాధవ్ చేసిన వ్యాఖ్యలు అందరూ ఆశ్చర్యపోయేలా ఉన్నాయని అన్నారు. ఆ ఘటన జరిగినప్పుడు అత్యాచారాలకు గురైన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. కానీ ఏ మాత్రం అవగాహన లేకుండా అత్యాచారానికి గురైన బాధితుల పేర్లను గోరంట్ల మాధవ్ నిస్సిగ్గుగా బయటకు చెప్పారని మండి పడ్డారు. ఆ ఘటనకు గురైన బాధితుల పేర్లు చెప్పి మాట్లాడటం దుర్మార్గమని ధ్వజమెత్తారు. మహిళల మీద, అత్యాచార బాధితుల పట్ల సోయిలేకుండా ఒక మాజీ ఎంపీ ఈ విధంగా మాట్లాడటం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. ఈ ఘటనకు గురైన బాధితుల పట్ల ఇంత దుర్మార్గంగా మాట్లాడిన గోరంట్ల మాధవ్ మీద చర్యలు తీసుకోవాలని వాసిరెడ్డి పద్మ కోరారు. అలాంటి వారి మీద ఫోక్సో చట్టం కింద చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబుకు ఫిర్యాదు చేశానని తెలిపారు. గోరంట్ల మాధవ్ చేసిన వ్యాఖ్యలను సమర్థిస్తూ వైసీపీకి చెందిన కొన్ని చానల్స్ వార్తలు ప్రసారం చేయడం, ఇప్పటికీ తొలగించకపోవడం చూస్తే.. మహిళల పట్ల వైసీపీకి ఉన్న నిబద్దత ఏంటో అర్థం అవుతుందని వాసిరెడ్డి పద్మ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రజాస్వామ్యబద్ధంగా ఆలోచించే పార్టీ టీడీపీ

**ఆంధ్రప్రదేశ్ అవతరణ నవంబర్ 1వ తేదీ కాకపోవచ్చు : మంత్రి కొలుసు పార్థసారథి**

**విజయవాడ, నవంబర్ 02 (నినాదం న్యూస్) :** ప్రజాస్వామ్యబద్ధంగా పాలన ఏలా అందించాలని ఆలోచించే గొప్ప పార్టీ టీడీపీ అని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం నవంబర్ 1వ తేదీన కాకపోవచ్చు అని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. తూర్పు నియోజకవర్గంలో ఇవాళ(శనివారం) సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ... ప్రజాస్వామ్యబద్ధంగా ఆలోచించే ఏకైక పార్టీ తెలుగుదేశం అని ఉద్ఘాటించారు. కుటుంబ సభ్యులకు కాకుండా వేరే సామాజిక వర్గానికి చెందిన వారిని టీడీపీ అధ్యక్ష పదవి కట్టబెట్టిన ఘనత చంద్రబాబుకే దక్కిందని మంత్రి కొలుసు పార్థసారథి కొనియాడారు. బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి పెద్దపీట వేస్తుందని వివరించారు. ప్రజాస్వామ్యబద్ధంగా తెలుగుదేశం పార్టీ ఆలోచిస్తుంటే... వైసీపీ మాత్రం జీవితకాలం అధ్యక్షుడిని తానేనని విస్తృత స్థాయి సమావేశంలో పెట్టుకున్న వ్యక్తి జగన్ అని విమర్శించారు. చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం దూర దృష్టితో ఆలోచిస్తారని తెలిపారు. గతంలో ఎక్కడ చూసినా అసభ్యంగా మాట్లాడే వైసీపీ నేతలను చూసేవాళ్లమని.. నాలుగు నెలల నుంచి అటువంటివి ఏమీ లేవని చెప్పారు. ఏపీ అభివృద్ధి గురించి ఖూనీకోరులు కూడా మాట్లాడటం దెయ్యాల వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని మంత్రి కొలుసు పార్థసారథి విమర్శలు చేశారు. పొట్టి శ్రీరాములుకు వైసీపీ ప్రభుత్వం ఏ విధంగా గౌరవం ఇచ్చింది అనేది అందరికీ తెలుసునని విమర్శించారు. పొట్టి శ్రీరాములు జయంతి, వర్ధంతి కూడా ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన నిర్వహించాలా లేదా పొట్టి శ్రీరాములు వీరమరణం పొందిన అక్టోబర్ 1వ తేదీన జరపాలా అన్న అంశంపై ఆలోచన చేస్తున్నామని అన్నారు. ప్రతి అంశాన్ని రాజకీయం చేయాలని వైసీపీ నాయకులు చూస్తున్నారని మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు.




నెల్లూరులోని పొట్టి శ్రీరాములు నివాసాన్ని మ్యూజియంగా చేసే ప్రయత్నం కూడా చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఆర్టీసీ చ్కెర్మన్ కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ... టీడీపీలో సభ్యత్వం తీసుకోవడం అంటే అదొక గర్వకారణంగా ఉంటుందని నారాయణ వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీని నమ్ముకుంటే బలుగు బలహీన వర్గాలకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని కొనకళ్ల నారాయణ పేర్కొన్నారు.

## మహిళలకు చీరలు అందించిన గౌసుద్దీన్



**కారేపల్లి నవంబర్ 02 నినాదం న్యూస్**
కారేపల్లి మండలం సింగరేణి గ్రామపంచాయతీ బీసీ కాలనీలో బిఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ శనివారం ముతాలు వారిగా 20 కుటుంబాల మహిళలకు మందుల వాడ మహిళలకు చీరలు కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా షేక్ గౌసుద్దీన్ మహిళలతో మాట్లాడుతూ సింగరేణి గ్రామపంచాయతీలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను ఆదుకుంటానని భరోసా కల్పించారు. సందర్భంగా 20 కుటుంబాలకు చీరలు అందించిన గౌసుద్దీన్ కు ఈ సందర్భంగా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఖలీ లూల ఖాన్, సద్దాం హుస్సేన్, షేక్ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సకల ఆత్మల సమాధుల వేడుకలు



**ఆళ్లపల్లి నవంబర్ 2 నినాదం న్యూస్**
మండల పరిధిలోని సకల ఆత్మల సమాధుల వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని, ఆళ్లపల్లి ఆర్సిఎం విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కూరపాటి యాకూబ్, సిఎస్ఐ చర్చి రెవరెండ్ పాస్టర్ గుజ్జర్లపుడి ఏసుపాదం జయమనిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..శనివారం ఉమ్మడి గుండాల, ఆళ్లపల్లి మండలాల్లోని క్రైస్తవ భక్తులు సకల ఆత్మల కోసం, మృతి చెందిన వారికోసం, సమాధులలో ప్రత్యేక ప్రార్థనలను, చేస్తూ, వారి ఆత్మలు మోక్ష మార్గానికి చేరుకోవాలని, ప్రత్యేక పూజలను, ప్రార్థనలను సమర్పించడం జరుగుతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మద్యాకాశంలోని ఆత్మల కోసం పూజ బలి సమర్పణ చేయడంతో వారి ఆత్మలు మోక్షమార్గానికీ చేరుతాయని క్రైస్తవులు విశ్వసిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ మలిపెద్ది కన్నయ్య, సంఘ నాయకులు నిట్ట చిరంజీవి, చంద్రకాంత్, చంటి, దీనసేవాసభ సిస్టర్స్ మేరీ చాందల్, దామరిస్, సిస్టర్ ప్రిన్సిపాల్ మహిత, ఉమ్మడి ఖమ్మం జిల్లా జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, సంఘ నాయకులు నాగేశ్వరరావు, రాంబాబు, రామ్మూర్తి, మహిళా నాయకురాలు మమతా, సునీత, సంతోషమ్మ, విజ్జమ్మ, మణెమ్మ, కౌసల్య, బాయమ్మ, ప్రమీల, మౌనిక, రోజా, జ్యోతి, సుజాత, పరమ సులోచన, రాజీ, మంగా, సునీత, జీవన్, నవీన్, కిరణ్, దాసు అబ్బాస్, రత్తయ్య, గ్రామ పెద్దలు శేఖర్, స్వామిదాస్, ప్రసాద్, బాబు, ప్రవీణ్, నవీన్, మోషేకు తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో పొలంబాట




**కారేపల్లి నవంబర్ 2 నినాదం న్యూస్**
కారేపల్లి క్రాస్ రోడ్డులోని విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని రామలింగాల పల్లిపరిధిలో విద్యుత్ శాఖ అధికారులు శనివారం పోలంబాట చేపట్టారు. డిఈ రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాలమేరకు 17వరకు రైతులతో పోలంబాట ఉందన్నారు. దీనిలో బాగంగానే విశ్వనాధపల్లి పంచాయతీ పరిధిలోని రామలింగాలపల్లిలో కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయ మోటర్స్కు కెపాస్టర్లు బిగించడం వలన కలిగే లాభాలు గురించి వివరించారు. మోటర్లపై పడే ఓల్టేజి హెచ్చుతగ్గులు ట్రాన్స్ఫార్మర్పై పడే ఓవర్ లోడ్ గురించి భద్రత సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో కొత్తలింగా ఏడిఏ ఆనందకుమార్, ఏఈ సుధకర్ రేడ్డి సబ్ స్టేషన్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల నీటి కొరతను తీర్చిన గ్రామస్తులు



**మల్లాపూర్, నవంబర్ 02 (నినాదం న్యూస్) :**
మల్లాపూర్ మండలంలోని రేగుంట సర్కారు పాఠశాలలో ఫిల్టర్ వాటర్ మెషిన్ పాడై పోయి, రిగ్గు మోటార్ చెడిపోవడంతో త్రాగడానికి నీరు లేక ప్రాథమిక పాఠశాల, హైస్కూల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, గ్రామస్తులు విరాళాలు సేకరించి రిగ్గు, ఫిల్టర్ వాటర్ మెషిన్ బాగు చేయించినట్లు తెలిపారు. 21 వేలు ఖర్చు చేసి శనివారం విద్యార్థులకు నీటి సౌకర్యాన్ని కల్పించి పాఠశాల విద్యార్థులకు నీటి కొరతను తీర్చారు. స్కూల్‌లో విద్యార్థుల సమస్యకు స్పందించి విరాళాలు అందించిన దాతలకు టీవీఎస్వి జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గనవేని మల్లేష్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల కు ఎలాంటి అవసరాలు ఉన్న ఇకముందు కూడా గ్రామస్తుల సహకారంతో అండగా నిలుస్తామని తెలిపారు. విరాళాలు అందించి తమ సమస్యలు పరిష్కరించిన దాతలకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విరాళాలు అందించిన దాతలు పడిగేల నరేష్, పిప్పెర రమేష్, చిలువెరీ అశోక్, హబీబ్, గౌతమ్, ప్రధానోపాధ్యాయులు రాజు, శంకర్ బాబు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీతాఫలాలతో అలంకారంలో శ్రీనివాసుడు



**అల్వాల్, నవంబర్ 2 (నినాదం న్యూస్)**
నీత్యాఅలంకృతుడై విరాజిల్లుతున్న కలియుగ శ్రీనివాసుడు ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారికి శీతాకాలంలో లభించే సీతాఫలాలతో సీతాఫలాల అంకృతుడై శనివారం భక్తులను అనుగ్రహించారు. అలంకారాలకు నిలయంగా పేరుగాంచిన ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరాలయంలోని శ్రీవారు నిత్యలంకృతుడై బాసిల్లుతున్నారు. శ్రీనివాసుడికి అలంకారం అంటే అలంకార ప్రియునికి ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణ చార్యులు అలంకరిస్తున్న తీరును చూసి వేంకటేశ్వరుడే తన్మయత్వానికి లోనై తనలో తానే మురిసిపోతున్నట్టుగా దర్శనమిస్తున్నారని స్వామివారిని దర్శించుకున్న భక్తులు వారి మనోభావాలను వెల్లడిస్తున్నారని ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు తులసి వెంకట రమణా చార్యులు, క్లర్క్ సంద్ర సుధాకర్, శ్రీవారి సేవ భక్తబృందం, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ది భాధ్యతాయుత పాలన

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
- గ్రామ పంచాయతీల సమీక్షా సమావేశం
- అత్యధికంగా తాగునీరు, విద్యుత్, సమస్యలపై ఏకరువు పెట్టిన ప్రజలు
- పినపాక మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**పినపాక, నవంబర్ 2, నినాదం న్యూస్**
భాధ్యతాయుత పాలన మాది అని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రజా పాలన సమీక్షా సమావేశం కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. శనివారం పోట్లపల్లి, మల్లారం గ్రామపంచాయతీలో ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల సమీక్షా సమావేశం కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం ఆయా గ్రామ పంచాయతీ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన, రోడ్లు అంగన్వాడీ కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నది కాంగ్రెస్ ప్రభుత్వమని, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలెండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఆరోగ్య శ్రీ రూ.10 లక్షలకు పెంపు, రైతు రుణ మాఫీ, నిరుద్యోగులకు ఉద్యోగ జాబ్ క్యాలెండరు, స్కిల్ యూనివర్సిటీ, ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి వారంలో జీతాల చెల్లింపు,సకాలంలో పెన్షన్స్ చెల్లింపులు,వంటి పథకాలను అమలు చేస్తూ తెలంగాణ ప్రజల మనసులు గెలుచుకుందని, ఇందిరమ్మ ఇల్లు, ఆసరా





పెన్షన్స్ పెంపు, మహిళలకు రూ.2500 భృతి, అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగాల భర్తీ, మరియు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను తప్పక అమలు చేస్తుందన్నారు. 10 ఏళ్ళు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం అవినీతి, అబద్దాల పునాదులపై ఫాం హౌస్ పాలన సాగించిన బీఆర్ఎస్‌కు ప్రజలు రాజకీయ సమాధి కట్టారన్నారు. హామీలు గుప్పించి, నిరుద్యోగులను వంచించిన విషయాన్నీ సోయిలో ఉండి విమర్శిస్తే బావుంటుందన్నారు. గడిచిన 10 ఏళ్ల కాలంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు, ఇవ్వాళ ఏ స్థాయిలో ఉన్నాయో తెలుసుకొని మాట్లాడాలని బీఆర్ఎస్ నాయకులకు చురకలు అంటించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలైన ,నీళ్లు నిధులు నియామకాలు, విద్యలో వెనుక బాటు వంటి అసమానతలు దూరం కావాలని ఆనాడు కేంద్రంలో అధికారంలో ఉన్న యూపీఏ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఇస్తే తెలంగాణ ఆకాంక్షలు ఒక్క కుటుంబానికే పరిమితం అయ్యాయని, బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఏ ఒక్క నిరుద్యోగి జీవితాన్ని బాగు చేశారా? ఒక్క కల్వకుంట్ల కుటుంబానికి తప్ప అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొంత ఆలస్యమైనా ఖచ్చితంగా అర్హులైన పేదవారికి పథకాలు అందేలా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక మండల ప్రత్యేకాధికారి (ఏ.డీ) బీ. తాతారావు, తహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపిడిఓ రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గొడిశాల రామనాథం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మీరెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కొర్సా ఆనంద్, తోలెం కళ్యాణి, పరిమి వెంకటేశ్వరరావు, కస్తూరి లింగయ్య, కొడాలి కృష్ణ, దాట్ల రాజేష్, ఆరె నవీన్, వీ రవీందర్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, కొమరం రాములు, మల్లయ్య, పడిగ బద్రి, కార్యకర్తలు , వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## కులగణన విధులు టీచర్లకు కేటాయింపు సరికాదు

- లంబాడీ లైవ్ ఐక్యవేదిక

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(నినాదం):**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణనలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు విధులు కేటాయించడం సరికాదని వరంగల్ హనుమ కొండ జిల్లా లంబాడీ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ లావుడియా రాజు నాయక్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంద న్నారు. ఈ క్రమంలో ఒంటి పూటబడి పెట్టి ప్రాథమిక పాఠశాలలకు మూసివేయడంతొ విద్యార్థుల సంఖ్య తగ్గిపోయి క్రమేనా హైస్కూల్లో కూడా విద్యార్థుల సంఖ్య తగ్గడం జరుగుతుంద న్నారు. మధ్యాహ్న సమయంలో కులగణన చేస్తే



ఇంటి వద్ద ఎవరుండరని, అందరూ పనులకు వెళుతుంటే పిల్లలు మధ్యాహ్నం పూట ఎక్కడ ఉంటారని ఆయన ప్రశ్నించారు. హైస్కూల్‌లలో అన్ని సబ్జెక్టులకు డబుల్ హాండ్స్ ఉన్నారని, ఈ కుల గణన విధులు ఎక్కువ ఉపాధ్యాయులకు ఇచ్చి తక్కువ రోజులలో కంప్లీట్ చేయాలని ఆలోచన రావాలన్నారు. ఎండాకాలం సెలవుల లో బదిలీలు ప్రమోషన్లు ఇవ్వకుం డా పాఠశాల పని దినాలలో ప్రమోషన్లు ట్రాన్స్ఫర్లు ఇచ్చి ఇన్ని రోజులు అంతంత మాత్రమే నడు స్తున్నాయని ఆయన వాపోయారు. అన్ని సంఘ నాయ కులు ఈవిష యాన్ని దృష్టిలో పెట్టుకొని కుల గణన విధులను అందరు చేసే విధంగా ప్రభుత్వంతో చర్చించి ప్రాథమిక పాఠశాలను కాపాడే దిశగా ఆలోచించాలని ఆయన కోరారు. హనుమ కొండ జిల్లా ఇంచార్జ్ భూక్యమోహన్ నాయక్, జిల్లా కోఆర్డినేటర్ అజ్మీర వెంకటేష్, యూత్ వింగ్ ఇంచార్జ్ తిరుపతి నాయక్, స్టేట్ ఆర్గనైజింగ్ జనరల్ సెక్రెటరీ బానోత్ రవీందర్ పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులను జయప్రదం చేయండి




- ఏఐటీయూసీ

**చౌటుప్పల్ నవంబర్ 2(నినాదం న్యూస్)**
మున్సిపాలిటీ కేంద్రంలోని జయశ్రీ గార్డెన్స్‌లో ఈనెల 12వ తేదీన జరిగే ఏఐటీయూసీ యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ పిలుపునిచ్చారు. శనివారం చౌటుప్పల్ లోని సిపిఐ కార్యాలయంలో జరిగిన ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న ముంబై మహానగరంలో ఆవిర్భావించిన భారతదేశ మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని అన్నారు. నాటి నుండి నేటి వరకు కార్మికుల కోసం అనేక సంక్షేమ చట్టాలు సాధించిన ఘనత ఏఐటీయూసీకే దక్కుతుందన్నారు. బ్రిటిష్ కాలం నాటి నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వాటిని మార్చేసి 4 లేబర్ కోడ్‌లుగా మర్చి కార్మికులపైన దాడి చేస్తుందని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని కార్మిక నాయకులకు, కార్యకర్తలకు కార్మిక చట్టాలతో పాటు హక్కులు, బాధ్యతలపై రాజకీయ చైతన్యం పెంచడానికై ఈ నెల 12న జయశ్రీ గార్డెన్స్ లో జరిగే శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఇమ్రాన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శంకర్, జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్ సివిల్ సప్లై అమాలి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు పాపగల్ల శంకరయ్య, ఏఐటియుసి మండల అధ్యక్షులు టంగుటూరి రాములు, నాయకులు ఎర్ర యాదయ్య, ఆరుట్ల నరేష్, బి సత్తయ్య, శ్రీశైలం, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## 20వ రోజు అయ్యప్ప స్వాములకు అన్నదానం



**కోదాడ (అనంతగిరి), నవంబర్ 2 (నినాదం న్యూస్):** తెలంగాణ శబరిమలగా పేరుగాంచిన అనంతగిరి శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో 48 రోజుల పాటు నిత్య అన్నదాన కార్యక్రమం కొనసాగుతున్నట్లు ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు తెలిపారు. అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు అర్వపల్లి సత్యనారాయణ, హరిహరపుత్ర అయ్యప్ప స్వామి భక్త బృందం దాతలుగా 18 రోజులపాటు చేయదలచిన అన్నదానంలో భాగంగా రెండవ రోజు దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎరసాని రవి ,వడ్డేపూడి వీరబాబు, బాలకృష్ణ ,ఈదుల సత్యం, జిగిని ప్రసాద్, ఐతనబోయిన వెంకటేశ్వర్లు, గాదం శ్రీను ,జంగా శ్రీను, చాకిరాల నరసింహారావు,450 అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

### జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 02 (నినాదం న్యూస్)**
జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శనివారం వరి కొనుగోలు అంశంపై రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ సివిల్ సప్లై డి.ఎస్. చౌహాన్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఈసారి అత్యధికంగా వరి ధాన్యం ఉత్తతి అయ్యిందని, రైతులు కష్టపడి పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేసే విధంగా వెంటనే అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సూచించారు. ఈసారి సన్న రకం ధాన్యానానికి రైతుకు బోనస్‌గా క్వింటాలుకు రూ.500 చెల్లించడం జరుగుతుందని, అందువల్ల సన్న రకం, దొడ్డు రకం వరి కొనుగోలు కేంద్రాలు వేరు వేరుగా ఏర్పాటు చేసి ధాన్యం సైతం వేరుగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సూచించారు. రానున్న కాలంలో చౌక ధర దుకాణాల ద్వారా సన్న రకం బియ్యం



ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మిల్లర్లకు మిల్లింగ్ చార్జీలు సైతం భారీగా పెంచడం జరిగిందని తెలిపారు. మిల్లర్ల నుండి బ్యాంక్ అండర్ టేకింగ్ అగ్రిమెంట్ చేసుకోవాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో వరి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందనీ తెలిపారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో ఫ్యాన్‌లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, తమ శాతం సమస్యను తగ్గించేందుకు రైతులు వ్యవ సాయ విస్తిర్ణాధి కారి సూచనలు పాటించి వారు చెప్పినప్పుడే కోతలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. హార్వెస్టర్ ద్వారా కోతలు జరిగినప్పుడు 18-20 ఆర్.పి.యం పెట్టుకొని కోతలు చేసే విధంగా హార్వెస్టర్లను సూచించాలని తెలియజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. ఇర్ఫాన్, మార్కెటింగ్ శాఖ అధికారి స్వరన్ సింగ్, డి.పి.యం అరుణ, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



**అల్వాల్, నవంబర్ 2 (నినాదం న్యూస్)**
మల్కాజ్గిరినియోజకవర్గ పరిధిలోని 9 డివిజన్లలో విద్యుత్ త్రీ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ కొరత కరెంట్ సమస్యల గురించి నియోజకవర్గ పరిధిలోని అన్ని సబ్ స్టేషన్ల ఎ.ఈ., డీ.ఈ. ఎ.డీ. స్థాయి అధికారులతో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో శనివారం నాడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోకార్పొరేటర్లను , మాజీ కార్పొరేటర్లు స్థానిక నాయకులను సమన్వయపరుస్తూ సమస్యల పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. అధికారులు డి.ఈ అన్వర్ పాషా, సుబ్బారెడ్డి, ఎ.డి.ఈ.శ్రీనివాస్ రెడ్డి, చంద్ర శేఖర్ రామాచారి ఎ.ఈ.లక్ష్మీ,నాయకులు.కార్పొరేటర్ విజయ శాంతి రెడ్డి, కరంచంద్, జగదీష్ గౌడ్, అనిల్ కిషోర్ గౌడ్, రాముయాదవ్, అమీనుద్దీన్, ఉపేందర్ రెడ్డి, మధు సూదన్ రెడ్డి, వంశీ ముదిరాజ్ , బైరు అనిల్, మౌసిన్ ఇబ్రహీం మలేష్ గౌడ్, వెంకటేష్ యాదవ్ శరణగిరి తదితరులున్నారు.

## మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క ఆరోగ్యం కోలుకోవాలని పూజలు



**మల్లాపూర్, నవంబర్ 02 (నినాదం న్యూస్) :**
మల్లాపూర్ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క ఆరోగ్యం తొందరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్తీక మాసం మొదటి శనివారం అవ్వడంతో కొమిరెడ్డి రాములు అభిమానులు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేద పండితులతో అర్చన, ఆరోగ్య పూజ, ఆవు పాలతో అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ బోయిని హన్మాండ్లు, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కాటుకం గంగారెడ్డి, యూత్ ఇంచార్జి జావిడి రాజారెడ్డి, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిలివేలి శ్రీనివాస్, నుతి పెల్లి ధర్మరాజు, సాయిలు, గంగరాజం, సందీప్ యాదవ్, వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## నర్ల సురేష్‌ను సన్మానించిన సంపత్ యాదవ్



**అల్వాల్, అక్టోబర్ 2 (నినాదం న్యూస్)**
దీపావళి సందర్భంగా యాదవులు అత్యంత ఆనందోత్సవాలతో నిర్వహించే వేడుక సదర్ సంబరాలు. మచ్చ బొల్లారంలో సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో పది సంవత్సరముల నుండి ప్రతి ఏటా ఈ వేడుక ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం నాడు దున్నలను అందంగా అలంకరించి, ధన ధన డప్పులతో తీన్మార్ స్టెప్పులతో యువకులను ఉగ్రూతలూగిస్తూ వేడుక సాగుతుంది. ఈ వేడుకలో పాల్గొన్న సురేష్ సేవా సమితి వ్యవస్థాపకుడు నర్ల సురేష్ కి సంపత్ యాదవ్ సన్మానించారు. ఈ సందర్భంగా నార్ల సురేష్ మాట్లాడుతూ యాదవుల ఐక్యత , పాడిపంటలను పశుసంపదను ప్రతిభంబిస్తూ జరుపుకునే వేడుక కృష్ణ భగవానుడి ఆశీస్సులతో సంపత్ యాదవ్ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాదవులు నాయకులు స్థానికులు సంఘ సేవకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**చౌటుప్పల్, నవంబర్ 2(నినాదంన్యూస్):**
రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతిచెందినట్లు ఎస్సై యాదగిరి తెలిపారు. ఎస్.లింగోటం గ్రామం నుండి బానోత్ రమేష్ అతని భార్య బానోతు కౌసల్య (40), మహేందర్ మంజేలు కలిసి టివిఎస్ వాహనంపై మల్కాపురం వెలుతుండగా బొర్రొలగూడెం వద్ద ప్రమాదవశాత్తు కౌసల్య



వాహనంపై నుండి కింద పడింది. అదే సమయంలో వెనక నుండి గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. మృతదేహాన్ని చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. రమేష్ కూతురు జానకి ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## పోయిన పాస్‌పోర్ట్ దొరికితే ఇవ్వండి




**మల్లాపూర్, నవంబర్ 02 (నినాదం న్యూస్):**
మల్లాపూర్ మండలంలోని రాఘవపేట్ గ్రామానికి చెందిన చిట్యాల నవీన్ (36) ఆగస్టు 20వ తేదీన మెట్ పల్లి నుండి స్వగ్రామానికి వస్తుండగా మార్గం మధ్యలో బ్యాగ్ పడిపోయింది అందులో పాస్ పోర్ట్ (నం: S6479825) ఇతర విలువైన పత్రాలు ఉన్నాయని ఎవరికైనా దొరికినచో 9640834353 నంబర్‌కి తెలుపగలరని కోరారు. దొరికిన పాస్ పోర్ట్ ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును అని పేర్కొన్నారు.

# సీఎంఆర్ చెల్లింపుకు రైస్‌మిల్లర్లు సహకరించాలి



- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** వానాకాలం పండించిన ధాన్యం సేకరణ, కష్టం మిల్లింగ్ రైస్ సకాలంలో చెల్లించేందుకు జిల్లా రైస్ మిల్లర్లు సహకరించాలని కోరిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ కోరారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2024 -25 ధాన్యం సేకరణ, అలాగే కష్టం మిల్లింగ్ రైస్ విషయంలో పలు మార్పులు తీసుకువచ్చిందని, ఇందులో భాగంగా సన్న రకానికి రూ.500 బోనస్ ఇవ్వడం, మిల్లర్లకు మిల్లింగ్ చార్జీలు పెంచడం, సిఎంఆర్ కేటాయింపుకు మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించడం వంటివి ప్రభుత్వం నుండి వచ్చిన కొత్త నియమాలని, వీటన్నిటిపై ఇదివరకే మిల్లర్లకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని మిల్లర్లు సాధ్యమైనంతవరకు 2024-25 దాన్యం సేకరణకు సహకరించాలని, అలాగే ధాన్యం డెలివరీ చేయడంలో, సిఎంఆర్‌పై సహకారం అందించాలని కోరారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు దాన్యం కేటాయించిన 10 రోజుల్లో బ్యాంకు గ్యారంటీ సమర్పించేందుకు అండర్ టేకింగ్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఇందుకు జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బాదం ప్రవీణ్ రైస్ మిల్లర్ల తరపున మాట్లాడుతూ సీఎంఆర్ సకాలంలో చెల్లించేందుకు మిల్లర్లకు అవసరమైన వసతులు కల్పించాలని, అలాగే 10 రోజులు ఉన్న బ్యాంకు గ్యారంటీ అండర్ టేకింగ్ సమయాన్ని 15 రోజులకు పెంచాలని, పెండింగ్ లో ఉన్న ట్రాన్స్పోర్ట్ బిల్లులు, మిల్లింగ్ చార్జెస్ చెల్లించాలని, ఇందుకు తాము ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఎంఆర్ చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ సమావేశం లో ఆర్డిఓ వెంకటేష్, జిల్లా పౌర సరఫరాల అధికారి ఫైజుల్ హుస్సేనీ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాం పతి, ఎల్‌డిఎం జయ ప్రకాష్, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు అధైర్యం వద్దు

# ప్రతి వడ్ల గింజను కొంటాం

- సన్న రకాలకు రూ.500 అధనం
- వనపర్తి జిల్లాలో 241 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సర్వం సిద్ధం
- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి







**వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 02 (నినాదం న్యూస్)** అన్నదాతలు పండించిన వరి ధాన్యాన్ని చివరి ప్రతి గింజ కొంటామని, సన్నాలు పండించిన ప్రతి రైతుకు 500 రూపాయలను అదనంగా చెల్లిస్తామని అన్నదాతలు ఎవరు అధైర్య పడకూడదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో మెప్మా, సహకార సంఘం, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 3 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో మొత్తం 241 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు.చేస్తున్నామని అందులో మహిళా సంఘాల ద్వారా ఒక 151.సహకార సంఘాల ద్వారా117, మెప్మా ద్వారా 2 కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పదవులు పోయిన బిఆర్ఎస్ నాయకులు అన్నదాతలపై మొసలి కన్నీరు కారుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారాలు చేస్తున్నారని అలాంటి దుష్ప్రచారాలను ఎవరు కూడా నమ్మకూడదని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి గ్రామంలో అవసరం ఉన్న మేరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని స్థానిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అవసరమైతే మరికొన్ని సెంటర్లను కూడా ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే తెలిపారు కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని తీసుకువచ్చే అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా అధికారులు ఏర్పాటు చేయాలని అన్నారు. గన్ని బ్యాగులు, ప్లాస్టిక్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్నదాతలకు ఇబ్బందులు లేకుండా కొనుగోల్లు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించిన రైతుల పూర్తి సమాచారాన్ని నమోదు చేసుకోవాలని డబ్బులు చెల్లింపుల్లోనూ ఎటువంటి జాతీయం లేకుండా ఎప్పటికప్పుడు వివరాలను ఆన్లైన్లో పొందుపరుస్తూ ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, మెప్మా అధికారులు, సహకార సంఘాల సిబ్బంది మహిళా సంఘాల అధికారులు అన్నదాతలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'దళిత బంధు'లో అక్రమ వసూళ్లకు పాల్పడలేదు

- కాటారం మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్



**కాటారం, నవంబర్ 02 నినాదం న్యూస్** గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం ఎలాంటి అక్రమ వసూళ్లకు పాల్పడలేదని కాటారం మాజీ ఎంపీటీసీ సభ్యుడు తోట జనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. తాను పేదల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు మావోయిస్టులు విడుదల చేసిన లేఖలో నిజం లేదని ఆయన పేర్కొన్నారు. అమాయక దళితుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేసినట్లు మావోయిస్టులు విడుదల చేసిన ప్రకటన ఎంతో మనోవేదనకు గురిచేసిందన్నారు, తాను నా రాజకీయ జీవితం 2009 నుండి 2024 వరకు పలు దఫాలుగా వార్డ్ మెంబర్ నుండి తన తల్లి ఎంపీటీసీగా వైస్ ఎంపీపీగా సర్పంచిగా తాను ఎంపీటీసీగా ప్రజల మన్ననలతో గెలుపొందడం జరిగిందని, నాటి నుండి నేటి వరకు పేద ప్రజల కొరకు అభివృద్ధి కొరకు కృషి చేశానే, తప్ప ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదన్నారు. దళిత బంధు విషయంలో డబ్బులు తీసుకున్నట్టు ఎవరైనా నిరూపిస్తే ఏ శిక్ష కైనా ఒప్పుకుంటానని ఆయన స్పష్టం చేశారు.

## మెడికల్ కాలేజ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో(నినాదం):** ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న నూతన మెడికల్ కళాశాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలో నూతన మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెడికల్ కళాశాలలో తరగతులు కావాల్సిన అవసరమైన వసతి సౌకర్యం సమకూర్చాలని సూచించారు. ఒకసారి కళాశాల తరగతులు ప్రారంభించిన తర్వాత మళ్లీ ఎలాంటి సమస్య ఉత్పన్నం కాకూడదని ఆయన తెలిపారు. తరగతులకు సరిపడా ఫర్నిచర్ వచ్చిందా ఇంకా ఏమైనా అవసరం ఉంటే సమకూర్చాలని, ప్రాక్టికల్స్ తరగతులను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. నర్సింగ్ కళాశాలకు కావల్సిన మొదటి బ్యాచ్‌కు రెండు రూంలు, ల్యాబ్స్ పార్టేశన్ ఏర్పాటు చేయాలన్నారు. కళాశాల ఏబిసీ బ్లాకులలో అన్ని పనులు పూర్తి పది రోజుల్లో అప్పగించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టి.జి.ఎం.ఐ.డి.సి. ఈ ఈ ప్రసాద్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మోహన్ లాల్, డీఈ రాజశేఖర్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి, వైస్ ప్రిన్సిపాల్ రాజమణి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కిట్స్ వరంగల్ విద్యార్థులు ఫాక్స్‌కాన్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా ఎంపిక


**వరంగల్ ప్రతినిధి నవంబర్ 02 (నినాదం న్యూస్)**



కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో పూల్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ ద్వారా హైదరాబాద్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఫాక్స్‌కాన్ లో 64 మంది కిట్స్ వరంగల్ విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు గా ఎంపికైనారు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఫాక్స్‌కాన్, కిట్స్ వరంగల్ నుండి పూల్ క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ ద్వారా మొత్తం 64 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఫాక్స్‌కాన్ హైదరాబాద్ లోని ఫెసిలిటీలో 500 మిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడి పెడుతోందని, ప్రపంచంలోని అగ్రశ్రేణి ఎంఎన్‌సిలు క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ల ద్వారా మా ఇన్‌స్టిట్యూట్ నుండి ప్రతిభా వంతులైన మానవశక్తి వనరులను నియమించుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థులు డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, రోబోటిక్స్ ఆధారిత ప్రాసెస్ ఆటోమేషన్, మెషిన్ లెర్నింగ్ వంటి సరికొత్త సాంకేతిక రంగాలలో శిక్షణ పొందుతున్నారు. ప్రపంచంలోని అగ్రశ్రేణి యమ్‌యన్‌సి లలో జిఈ, హెయిర్, చబ్ ఇండియా, కాగ్నిజెంట్, మొదలగు వాటి తో పాటు ప్రముఖ ఐటి కంపెనీలు ప్రాంగణ నియామకాలు చేపట్ట డానికి సిద్ధంగా ఉన్నాయి. రాబోయే ఈ డ్రైవ్‌లలో విద్యార్థులు తమ సీనియర్లను అనుకరిస్తు నైపుణ్యభివృద్ధి నిరంతర ప్రక్రియ గా చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం సభ్యులు, రాజ్యసభ, ఫార్మర్ యం పి, కిట్స్ చైర్మన్, కెప్టెన్ వి లక్ష్మీకాంతా రావు, కోశాధికారి పి నారాయణ రెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే, వి సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి, డీన్ ట్రైనింగ్, ప్లేస్ మెంట్స్ ప్రొఫెసర్ వై పురందర్, టి పి ఓ డాక్టర్ టి చంద్ర బాయి, కార్పొరేట్ రిలేషన్స్ మేనేజర్ ఇ కిరణ్ కుమార్,వివిధ విభాగాల డీన్స్, విభాగాదిపతులు, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, పి ఆర్ ఓ డాక్టర్ డి ప్రభాకరా చారి, పలువురు బోధన, బోధనేతర సిబ్బంది ఎంపిక అయిన విధ్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## లారీని తప్పించబోయి.. యువకుడు మృతి

**కోదాడ,నవంబర్ 2 (నినాదం న్యూస్):**



మూలమలుపు వద్ద ఉన్న లారీని తప్పించబోయి యువకుడు మృతి చెందిన సంఘటన కోదాడ పట్టణ పరిధిలోని గుడిబండకు వెళ్లే రహదారి మార్గమధ్యంలో గల బ్రిక్స్ తయారు చేసే కంపెనీ వద్ద శనివారం చోటుచేసుకుంది. స్థానికులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన రాజపుత్ర గణేష్ కోదాడ పట్టణంలోని తన అక్క ఇంటి వద్దకు దీపావళి పండుగ వచ్చాడు. తిరిగి శనివారం నెలకొండపల్లిలోని తన స్వగ్రామానికి వెళ్లేందుకు కోదాడ- మేళ్లచెరువు రహదారి నుండి బైపాస్ మీదుగా వెళ్లేందుకు ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో, రహదారి మార్గమధ్యంలోని బ్రిక్స్ తయారు చేసే కంపెనీ వద్ద మూలమలుపు సమీపంలో లారీ ఆగి ఉంది. లారీని తప్పించబోయి పక్కనే ఉన్న బ్రిక్స్ కంపెనీలో నిలిపి ఉన్న ట్రాక్టర్ కు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లుగా తెలిపారు. గుడిబండకు వెళ్లే రహదారి వెంట ఇష్టానుసారంగా లారీలు, ఇతర భారీ వాహనాలు నిలుపుతూ ఉండడంతో అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటునాయి. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఎవరూ కూడా చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# సమన్వయంతో ఉన్నతమైన సేవలు అందించాలి

- జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు




**వరంగల్ ప్రతినిధి నవంబర్ 02 (నినాదం న్యూస్)** సమన్వయంతో ఉన్నతమైన సేవలు అందించాలి అని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అన్నారు. వరంగల్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం మీటింగ్ హాల్లో డాక్టర్ బి సాంబశివరావు వరంగల్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి అధ్యక్షతన డిప్యూటీ డిఎంహెచ్‌ఓల, ప్రోగ్రాం ఆఫీసర్ల, అన్ని ప్రాథమిక వైద్యాధికారులతో, సిబ్బందితో శనివారం నాడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ జిల్లా లోని ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సమన్వయముతో అందరము కలిసి సాధించి జిల్లా ప్రజలకు ఉన్నతమైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం డాక్టర్ కే వెంకటరమణ తన అనుభవాలను వివరిస్తూ జిల్లాను ముందు వరుసులో ఉంచడానికి మీరందరూ సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపినారు. డాక్టర్ గోపాలరావు ములుగు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిగా వెళ్లిన సందర్భంగా వరంగల్ జిల్లాను మంచి మార్గంలో నడిపించిన డాక్టర్ వెంకటరమణకి ధన్యవాదాలు తెలుపుతూ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సాంబశివరావు కొనసాగించి జిల్లాను ఉన్నతమైన స్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమం అనంతరం డాక్టర్ వెంకటరమణని, డాక్టర్ గోపాలరావుని, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, పల్లెదావఖాన డాక్టర్లు, డిప్యూటీ డెమో, సిబ్బందిచే ఘనంగా సన్మానించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావుని అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు మండల పరిషరాములు, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి సాంబశివరావు డిఎంహెచ్ఓ, డాక్టర్ వెంకటరమణ,డాక్టర్ గోపాల రావు, ప్రోగ్రాం ఆఫీసర్లు, డాక్టర్లు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు, మండల పరిషరాములు, సిబ్బంది పాల్గొన్నారు.

# చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లను తక్షణమే కల్పించాలి



**వరంగల్ ప్రతినిధి నవంబర్ 02 (నినాదం న్యూస్)** చట్ట సభలలో బీసీలకు రిజర్వేషన్లు, స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు తక్షణమే కల్పించాలని, తాటిపాముల వెంకట్ రాములు బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు, నేదునూరి రాజమౌళి బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి అన్నారు. సమాజంలో తరతరాలుగా వివక్షతకు, అణచివేతకు, పీడనకు, ఆర్థిక వెనుకబాటుతనానికి గురవుతున్న వెనక బాటు బిసి తరగతులకు చట్టసభలలో రిజర్వేషన్లు కల్పించాలని, స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి రాజకీయంగా అవకాశాలు కల్పించాలని, వెనుకబడిన కులాల్ని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని శనివారం హనుమకొండ కలెక్టరేట్‌లో బీసీ కమిషన్ నిర్వహించిన అభిప్రాయ సేకరణలో పాల్గొని డిమాండ్స్ పత్రాన్ని సమర్పించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా అన్యాయానికి గురవుతూ సామాజికంగా, ఆర్థికంగా రాజకీయంగా, భాగస్వాములుగా కాకుండా పాలకులు తీవ్ర వివక్షతతో చూడడం మూలంగా అన్ని రంగాల్లో వెనుకబడిన బీసీ వర్గాలను తక్షణమే ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కుల గణన సమగ్రంగా నిర్ణీత కాలంలో చేసి అన్ని కులాల లెక్కలు తేల్చి ఆ కుల జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు పెంచి అమలు చేయాలని, విదేశీ విద్య పతాకానికి చెల్లిస్తున్న ఇరవై లక్షలని 30 లక్షలకు పెంచి బకాయిలను వెంటనే విడుదల చేసి విదేశీ విద్యను ఆర్థిస్తున్న విద్యార్థి తల్లిదండ్రులను ఆదుకోవాలని అన్నారు. జీవో నంబర్ 28 నే రద్దు చేసి బీసీ, ఎస్సీ, ఎస్టీ, నిరుద్యోగులకు న్యాయం చేయాలని, జనాభా ఆధారితంగా బడ్జెట్లు కేటాయించాలని, బీసీ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను, అరికట్టడానికి ఎస్సీ, ఎస్టీ తరహా అట్రాసిటీ చట్టాన్ని చేసి అమలు పరచాలని, చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ దేశ జనగణంలో కులగనను కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటుకు రాష్ట్రము ఒత్తిడి చేయాలని అన్నారు. రిజర్వేషన్ కేటగిరిలో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చును ప్రభుత్వమే భరించాలని, బీసీ కమిషన్ కు సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో తాటిపాముల వెంకట్ రాములు, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు నేదునూరి రాజమౌళి, బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన, ఉప కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# అందరి సహకారంతోనే కళాశాలకు బి గ్రేడ్ గుర్తింపు

- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాధిక





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(నినాదం)** అందరి సహకారంతోనే ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలకు న్యాక్ బి గ్రేడ్ గుర్తింపు లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాధిక తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన మహిళ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలకు న్యాక్ బి గ్రేడ్ ప్రకటించిన విషయాన్ని కళాశాల ప్రిన్సిపల్ మీడియాకు వెల్లడించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బి గ్రేడ్ రావడంతో కళాశాల మరింత అభివృద్ధి చెంది విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి దోహదపడుతుందన్నారు గత నెలలో న్యాక్ పీర్ బృందం అక్టోబర్ 23, 24న కళాశాలను పరిశీలించిందని వారు సమర్పించిన నివేదికతో పాటు కళాశాలలో ఉత్తమ బోధన, పరిసరాల పరిశుభ్రత ఇతర అనుకూలతలను పరిగణలోకి తీసుకొని కళాశాలకు బి గ్రేడ్ కేటాయించినట్లు ఆమె తెలిపారు. న్యాక్ బృందం కళాశాలలో అందుతున్న సదుపాయాలు బోధన పద్ధతులు అవలంబిస్తున్న విధానాలను పరిశీలించారని, అదేవిధంగా విద్య ప్రమాణాలు ఎలా ఉన్నాయని అధ్యయనం చేసినట్లు ఆమె వివరించారు. నాణ్యత ప్రమాణాల ఆధారంగా గ్రేడ్లు కేటాయించేందుకు నివేదికను సీల్డ్ కవర్లో బెంగళూరులోని న్యాక్ ప్రాంతీయ కార్యాలయానికి పంపారని తెలిపారు. కళాశాలను పరిశీలించిన న్యాక్ బృందంలో వైస్ ఛాన్సర్ కర్పగం అకాడమీ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ తమిళనాడుకు చెందిన ప్రొఫెసర్ వెంకట చలపతి, మెంబర్ కోఆర్డినేటర్ గా డాక్టర్ నారాయణ ప్రసాద్ ప్రొఫెసర్ ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ న్యూ ఢిల్లీ, మెంబర్ గా డాక్టర్ సుధాకర్ ప్రిన్సిపల్ షేత్ జే ఎన్ పాలివాల కాలేజ్ పల్లి రాయగడ్ మహారాష్ట్రకు చెందిన వారు ఉన్నారని తెలిపారు. గత ఐదేళ్లలో నిర్వహించిన ముఖ్యమైన కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కళాశాల నాణ్యత ప్రమాణాల గురించి వివరించడం జరిగిందని తెలిపారు. కళాశాలలోని వివిధ అంశాలను పరిగణలోకి తీసుకొని న్యాక్ బృందం బి గ్రేడ్ ఇవ్వడం సంతోషకరమైన విషయమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కమిషన్‌ను కలిసిన ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షురాలు



**వరంగల్ ప్రతినిధి నవంబర్ 02 (నినాదం న్యూస్)** స్థానిక సంస్థల రిజర్వేషన్ల దామాషా (కుల గణన )పై ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా శనివారం నిర్వహించే సమీక్షా సమావేశానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్ ,రంగు బాల లక్ష్మి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ హరిత కాకతీయ వద్ద పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, ఈ వి శ్రీనివాస్ రావు, అనిల్, బొమ్మనాపెల్ని, అశోక్ రెడ్డి, కార్పొరేటర్ సయ్యద్ విజయ రాజాలి, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షులు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, అంబేద్కర్ రాజు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తాహశీల్దార్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**మంగపేట, నవంబర్ 2 (నినాదం న్యూస్):** మంగపేట మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన తోట రవీందర్‌ని మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు టీవీ హిదాయతుల్లా, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు చాద మల్లయ్య, మాజీ జెడ్పిటిసి సిద్ధంశెట్టి వైకుంఠం, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు మహబూబ్ ఖాన్, మహిళా నాయకురాలు కొమరగిరి సామ్రాజ్యం, సీనియర్ నాయకులు జాగర్లమూడి నాగేశ్వరరావు, గాదె సమ్మయ్య, చామకూరి కృష్ణ, పూణెం ప్రశాంత్, సంగే కోటి, పుణెం రాములు, లంజపల్లి రవి, కొప్పాక హనుమంతరావు, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాన్పుకు వస్తే.. కడుపుకోత మిగిల్చిండ్రు

- కాటారం పీహెచ్‌సీలో దారుణం

**కాటారం నవంబర్ 2 (నినాదం న్యూస్):** కాన్పు కోసం ఆస్పత్రికి వస్తే కడుపుకోత మిగిల్చిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చోటు చేసకుంది. డెలివరి కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన నిండు గర్భిణీ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యాధికారి శిశువు ప్రాణం తీశారు. వివరాల్లోకి వెళ్తే కాటారం మండలం దంతాలపల్లికి చెందిన హరిత అనే నిండు గర్భిణీ డెలివరీ కోసం గత మూడు రోజుల క్రితం కాటారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అడ్మిట్ అయింది. అయితే డెలివరీ టైం అయినప్పటికి పురిటి నొప్పులు వచ్చే వరకు ఆగాలంటూ ఆస్పత్రి వైద్యురాలు మౌనిక నిర్లక్ష్యంగా వ్యవహరించిందని బాధితురాలు వాపోయింది. డెలివరీ చేయాలని వేడుకున్నా డాక్టర్‌తో పాటు హాస్పిటల్స్ సిబ్బంది నానా రకాలుగా ఇబ్బందులు పెట్టారని ఆమె వాపోయింది. తనను మరో ఆస్పత్రికి పంపించాలని వేడుకున్నా పట్టించుకోలేదని, పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో హింసాత్మకమైన వైద్యం అందించే ప్రయత్నం చేశారని, చివరకు తన బిడ్డ ప్రాణం తీశారని ఆమె బోరున విలపించింది. పాప ప్రాణం పోయాక తనను భూపాలపల్లి పట్టణంలోని వంద పడకల ఆసుపత్రికి తరలించారని, అప్పటికే తన పరిస్థితి విషమంగా ఉండగా అక్కడి ఆస్పతి డాక్టర్, సిబ్బందే బ్రతికించారని ఆమె తెలిపారు. కాన్పు కోసం వచ్చిన తనను తీవ్ర ఇబ్బందులకు గురి చేసి తన బిడ్డ ప్రాణం తీసిన వైద్యురాలు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను, ప్రభుత్వాన్ని కోరారు.

## పోలీస్ వర్సెస్ ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్



**నారాయణపేట ప్రతినిధి, నవంబర్2 (నినాదం న్యూస్) :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని జిల్లా ఎస్పీ కార్యాలయం పరేడ్ గ్రౌండ్లో పోలీస్ డిపార్ట్మెంట్ సోదరులకు, జర్నలిస్టు సోదరులకు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆదివారం ఉదయం 9 గంటలకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రకటనలో తెలుపుతూ క్రీడలు మానవుని జీవితంలో ఎంతో ప్రత్యేకమైనవని తెలుపుతూ, అలాగే క్రీడలకు వయసుతో సంబంధం లేదని, ఎల్లవేళలా అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు సోదరులు పాల్గొనాలని కోరారు. మధ్యాహ్నం భోజన వసతి ఏర్పాట్లు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్,పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొంటారు.

## జాటోత్ సక్రునాయక్ పాత్ర చిరస్మరణీయం



**మహేశ్వరం, నవంబర్ 02 (నినాదం న్యూస్) :** మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన నాయకుడు జాటోత్ సక్రు నాయక్ పాత్ర చిరస్మరణీయమని భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దుదూ చౌహన్, టిపిసిసి కార్యవర్గ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు. శనివారం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల మైసిగండి ఆవరణలో ఎస్ పి ఫంక్షన్ హాల్ లో జాటోత్ సక్రు నాయక్ ప్రథమ వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని కూతురు అల్లుళ్లు భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ బుజ్జి దుదూ చౌహన్, లావుడ్యా విజయ భాయి, జాటోత్ భారతి కిషన్ నాయక్, జాటోత్ సునీత గోపాల్ నాయక్, జాటోత్ జ్యోతి శ్రీను నాయక్, తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ జటావత్ జటావత్ ప్రేమ జవహర్ లాల్ నాయక్, జటావత్ దీప మురళి నాయక్, జటావత్ దీక్షిత మోహన్ నాయక్, జటావత్ నందిని రమేష్ నాయక్ల ఆధ్వర్యంలో నాయకుల, బంధువు, మిత్రుల, కుటుంబ సభ్యుల సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ... జటావత్ సక్రు నాయక్ పరిపూర్ణ నాయకుడని ఏ పరిస్థితుల్లోనైనా తన ధైర్య సాహసాన్ని కోలుకోలేదని ఆయన ఏదైనా నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయానికి దృఢంగా నిలబడ్డారన్నారు. నాయక్ పాలనలో సురక్షితం కోసం ప్రజలు భావించారన్నారు. ఆయన ఆశయాల సేవలను గిరిజన సోదరులు రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేనవత్ భీక్యా నాయక్, పాండునాయక్, నందు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హిరాసింగ్ నాయక్, తులసి రామ్ నాయక్, సభావాత్ సక్రి సోమ్లా నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, సభావట్ శాంతాబాయి మాన్ సింగ్ నాయక్, రూప్ సింగ్ నాయక్, రామావత్ బుజ్జ నాయక్, ఆర్. రాజు, జె. అమర్ సింగ్, మెకానిక్ అంజి, పాండు నాయక్, నందు, లాలూ నాయక్, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సింగ్ బంధువులు స్నేహితులు మిత్రులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి

- **సొంటి రెడ్డి పున్నారెడ్డి**



కుత్బుల్లాపూర్, నవంబర్ 2 (నినాదం న్యూస్) : ఉచిత కంటి వైద్య శిబిరమును స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, అండ్ ఫౌండర్ సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు. శనివారం ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గాజులరామారం డివిజన్ చిత్తారమ్మ దేవి నగర్ శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్లో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు తరలిరావడంతో సమయం సరిపోక చాలామందికి కంటి పరీక్షలు నిర్వహించలేకపోయామని పున్నారెడ్డి పేర్కొన్నారు.మరో 10 రోజుల్లో ఈ వైద్య శిబిరం మళ్లీ నిర్వహిస్తామని అప్పుడు అవసరమైన వారు శిబిరానికి వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఎస్పీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఇకనుండి దశలవారీగా బస్తీలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి హాజరైన వారిలో చూపు మందగించిన వారికి కళ్ళజోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొంటిరెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ మన శరీర అవయవాల్లో అత్యంత ముఖ్యమైనవి కళ్ళు అని, నగరంలో రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యం కారణంగా చిన్న నుండి పెద్దవారి వరకు చాలామందికి కంటి సంబంధిత వ్యాధులు ప్రభలుతున్నాయని పేర్కొన్నారు. పేద మధ్యతరగతి వారిని దృష్టిలో పెట్టుకొని శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి వివరించారు.

## మెస్ ఛార్జీల పెంపుతో గురుకులాల హర్షం



కొల్చారం నవంబర్ 2 (నినాదం న్యూస్ ) : గురుకులాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచడంతో సర్వత్ర హర్షాతిరేఖాలు పెంపొందాయి. మండల కేంద్రమైన కొడిపల్లి లోని గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో ప్రిన్సిపల్ ఫణి కుమార్, వైస్ ప్రిన్సిపల్ భవాని ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులు ఉపాధ్యాయులు బ్యానర్ ప్రదర్శిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రజా పాలన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ 2017 అనంతరం 8 సంవత్సరాల సుదీర్ఘ కాలం తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురుకులాలపై ప్రత్యేక శ్రద్ధతో మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచడం సంతోషంగా ఉందన్నారు. ఈ చార్జీల పెరుగుదల గురుకులాలు సజావుగా కొనసాగటానికి దోహదపడుతుందన్నారు. ఇందుకుగాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, గిరిజన సంక్షేమ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ శరత్, గిరిజన గురుకులాల సెక్రటరీ సీతాలక్ష్మి, లకు విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ భవాని, అధ్యాపకులు మంజుల, రజిత, డాక్టర్ శ్రీనివాస్, ధర్మరాజు, స్రవంతి, రవి, రమేష్, రామకృష్ణ, నరేష్, రహీం తదితరులు పాల్గొన్నారు.

## డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్కు ఘన సన్మానం



**మహేశ్వరం, నవంబర్ 2 (నినాదం న్యూస్) :** హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ దీపావళి సదరన్ సంబరాలు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం హైదరాబాద్ సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ వారు డీసీపీని మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ శాంతిభద్రతల పర్యవేక్షణలో ప్రజలు పోలీసులకు సహకారం అందిం చాన్నారు. నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. పీస్ కమిటీ సభ్యులందరూ సమాజ సేవలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ సౌత్ ఈస్ట్ జోన్ జనరల్ సెక్రెటరీ ఆల్ జోన్స్ కిషన్ శర్మ, సౌత్ ఈస్ట్ జోన్ అధ్యక్షులు ఖాజా ఘజిఉద్దీన్, జాయింట్ సెక్రెటరీ ఆధ్వర్యంలో సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డివిజన్ దినేష్, హంజేత్, శ్రీను, అలీ హయత్ ఖాన్, ఎమ్. ఏ రషీద్, సైదాబాద్ ఏసిపి వెంకన్న నాయక్, సంతోష్ నగర్ ట్రాఫిక్ సిఐ నరసింహ నాయక్, సైదాబాద్ సిఐ రాఘవేందర్,

## నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు

- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




**మెదక్ ప్రతినిధి నవంబర్ 2( నినాదం న్యూస్) :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ పథకం కింద వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర పాఠశాల విద్య సంచాలకులు నరసింహారెడ్డి, రాష్ట్ర వయోజన విద్య సంచాలకులు ఉషారాణి తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉల్లాస్ పథకం కింద అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కార్యక్రమ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ నుండి హాజరై మాట్లాడుతూ నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ సిస్టం కింద మెదక్ జిల్లాలో వయోజనులను అక్షరాసులుగా చేసే లక్ష్యం కాగా, ప్రతి ఐదుగురి వయోజనులకు ఒక వాలంటరీ చొప్పున వాలంటీర్ల ద్వారా వయోజనులను అక్షరాస్యులుగా చేయనున్నట్లు తెలిపారు. దీనికిగాను సంబంధిత శాఖల అధికారులతో జిల్లాస్థాయి కమిటీని ఏర్పాటు చేసి ప్రతి పక్షం రోజులకు ఒకసారి సమీక్షించనున్నట్లు తెలిపారు.ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్య సంరక్షణ, కుటుంబ సంక్షేమం తదితర జీవన నైపుణ్యాలతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం ఉల్లాస్ పథకం లక్ష్యమన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ, జిల్లా సమైక్యలు సుదర్శన్ మూర్తి, సతీష్ కుమార్, వయోజన విద్య అనిల్ కుమార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల పాలిట వరం ముఖ్యమంత్రి సహాయనిధి

- **లక్ష రూపాయల ఎల్వోసీ మంజూరు పత్రాలను అందజేసిన కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్, ఫైల్ నెంబర్ 1 (నినాదం న్యూస్) :** ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిరుపేదలకు గొప్ప వరము లాంటిదని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు. సీఎం సహాయ నిధి పథకమును అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన సూచించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన శ్రీవిద్య అనే మహిళ అనారోగ్యంతో శస్త్ర చికిత్స నిమిత్తం నిమ్స్ ఆస్పత్రిలో చేరడంతో, ఆమె భర్త మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను సంప్రదించి, ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందించేందుకు సహాయం చేయాలని కోరారు. తక్షణమే మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ స్పందించి ఇంఛార్జ్ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లక్ష రూపాయల ఎల్.ఓ.సి ని మంజూరు చేయించారు. మంజూరైన లక్ష రూపాయల ఎల్వోసీ పత్రాలను బాధిత కుటుంబానికి శనివారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సచివాలయ ఆవరణలో అందజేశారు. ఆపద సమయంలో స్పందించి, తక్షణ సహాయం అందించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్, ఉప్పల్ నియోజకవర్గాల కాంగ్రెస్ ఇంచార్జులు వజ్రేష్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్కు పలు ఆహ్వానాలు, వినతులు, శుభాకాంక్షలు





**కుత్బుల్లాపూర్, నవంబర్ 2 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ నియోజకవర్గ పరిధిలో మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేసి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు.

## కుల గణన సన్నాహక సర్వేను విజయవంతం చేయాలి

- **కొలను హనుమంత రెడ్డి**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 2 (నినాదం న్యూస్) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే, కుల గణన సన్నాహక విస్తృత స్థాయి సమావేశం కొంపల్లి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనమండలి చీఫ్ వి పట్నం మహేందర్ రెడ్డి, జెడ్పిటిసి చైర్ పర్సన్ మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ పట్నం సునీత మహేందర్గం రెడ్డి లు ముఖ్య అతిధులుగా హాజరైనారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ కుల గణన సమగ్రహ ఇంటింటి కుటుంబ సర్వే లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. కుల గనన ప్రతి ఇంటికి సర్వే నిర్వహించే అధికారులకు పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కుల గణన సర్వే లో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, మైనంపల్లి హనుమంత రావు, కూన శ్రీశైలం గౌడ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిలు కొలన్ హన్మంత్ రెడ్డి, జంగయ్య యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, బండి రమేష్ ,డాక్టర్ జి. వి. వెన్నెల , డిసిసి అధ్యక్షులు కే. యమ్ ప్రతాప్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు జోష్ణ శివారెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యురాలు భవాని, జిల్లా నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, ఎస్సి, ఎస్టీ సెల్ నాయకులు, మైనారిటీ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, ఐ ఎన్ టి యు సి నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కౌసల్య కాలనీలో ఎస్ఎన్డీపీ నాలా స్లప్ నిర్మాణానికి 40 లక్షల మంజూరు

- **పనులు ప్రారంభించిన కొలను హనుమంతరెడ్డి**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 2 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ కౌసల్య కాలనీ ఎస్ఎన్డిపి నాలా స్లప్ కొరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా 40లక్షల మంజూరు చేయించారు.ఈ సందర్భంగా శనివారం ఎస్ ఎన్ డి పి నాలా స్లప్ పనులు ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పనులు ప్రారంభించారు.అనంతరం కౌసల్య కాలనీ సభ్యులు నియోజకవర్గ ఇంచార్జి హన్మంతరెడ్డి కి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, సత్యనారాయణ , అంజి బాబు, వేణు గోపాల్ రెడ్డి, గంగా , మోహన్ రావు, తదితరులు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లాలో నవంబర్ 4 నుండి వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

- **అధికారులను ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 2 నినాదం న్యూస్:** శనివారం ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన వరి ధాన్య సేకరణ, సిఎంఆర్ పై తీసుకోవలసిన చర్యలపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రిన్సిపల్ సెక్రెటరీ డి.ఎస్.చౌహాన్, ఉన్నత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఖరీఫ్ సీజన్ సంబంధించిన ధాన్యం సేకరణకు రాష్ట్రవ్యాప్తంగా కేంద్రాలు ఏర్పాటు చేసి దొడ్డు, సన్న బియ్యం రకాలను వేరువేరుగా సేకరించాలని అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ నవంబర్ 4వ తేదీ నుండి జిల్లా వ్యాప్తంగా రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రణాళిక బద్ధంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాల కల్పనతో పాటు త్రాగునీరు, టెంట్లు, గోనె సంచులు, టార్పాలిన్ షీట్ లను సమకూర్చుకోవాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ శాతాన్ని గుర్తించే పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని, దొడ్డు, సన్న రకం ధాన్యాన్ని వేరువేరుగా సేకరించి మార్గదర్శకాలకు అనుగుణంగా గుర్తులను సూచించాలని ఆయన తెలిపారు. కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, జిల్లా మేనేజర్ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి, డిప్యూటీ డిఆర్డిఓ సరోజ తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డ్స్ పోలీస్ డిపార్ట్మెంట్ (కుటుంబం)లో భాగమే

- **జిల్లా ఎస్పీరి కె. నారాయణ రెడ్డి**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 2 నినాదం న్యూస్:** జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఈ రోజు జిల్లా హెూం గార్డ్స్ అధికారులతో దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముందుగా హెూంగార్డ్స్ అధికారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హెూంగార్డ్స్ అధికారులు కూడ పోలీస్ కుటుంబం లో భాగమే. ప్రతి ఒక్కరు సమయపాలన పాటిస్తూ,క్రమశిక్షణతో మెలగాలని, తమ పనిచేసే చోట్లలో అంకిత భావం తో పని చేయాలనీ,పోలీస్ డిపార్ట్మెంట్ లో పనిచేసే ప్రతి అధికారి పై స్థాయి నుండి క్రింది స్థాయి వరకు కలసికట్టుగా, సమన్వయం తో కలసి పని చేసినప్పుడే జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ కు మంచి పేరు వస్తుంది.ఎవరు కూడ జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ కు చెడు పేరు వచ్చే విధంగా ప్రవర్తించ వద్దు. హెూంగార్డ్స్ అధికారులు తెలిపిన సమస్యలు తన (జిల్లా ఎస్పీ) పరిధిలో ఉన్న వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరిస్తాం, ఉన్నత అధికారులు, ప్రభుత్వానికి సంబంధించిన విషయాలను కూడ వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి మరియు ప్రభత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది అని హెూంగార్డ్స్ అధికారుల సమస్యల పైన ఎస్పీ సానుకూలంగా స్పందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో హెూంగార్డ్స్ అధికారులు తమ సమస్యలకు సమబంధించిన మెమోరాండంను జిల్లా ఎస్పీ కి అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో %=×% డేవిడ్, జిల్లా హెూంగార్డ్స్ ప్రసిడెంట్ సుధాకర్,తెలంగాణ రాష్ట్ర హెూంగార్డ్స్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ చాంద్ పాషా,జిల్లా లోని హెూంగార్డ్స్ అధికారులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ముళ్ల పొదల్లో మృతదేహం

- **మార్చురీకి పంపిన పోలీసులు**



**కొడంగల్ నినాదం :** బీజాపూర్-హైదరాబాద్ జాతీయ రహదారి 163 పక్కనే ఉన్న ముళ్ళపొదల్లో మృతదేహం లభ్యమైంది.బొంరాస్ పేట్ మండలం లోని తుంకిమెట్లలో జాతీయ రహదారిపై నిర్మించిన కల్వర్టు కింద మృతదేహం ఉన్నట్లు గమనించిన స్థానికుల సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించగా ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో గుర్తుతెలియని మృతదేహంగా భావించిన పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉంచినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహం ఆనవాళ్లను, మృతికి గల కారణాలను తెలుసుకునే పనిలో పోలీసులు విచారణ చేపట్టారు. మృతదేహానికి తలపై బలమైన గాయం రక్తపు మరకలు ఉండడంతో అనుమానాస్పద మృతదేహంగా స్థానికులు భావిస్తున్నారు.

### విద్యార్థి ఉన్నత చదువుకు

## మైనార్టీ నాయకులు ఆర్థిక సాయం

- **మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు అఫ్జల్ షకీల్**



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 2 నినాదం న్యూస్:** వికారాబాద్ మైనార్టీ కాలేజ్ లో చదువుకున్న మునిపల్లి మండలం పెద్ద చెల్మేడ గ్రామానికి చెందిన సంతోష్ ఎంబీబీఎస్ సీట్ సాధించడం జరిగింది కానీ అడ్మిషన్ ఫీజు కట్టడం కష్టంగా మారడంతో దాతల కోసం ఎదురుచూడగా ఇట్టి విషయాన్ని తెలుసుకున్న వికారాబాద్ మైనార్టీ నాయకులు ముందుకు వచ్చి సహాయం చెయ్యడం జరిగింది. ఈసందర్భంగా వికారాబాద్ మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు అఫ్జల్ షకీల్ మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డం కాకూడదనే ఉద్దేశ్యంతో మానవతా దృక్పథంతో మాకు తోచిన సహాయం మేము చెయ్యడం జరిగిందని, విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదివి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. సహాయం అందించిన మైనార్టీ నాయకులకు సంతోష్ కుమార్ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఎంబీబీఎస్ పూర్తి చేసి మీలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని నేను కూడా పేదలకు ఉచితంగా వైద్యం మరియు పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తామని సంతోష్ కుమార్ అన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ మొహమ్మద్ షరీఫ్, మొహమ్మద్ సద్దాం, చాంద్ పాషా మరియు కళాశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గంగుల లక్ష్మీనర్సమ్మకు నివాళులర్పించిన ఎంపీ వద్దిరాజు



**కరీంనగర్, నవంబర్ 2(నినాదం న్యూస్) :** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సోదరులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పలువురు ప్రముఖులతో కలిసి స్వర్గీయ గంగుల లక్ష్మీనర్సమ్మకు ఘనంగా నివాళులర్పించారు. ఎంపీ రవిచంద్ర సమీప బంధువు మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాతృమూర్తి లక్ష్మీనర్సమ్మ గత నెల 22న స్వర్గస్తులు కాగా,ఆమె దశదిన కర్మకాండ శనివారం కరీంనగర్ కేవీఎల్ కన్వెన్షన్ హాలులో జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు,వారి అన్నలు-వదినెలు కిషన్-శశిరేఖ, దేవేందర్-ఇందిర, తమ్ముడు వెంకటేశ్వర్లు-ఉమా మహేశ్వరి, చెల్లెలు-బావ శీలం సత్యనారాయణ -లక్ష్మీ, సమీప బంధువులు సుంకర బాలకిషన్,ఇషంపల్లి వెంకటేశ్వర్లు లక్ష్మీనర్సమ్మ చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు,ఆమె కుమారులు సుధాకర్, వెంకన్న, కమలాకర్, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే,మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్యేలు భండారు లక్ష్మారెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్,పాడి కౌశిక్ రెడ్డి, మాజీ మంత్రులు వీ.శ్రీనివాస్ గౌడ్,రాజేశం గౌడ్, ఆర్టీసీ మాజీ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్,తెలంగాణ రాష్ట్ర కేంద్ర సహకార బ్యాంక్ మాజీ ఛైర్మన్ కొండూరి రవీందర్ రావు, కరీంనగర్ నగర మేయర్ యాదగిరి సునీల్ రావు,మాజీ ఎమ్మెల్యేలు పుట్టా మధుకర్,పెద్ది సుదర్శన్ రెడ్డి,సుంకె రవిశంకర్, వైద్యారోగ్య మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ మాజీ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, పర్యాటక సంస్థ మాజీ ఛైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్,బీసీ కమిషన్ మాజీ సభ్యులు కోతి కిశోర్ గౌడ్,మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్,జెడ్పీ మాజీ ఛైర్ పర్సన్ తుల ఉమ తదితర ప్రముఖులు లక్ష్మీ నర్సమ్మ చిత్రపటానికి పూలుజల్లి నివాళులర్పించారు.ఈ కార్యానికి వివిధ పార్టీలకు చెందిన నాయకులు,గంగుల బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్దసంఖ్యలో హాజరై స్వర్గీయ లక్ష్మీనర్సమ్మ చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.అదేవిధంగా ఎంపీ రవిచంద్ర సన్నిహితులు, అనుచరులు మరికల్ పోత సుధీర్ కుమార్,ఆకుల రజిత్,తేళ్ల మురళీధర్,భేతి శ్రీధర్,బీఆర్ఎస్ నాయకులు చల్లా హరిశంకర్, జెన్నాయికోడే జగన్మోహన్, అలగల నరేందర్, తుంగపాటి మధు,బొమ్మరాతి వేణు,జెన్నాయికోడే చంద్రశేఖర్, ప్రవీణ్ రెడ్డి, నోసా నవీన్ తదితరులు లక్ష్మీనర్సమ్మకు నివాళులర్పించారు.

## ఘనంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు

- రక్తదానం చేసిన చిన్నాల శ్రీకాంత్ యాదవ్




**జమ్మికుంట, నవంబర్ 2 (నినాదం న్యూస్) :** ఎమ్మెల్సీ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలను హుజురాబాద్ పట్టణంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. బల్మూరి జన్మదినం సందర్భంగా ఆయన అభిమానులు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు చిన్నాల శ్రీకాంత్ యాదవ్ తన మిత్ర బృందంతో కలిసి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ, నిరుద్యోగుల సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటాలు చేస్తూ అప్పటి ప్రభుత్వాన్ని నిలదీసిన ఉద్యమకారుడు డాక్టర్ బల్మూరి వెంకట్ అని కొనియాడారు. విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాలపై ఎన్నో పోరాటాలు చేసి విద్యార్థుల పక్షాన నిలబడి వారికి న్యాయం చేసిన గొప్ప నాయకుడు వెంకట్ అని అన్నారు. వెంకట్ చేసిన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం శుభసూచకం అని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో వెంకట్ మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని ఆయన ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా దేవుడిని ప్రార్థిస్తున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సందీప్ సుమన్ సింగిరెడ్డి రంజిత్ అన్వేష్ అజయ్ బాబర్ తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అనాధాశ్రమానికి గ్యాస్‌స్టవ్ వితరణ




**జమ్మికుంట, నవంబర్ 2 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి లో గల స్పందన అనాధ ఆశ్రమానికి శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో గ్యాస్ స్టవ్ ను వితరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ గన్ను సతీష్ మాట్లాడుతూ, ఎంతోమంది అనాధ పిల్లలకు ఆశ్రయం కల్పించి వారి బాగోగులు చూసుకుంటున్న స్పందన అనాధాశ్రమంలో ఉన్నటువంటి గ్యాస్ స్టవ్ రిపేర్ కు వచ్చి పనిచేయకపోవడంతో వారు సత్యసాయి సేవా సమితి ట్రస్టు సంప్రదించగా స్పందించిన సమితి సభ్యులు ఆశ్రమానికి గ్యాస్ స్టవ్ ను అందించడం జరిగిందని ఆయన తెలిపారు. శ్రీ సత్య సాయి బాబా ఆశీస్సులతో స్పందన అనాధశ్రమంలోని పిల్లలందరూ కూడా మంచి భవిష్యత్తు ఉంది ఆ స్వామివారి కృపతో ఉన్నత స్థితికి చేరుకోవాలని వారు కోరుకున్నారు.

## లక్ష రూపాయల ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే



**జగిత్యాల, నవంబర్02 (నినాదం న్యూస్) :** జగిత్యాల టి ఆర్ నగర్ 47వ వార్డుకీ చెందిన చిట్యాల మురళీ తుంటి ఎముక సంబంధిత సమస్యతో భాదపడుతుండగా వారి ఆరోగ్య పరిస్థితిని,ఆర్థిక స్థితిని కౌన్సిలర్ చాంద్ పాషా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా నిమ్స్ లో శస్త్ర చికిత్స నిమిత్తం 1 లక్ష రూపాయల ఎల్ ఓ సి మంజూరైంది. దీనితో లబ్ధిదారుడు మురళీ కి సంజయ్ కుమార్ అందచేశారు. సాయం రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే కు మురళీ వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చాంద్ పాషా తదితరులు ఉన్నారు.

## కూడళ్ళ నిర్వహణను పరిశీలించిన సుడా ఛైర్మన్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, నవంబర్ 2(నినాదం న్యూస్) :** కూడళ్ళలో లైటింగ్ గాని ఫౌంటైన్ లు గాని ఎందుకు పని చేస్తలేవు అని కాంట్రాక్టర్ అధికారులతో కలిసి సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఇందిరా చౌక్ వద్ద పరిశీలించారు. నిర్వహణ బాధ్యత రెండు సంవత్సరాలు కాంట్రాక్టర్ దే అయినప్పటికీ ఎందుకు ఏవీ పని చేస్తలేవనీ నరేందర్ రెడ్డి కాంట్రాక్టర్ ను అడిగారు. ఇంకా బిల్లు రావలసింది ఉంది అని కాంట్రాక్టర్ పేర్కొనగా అవసరమైన మేరకు అధికారులు పరిశీలిస్తారు కానీ ముందు వెంటనే అన్ని మరమ్మతులు చేపించాలని సుడా ఛైర్మన్ పేర్కొన్నారు. వారంలోగా మరమ్మతులు చేపించి పని చేసే విధంగా చేస్తానని కాంట్రాక్టర్ హామీ ఇచ్చారు.ఈఈ యాదగిరి,శ్రవణ్ నాయక్, డివిజన్ అధ్యక్షుడు పెద్దిగారి తిరుపతి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కీర్తి కుమార్,మాసూం ఖాన్,అస్తపురం రమేష్, మారుతి రావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌ని సన్మానించిన మైనారిటీ నాయకులు

- జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ శుక్రొద్దీన్



**జమ్మికుంట, నవంబర్ 2 (నినాదం న్యూస్) :** ఇటీవల నూతనంగా నియామకమైన కరీంనగర్ జిల్లా గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్గా నియామకమైన సత్తు మల్లేశంను జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ శుక్రుద్దీన్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైశాల మాజీ సర్పంచ్ గాదె శంకర్, చొప్పదండి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జక్కుల బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొమ్మట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థి



**కరీంనగర్, నవంబర్ 2(నినాదం న్యూస్) :** ఈ నెల 3 నుండి 5వ తేదీ వరకు తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో కొత్తగూడెం లో జరగనున్న 68 వ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్ 17 బాలుర టీ టీ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 10 వ తరగతి విద్యార్థి యస్.జైదీప్ ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ తెలిపారు. ఇటీవల జగిత్యాల జిల్లా లో జరిగిన జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జైదీప్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల ఛైర్మన్ డా ఈ ప్రసాదరావు డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వియుయం.ప్రసాద్, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్స్ రమణ, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము, వ్యాయామ ఉపాధ్యాయులు యం.సాగర్, జి.మహేష్ లు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఎమ్మెల్సీ బల్మూరి జన్మదిన వేడుకలు

- శివాలయంలో అన్నదానం చేసిన కాంగ్రెస్ నేతలు



**జమ్మికుంట, నవంబర్ 2 (నినాదం న్యూస్) :** ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న అద్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం, ఎన్ ఎస్ యు ఐ%ఱ% జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి ఇమ్రాన్ అద్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి బాణాసంచా పెద్ద ఎత్తున పేల్చి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువ నాయకుడు డాక్టర్ బల్మూరి వెంకట్ గత పది సంవత్సరాలుగా విద్యార్థి నాయకుడుగా ఎన్నో ఉద్యమాలు విద్యార్థుల సమస్యలను పరిష్కరించారని నిరుద్యోగుల తరుపున పోరాటాలు చేసినారని,గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసిన నాయకుడని గత ప్రభుత్వం బల్మూర్ వెంకట్ పై సుమారు ఎనభై కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టినా అదరక బెదరక అప్పటి ప్రభుత్వాన్నీ నిలదీశాడని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత బల్మూర్ వెంకట్ చేసిన సేవలను అదిష్టానం గుర్తించి అతనికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని కాంగ్రెస్ పార్టీ లో కష్ట పడ్డవారికి పదవులు వస్తాయి అనటానికి బల్మూర్ వెంకట్ నిదర్శనం అని ఆయన అన్నారు. అతనికి బాధ్యతలు పెరిగాయని అన్నీ వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటున్నాడని బల్మూర్ వెంకట్ ఇంక ఉన్నత పదవులు చెపట్టాలని కోరుకుంటూ ఆయురారోగ్యాలతో ఉండాలని, ఇలాంటి జన్మదిన కార్యక్రమాలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో సినియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు %ఎం%. సలీం,చిన్నింటి నాగేంద్ర,ఎగ్గని శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్,పోతుల శ్రీనివాస్,చిలివేరి రాజమౌళి,ఉప్పుల సాంబశివరెడ్డ ,చంచెల శ్రీనివాస్,గొట్టె ప్రభుదాస్, గుర్రపు ప్రవీణ్,కుతాడి రాజయ్య,గుల్లి మొగిలి,గడ్డం రమేష్,పనికెల శ్రీకాంత్, జియా ఉల్ అలి,అకినపెల్లి మహేందర్, తదితరులు పెద్ద ఎత్తున యూత్ కాంగ్రెస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నా.. ఒక్క అవకాశం ఇవ్వండి

- 2లక్షల ఉద్యోగాల కల్పన, నిరుద్యోగ భృతి
- యువ న్యాయ వాదులకు కనీస ఆర్థిక సాయం
- జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, కుటుంబ ఆరోగ్య కార్డు వైద్యంలో 50శాతం రాయితీ
- ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ పునరుద్ధరణకు కృషి
- ఎమ్మెల్సీ ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేసిన
- ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల అభ్యర్థి డా.బిఎన్ రావు



**కరీంనగర్, నవంబర్2 (నినాదం న్యూస్) :** మన దేశంలో ఎన్నో సహజ వనరులు ఉన్నాయి.సారవంతమైన భూమి, పుష్కలంగా నీరు, ఖనిజ సంపద. అలాగే కావల్సినంత చదువుకున్న యువత, వృత్తి నైపుణ్యం కలిగిన ప్రొఫెషనల్స్ ఉన్నారని డా బిఎన్ రావు ఎంఎల్ సి అభ్యర్థి అన్నారు. ఓ ప్రైవేట్ హోటల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో తన ఎన్నికల మ్యానిపేస్టో ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బిఎన్ మాట్లాడుతూ,మనవ వనరులూ. ఇదే దేశ సంపద. వున్నా ఇంకా బీద తనం, నిరుద్యోగం ఆర్థిక అసమానత లు ఉన్నాయి. దేనికి కారణం అవినీతి రాజకీయ వ్యవస్థ. దీన్ని ప్రక్షాళన చేయాలి అంటే మేదావులు విద్యావంతులు ప్రొఫెషనల్స్ రాజకీయంలో కి రావాలి అన్నారు. అందుకనే నేను నిర్ణయించుకుని రాజకీయములో వస్తున్నాను. నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలంటే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పాల్గొని ఎంఎల్ సి గా ఎన్నిక కావాలి. కౌన్సిల్ లో ఒక ప్రశ్నించే గొంతు అవుతాను. నిరుద్యోగ నిర్మూలన లక్ష్యంగా పని చేస్తాను. అభివృద్ధి జరుగుతే ఉద్యోగ కల్పన జరుగుతుంది. బడ్జెట్లో అధిక నిధులు విద్య వైద్యం వ్యవసాయం మౌలిక వసతులకు కేటాయిస్తే అభివృద్ధి ఉద్యోగ కల్పన జరుగుతుంది. విద్యా విధానం లో మౌలిక మార్పులు, ఉద్యోగ అవసరాలకి సరిపోయే సాంకేతిక పరిజ్ఞానాన్ని నైపుణ్యాన్ని విద్యార్థులకు అందించాలి. నాణ్యమైన విద్య వైద్యం సామాన్య ప్రజలకు అందించే ప్రయత్నం జరగాలన్నారు. ఇవన్నీ జరగాలంటే నా లాంటి వానికి పట్ట బద్రులు ఏమ్మెల్సీ గా ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు కిషన్, జిల్లా అధ్యక్షులు నరేష్, సీనియర్ పిజీసియాన్ విజయమోహన్ రెడ్డి, న్యాయవాది విక్రమ్ రెడ్డి, రిటైడ్ ఉద్యోగి కేశవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బల్మూరి జన్మదినం సందర్భంగా మహా అన్నదానం

- నేటి యువతకు ఆదర్శం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్
- కాంగ్రెస్ ఓబీసీ నేత తంగెళ్ల కృష్ణమోహన్





**జమ్మికుంట, నవంబర్ 2 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలో శనివారం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలను ఓబీసీ నేత తంగేళ్ల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పద్మశాలి వాడలో గల శివాజీ విగ్రహం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ, విద్యార్థి సంఘం నాయకుడిగా పనిచేస్తూ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ అప్పటి ప్రభుత్వాన్ని నిలదీసి విద్యార్థుల సంక్షేమ కోసం పని చేసిన యువ నాయకుడు బల్మూరి వెంకట్ అని ఆయన అన్నారు. ఎక్కడ సమస్య ఉన్న అక్కడ తాను ఉండి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడంలో బల్మూరి వెంకట్ కు సాటి ఎవరూ లేరని ఆయన అన్నారు. రాష్ట్రంలో పది సంవత్సరాలు టిఆర్ఎస్ పాలనలో జరిగినా అన్యాయాలను ఎండగట్టి ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభం తేవడానికి తన వంతు ప్రయత్నం చేసిన యువ నాయకుడు వెంకట్ అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుంది అనడానికి నిదర్శనం ఎమ్మెల్సీ బల్మూరి అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు మంచి భవిష్యత్తు ఉంటుందని పార్టీని నమ్ముకున్న వారికి మంచి రోజులు వస్తాయని ఆయన తెలిపారు. అనంతరం జమ్మికుంట మాజీ జెడ్పిటిసి అరుకాల వీరేశలింగం సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ, బల్మూరి వెంకట్ కు మంచి భవిష్యత్తు ఉందని రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటారని పార్టీలో సముచిత స్థానం కల్పించిన అధిష్టానానికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ నాయకులు తంగేళ్ల కృష్ణమోహన్ మాజీ జెడ్పిటిసి అరకాల వీరేశలింగం కొండరాజు ఉడత రమేష్ సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేటు ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా

- భవిష్యత్ తరాలు తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు రూ.10 లక్షల భీమా కల్పిస్తా
- ఇండిపెండెంట్‌గా పోటీలో ఉన్నా..
- అన్ని రాజకీయ పార్టీల నుంచి మద్దతు ఉన్నది
- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు




**కరీంనగర్, నవంబర్ 2(నినాదం న్యూస్) :** ప్రమాదంలో మరణించిన రైతుకు రూ 5 లక్షల బీమా, ఏడు లక్షల బీమా ఇస్తున్న ప్రభుత్వం భావితరాలను తీర్చిదిద్దే ప్రైవేటు ఉపాధ్యాయులకు మాత్రం ఏమి చేయడం లేదని, తాను ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థల ఉపాధ్యాయ అధ్యాపకులకు రూ 10 లక్షల బీమా కల్పిస్తానాని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు తెలిపారు. తన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తూ ఉట్నూర్ డివిజన్లోని పలు మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాల్లో మాట్లాడుతూ, ట్రస్మా సంఘము తనను ఏకగ్రీవంగా బలపరిచి ఆదిలాబాద్ నిజాంబాద్ మెదక్ కరీంనగర్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మీ ముందుకు తెచ్చారని తెలిపారు. తాను ఏ పార్టీకి చెందిన వ్యక్తిని కాదని, అయినప్పటికీ తనకు అన్ని రాజకీయ పార్టీల మద్దతు ఉందని తెలిపారు. పట్టభద్రులంతా నవంబర్ ఆరవ తేదీలోగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. 22 సంవత్సరాలుగా ట్రస్మా ఫౌండర్ సభ్యుడిగా అధ్యక్షుడిగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు వచ్చిన పరిష్కరించడంలో ముందున్న ఈ ఎమ్మెల్సీ నియోజకవర్గం పరిధిలోని ఉమ్మడి 4 జిల్లాలు 13 జిల్లలు గా ఏర్పడ్డయని తెలిపారు. రాష్ట్ర ట్రస్మా మాజీ అధ్యక్షులు గా రాష్ట్రం అంతట 600 మండలాలు తిరిగి సమస్య పైన అవగాహన కలిగిన వ్యక్తి గా, వాటిని పరిష్కరించిన తనకు ఉందని చెప్పారు. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు కరోనా సమయంలో నెలకు 25 కిలోల సన్నబియ్యం, రూ. 2వేలు అప్పుడున్న కేసీఆర్ ప్రభుత్వ పెద్దలను ఒప్పించి రాష్ట్రంలోని 2,25,100 మంది ప్రైవేటు ఉపాధ్యాయులకు అందించేలా కృషి చేశానని వివరించారు. ఈ కార్యక్రమం లో ట్రస్మా ఉట్నూర్ డివిజన్ ప్రెసిడెంట్ గొర్రెల నాగన్న , ప్రధాన కార్యదర్శి ఎండీ షబ్బీర్, కోశాధికారి టి. రాము , ట్రస్మా రాష్ట్ర సభ్యులు బి. రాజేశ్వర్, రంగినేని పవన్ రావు, ట్రాస్మా జిల్లా అధ్యక్షులు వి ఆదినాథ్ సెక్రటరీ, దేవేంద్ర పతస్కర్ ట్రెజరర్ , స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పురుషోత్తం రెడ్డి, కొత్త సతీష్ రెడ్డి ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ ఛైర్మన్ అంజిత్ రావు, ట్రస్మా సభ్యులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో గ్యార్మీ షరీఫ్( జెండా) పండుగ వేడుకలు



**జమ్మికుంట, నవంబర్2 (నినాదం న్యూస్) :** ముస్లింల అతి పవిత్రమైన మాసం రబ్బి ఉల్ సానిలో ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకునే పండుగలలో గ్యారిమి షరీఫ్ కు ప్రత్యేక స్థానం ఉంది. క్రీశ 1078( 1రంజాన్ 471 హీజ్రి) సంవత్సరంలో ఇరాక్ దేశంలోని జిలాన్ గ్రామంలో హజ్రత్ అబుసాలెహ్ ముసా సయ్యదా అబుల్ ఖైర్ ఫాతిమా దంపతులకు హజ్రత్ గౌసే ఆజమ్ షేక్ అబ్దుల్ ఖాదర్ జిలాని రహ్మతుల్లా అలై అనే కుమారుడు జన్మించాడు. చిన్న తనంలోనే తండ్రి పోగొట్టుకున్న హజ్రత్ గౌసే ఆజమ్ తల్లి సంరక్షణలో పెరిగి అల్లాహ్ సందేశాలు, ఖురాన్ బోధనలను తల్లి వద్దే నేర్చుకున్నారు. 18 సం"ల వయసులో ఆధ్యాత్మిక చదువు కోసం ఆ రోజుల్లో చదువుల నిలయంగా పిలువబడే బాగ్దాద్ నగరానికి చేరుకొని బాగ్దాద్ లో విద్యను అభ్యసిస్తూ అల్లాహ్ సందేశాలను ఇస్లాం బోధనలు ఖురాన్ లోని సూక్తులను ప్రజలకు తెలియజేస్తూ తాను నేర్చుకున్న విద్యబుద్ధులను ఇతరులకు బోధిస్తు అల్లాహ్ వద్ద లిమహబుబె సుభానిలిగా పిలువబడ్డారు. ఆయన జీవితకాలంలో ప్రదర్శించిన మహిమలు బాధితుల పట్ల చూపిన కరుణ దయ వల్ల ఎందరో సుఖజీవనం గడపగలిగారు. హజ్రత్ గౌసే ఆజమ్ షేక్ అబ్దుల్ ఖాదర్ జిలాని క్రీఎశఎ 1167(11 రబ్బి ఉల్ సాని561 హీజ్రీ)లో భగవంతుడిలో లీనమైనారు. ఆయన స్మారకార్థం ప్రతి సంవత్సరం ముస్లింలు జరుపుకునే **పండుగే గ్యారీమీ షరీఫ్..**

గ్యారీమీ షరీఫ్ వేడుకలు సందర్భంగా జమ్మికుంట పట్టణంలో శనివారం రోజున సాయంత్రం ఫాతేహఖ్వాని కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జెండా ఊరేగింపు చేసి హజ్రత్ గౌసే ఆజమ్ దస్తగిర్ రహ్మతుల్లాహ్ అలై జెండా గద్దె వరకు ముస్లిం యువకులు భక్తి శ్రద్ధలతో అల్లాహ్ కీర్తనలతో పాత వ్యవసాయ మార్కెట్ వెనకాల ఉన్న జెండా గద్దె వద్ద ప్రతిష్ఠించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ముస్లింల మత గురువు మౌలానా మొహమ్మద్ జహీరుల్ ఖాద్రి , మౌలానా నసీర్ ఖురేషి ధార్మిక తేజోమయ ఉపన్యాసం చేసినారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి యూత్ కమిటీ పాటు ముస్లిం యువకులు పాల్గొన్నారు.

## ప్రతి పారిశుధ్య కార్మికుడు నా కుటుంబ సభ్యుడే

- ఇన్సూరెన్స్ తప్పకుండా చేసుకోవాలి
- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్





**జమ్మికుంట, నవంబర్ 2 (నినాదం న్యూస్) :** ప్రతి ఒక్క పారిశుధ్య కార్మికుడు నా కుటుంబ సభ్యుడు, సభ్యురాలే అని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ అన్నారు. శనివారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు ఇన్సూరెన్స్ స్కీమ్స్ పై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు మనం చేస్తున్న పనికి నామోషీగా ఫీల్ కావద్దని, ప్రతి పారిశుధ్య కార్మికుడు జమ్మికుంట పట్టణానికి కుటుంబ పెద్ద అని ఆయన అన్నారు. మీరు బాగుంటేనే మున్సిపాలిటీ బాగుంటుందన్నారు. మున్సిపాలిటీల్లో తగిన వాహనాలు లేవని అవి తొందర్లోనే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి నెల విధిగా ఐదోవ తేది లోపే జీతాలు వస్తున్నాయన్నారు. ప్రతి కార్మికుడు తన కుటుంబ సభ్యుడేనని ఆయన అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఒక పారిశుధ్య కార్మికుడు మరణిస్తే ఆయన కుటుంబానికి ఇన్స్యూరెన్స్ ఏం లేకపోవడం వల్ల ఏమి లాభం జరగలేదు. అదే ఇన్స్యూరెన్స్ చేసుకుంటే ఈ రోజు ఆ కుటుంబానికి 2లక్షల రూపాయలు ఇన్స్యూరెన్స్ వచ్చేదన్నారు. కావున ప్రతి కార్మికుడు ఇన్స్యూరెన్స్ విధిగా చేసుకోవాలి. మనం చనిపోయిన మన కుటుంబానికి అండగా ఉండేందుకు ఈ ఇన్స్యూరెన్స్ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ యూనిసెఫ్ సభ్యుడు ఫణీంద్ర కుమార్, జిల్లా ప్రాజెక్టు కో ఆర్డినేటర్ కిషన్ స్వామి, కో ఆర్డినేటర్ రవీందర్, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ మహేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, మాతంగి నరేష్, జవాన్లు, మున్సిపల్ కార్మికులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పోయిన పాస్ పోర్ట్ దొరికితే ఇవ్వండి

**మల్లాపూర్, నవంబర్ 02 (నినాదం న్యూస్) :** మల్లాపూర్ మండలంలోని రాఘవపేట్ గ్రామానికి చెందిన చిట్యాల నవీన్ 36 సం, ఆగస్టు 20 రోజున మెట్ పల్లి నుండి స్వగ్రామానికి వస్తుండగా మార్గం మధ్యలో బ్యాగ్ పడిపోయింది అందులో పాస్ పోర్ట్ (నం: %వా%6479825) ఇతర విలువైన పత్రాలు ఉన్నాయని ఎవరికైనా దొరికినచో 9640834353 నంబర్ కి తెలుపగలరని కోరారు. దొరికిన పాస్ పోర్ట్ ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

## నిమ్మరసం ఎక్కువగా తీసుకుంటున్నారా..?

### అయితే డేంజర్‌లో పడుతున్నట్లే



నిమ్మకాయలో అనేక పోషకాలు, ఔషధ గుణాలు దాగున్నాయి. పుల్లటి రుచితో ఉండే ఈ నిమ్మకాయ రసాన్ని తీసుకోవడం ఆరోగ్యానికి చాలా మంచిది. అందుకే.. నిమ్మకాయను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి..దీనిని తీసుకోవడం వల్ల చాలా ప్రయోజనాలు చేకూరుతాయి.. విటమిన్ సీ తోపాటు.. అనే పోషకాలున్న నిమ్మకాయను సూపర్ ఫుడ్ అని కూడా పిలుస్తారు. విటమిన్ సి అవసరాలను తీర్చడానికి నిమ్మకాయను ఉపయోగిస్తారు.. ఇది రోగనిరోధక శక్తిని పెంచే పోషకం.. దీంతో మీరు జలుబు, దగ్గు, ఫ్లూ, జ్వరం వంటి వైరల్ వ్యాధులను నివారించవచ్చు. అయితే.. నిమ్మకాయ తీసుకోవడం చాలామంచిదే, కానీ మీరు నిమ్మకాయను పరిమితికి మించి తీసుకుంటే శరీరానికి మేలు బదులు చెడు జరుగుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందువల్ల, నిమ్మకాయ ప్రతికూల ప్రభావాలేంటో తెలుసుకోవడం ఉత్తమం.. నిమ్మకాయ లేదా నిమ్మ రసాన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల కలిగే నష్టాలు ఏంటో తెలుసుకోండి.

**దంత సమస్యలు:** నిమ్మకాయను ఎక్కువగా తీసుకోవడం వల్ల దంత సమస్యలు వస్తాయి. నిమ్మకాయ ఆమ్ల స్వభావం దంతాల ఎనామెల్ దెబ్బతినడం, సున్నితత్వం పెరగడం వంటి దంత నష్టాన్ని కలిగిస్తుంది.

కడుపు సంబంధిత సమస్యలు: నిమ్మరసం జీర్ణక్రియకు ఉత్తమమైనదిగా పరిగణించినప్పటికీ.. మీరు నిమ్మకాయను ఎక్కువగా తీసుకుంటే గ్యాస్, ఉబ్బరం, ఆమ్లత్వం వంటి కడుపు సంబంధిత సమస్యలు పెరుగుతాయి.

**చర్మ సమస్యలు:** నిమ్మకాయను ఎక్కువగా తీసుకోవడం వల్ల చర్మం మొద్దుబారడంతోపాటు పొడిబారుతుంది.. ఇది చర్మాన్ని అసౌకర్యానికి గురి చేస్తుంది. ఇది సూర్యకాంతి, రేడియేషన్‌ను తట్టుకోగల చర్మం సామర్థ్యాన్ని తగ్గిస్తుంది.

**బరువు పెరిగే ప్రమాదం:** నిమ్మకాయను పరిమిత పరిమాణంలో తీసుకుంటే.. అది బరువును తగ్గిస్తుంది. కానీ ఎక్కువ నిమ్మకాయను తీసుకోవడం వల్ల ఎక్కువ ఆహారం తినాలనే కోరిక పెరుగుతుంది. మీరు ఎక్కువ ఆహారం తీసుకుంటే, మీ బరువు క్రమంగా పెరుగుతుంది.

**నొప్పి, వాపు:** నిమ్మకాయను అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో అదనపు విటమిన్ సి ఏర్పడుతుంది. ఇది కీళ్లలో నొప్పి-వాపును పెంచుతుంది. కాబట్టి, నిమ్మకాయను పరిమితుల్లో మాత్రమే తీసుకోవాలి.

## బెల్లీ ఫ్యాట్‌ని తగ్గించే హెల్తీ డ్రింక్స్







**గ్రీన్ టీ :** గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి.ఇవి బరువు తగ్గించడంలో సహాయపడతాయి. మీరు రోజుకు రెండు నుండి మూడు కప్పుల గ్రీన్ టీ తాగవచ్చు. బరువు తగ్గాలని అనుకునే వారికి ఈ డ్రింక్ చాలా బాగా ఉపయోగపడుతుంది.

**పుదీనా నీరు:** పుదీనా జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు కడుపులోని గ్యాస్‌ను తగ్గించడంలో సహాయపడు తుంది. కొన్ని పుదీనా ఆకులను నీటిలో వేసి మరిగించి వడపోసి త్రాగవచ్చు. ఇలా తరుచుగా త్రాగడం వల్ల కొద్ది రోజుల్లోనే మీ బరువు తగ్గుతుంది.

**ఫ్రూట్ జ్యూస్:** పండ్ల రసాలతోనూ బెల్లీ ఫ్యాట్‌ను కరిగించుకోవచ్చునని నిపు ణులు చెబుతున్నారు. అందులో నారిం జ, ద్రాక్ష, ఆపిల్ వంటి పండ్ల రసాల లో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఈ జ్యూస్‌లు మీ శరీరాన్ని పోషించి, బరువు తగ్గడంలో సహాయ పడతాయి.

**వెజిటెబుల్ జ్యూస్:** కొన్ని రకాల కూరగాయ జ్యూస్‌లు కూడా మీ బరువు అదుపు చేయటంలో మేలు చేస్తాయి. ముఖ్యంగా క్యారెట్, దుంపలు, దోసకాయలు వంటి కూరగాయల రసాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మీ కడుపు ఎక్కువసేపు నిండుగా ఉన్న భావనను కలిగిస్తుంది.

**పెరుగు:** పెరుగులో ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. అంతే కాకుండా బరువు తగ్గించడంలో సహాయపడతాయి. మీరు పండ్లు లేదా గింజలు కలిపి కూడా పెరుగు తీసుకోవచ్చు. ఇంకా చెప్పాలంటే, పెరుగు కంటే మజ్జిగ చేసి తాగటం వల్ల మరింత ప్రయోజనం అంటున్నారు.

## తలనొప్పి వేదిస్తుందా?

### ఈ చిట్కాలతో తలనొప్పి మాయం



పదే పదే వర్షంలో తడవడం, ఎక్కువసేపు ఒకే చోట కూర్చుని పని చేయడం వల్ల పలు రకాల ఆరోగ్య సమస్యలు ఎదురవుతుంటాయి. వాటిల్లో తలనొప్పి ఒకటి. ఇది చాలా బాధాకరమైన.ఉన్నట్లుండి తలంతా పట్టేసినట్లు అవుతుంది. ఈ సమస్య నుంచి ఉపశమనం పొందాలంటే ఈ కింది హోమ్ రెమెడీలు ట్రై చేయండి..పుదీనా ఆకుల రసం తలనొప్పికి మంచి మందు. సిరప్ లేదా ఏదైనా శీతల పానీయాలలో పుదీనా ఆకులను మిక్స్ చేసి తాగినట్లయితే తలనొప్పి ఇట్టే తగ్గుతుది. ఈ పానీయం అద్భుతంగా పని చేస్తుంది. ఈ షర్బత్ తాగిన తర్వాత కాసేపు నిద్రపోతే ఇంకా మంచిది.తులసి మూలికల లక్షణాల గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. తలనొప్పిని నయం చేయడంలో ఈ మొక్క చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. తులసి ఆకులను నీటిలో వేసి బాగా మరిగించాలి.కాస్త చల్లారిన తర్వాత ఆకులను తొలగించి, గోరు వెచ్చగా తాగితే తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. తులసి ఆకుల సువాసన పీల్చడం వల్ల కూడా మేలు జరుగుతుంది. ఇది తలనొప్పిని తగ్గిస్తుంది.లావెండర్ నూనెను చర్మ సంరక్షణలో, పెర్ఫ్యూమరీలో కూడా ఉపయోగిస్తారు. కానీ మీకు తెలుసా, ఈ నూనె తలనొప్పిని నయం చేయడానికి కూడా సహాయపడుతుంది. రెండు చుక్కల లావెండర్ ఆయిల్ ను నుదుటికి రెండు వైపులా రాసి బాగా మసాజ్ చేయాలి. ఇలా చేస్తే మైగ్రేన్ నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు.

## రాత్రి పడుకునే ముందు దీనిని బెల్లంతో కలిపి తీసుకుంటే ఎన్ని లాభాలో తెలుసా?



చాలా మందికి భోజనం తర్వాత స్వీట్లు తినడం అలవాటు. అలాంటప్పుడు శరీరానికి మేలు చేసే బెల్లం తింటే ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి. బెల్లంలో క్యాల్షియం, ఫాస్పరస్, మెగ్నీషియం, పొటాషియం, ఐరన్, జింక్, కాపర్, ఫోలిక్ యాసిడ్, బి కాంప్లెక్స్, విటమిన్లు, విటమిన్ బి-6 వంటి అనేక గుణాలు ఉన్నాయి.

బెల్లం, సోపు కలిపి తింటే ఎన్నో లాభాలు. సోపులో విటమిన్ సి, కాల్షియం, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు, ఎస్ట్రాగోల్, ఫెంచోన్, అనెథోల్ ఉన్నాయి. అందుకే బెల్లం, మెంతులు కలిపి తింటే జీర్ణ సమస్య పరిష్కారమవుతుంది.భోజనం తర్వాత బెల్లం, సోపు కలిపి తీసుకుంటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఇది అపానవాయువు సమస్య నుండి బయటపడటానికి సహాయపడుతుంది. ఇలా చేయడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.బెల్లం-సోంపు తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం లభిస్తుంది. ఇందులోని గుణాలు కీళ్ల నొప్పుల సమస్య నుంచి ఉపశమనం కలిగిస్తాయి. అలాగే బహిష్టు సమయంలో స్త్రీలకు కడుపు నొప్పి తక్కువగా ఉంటుంది.బెల్లం, సోపు యథావిధిగా తీసుకోవచ్చు. అలా చేయకూడదనుకుంటే మీరు దానిని పొడిగా చేసుకోవచ్చు. తర్వాత మధ్యాహ్నం లేదా రాత్రి భోజనంలో బెల్లం కలిపి తినవచ్చు. (

## రోజుకు రెండు యాలకులు తింటే బోలెడు లాభాలు..

### -బీపీ, షుగర్ రమ్మన్నారావట!

ఏలకులు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు, టెర్పెనెస్, ఫ్లేవనాయిడ్స్ వంటి యాంటీ ఇన్ఫ్లమేటరీ కాంపౌండ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో వాపు, ఆక్సీకరణ ఒత్తిడితో పోరాడుతాయి.అందువల్ల, వీటిని తీసుకుంటే మొత్తం ఆరోగ్యానికి దోహదపడతాయని నిపుణులు అంటున్నారు. కాబట్టి రోజూ రెండు ఏలకులు తినాలని చెబుతున్నారు నిపుణులు. ఇలా చేయడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు పొందవచ్చట. ఏలకులు జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడానికి సహాయప డుతుంది. శాకాహారం లేదా మాంసాహారంలో ఏలకులను తీసుకుంటే జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఇది ఎసిడిటీ, గ్యాస్, ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. ఏలకులలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలో రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఏలకులు నమలడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. ఏలకులు మనస్సు, శరీరాన్ని సంతోషంగా ఉంచుతాయి.

# మార్కెట్

## ఒక్క గంటలో రూ.12, 295 కోట్లు రాబట్టి రికార్డ్ సృష్టించిన గౌతమ్ అదానీ!



దీపావళి ముహూర్తపు స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ గౌతమ్ అదానీకి చాలా లాభదాయకంగా ఉంది. అదానీ గ్రూప్‌నకు చెందిన 10 కంపెనీల్లో 9 కంపెనీల షేర్లలో పెరుగుదల కనిపించింది.ఇందులో అదానీ గ్రీన్ ఎనర్జీ మార్కెట్ క్యాప్ అత్యధికంగా పెరిగింది. 9 కంపెనీల మార్కెట్ క్యాప్ గురించి చూస్తే.. మొత్తం రూ.12,295 కోట్ల పెరుగుదల కనిపించింది. అదే సమయంలో అదానీ విల్మార్ మార్కెట్ క్యాప్ నష్టాలను చవిచూసింది. గౌతమ్ అదానీ గ్రూప్‌కి చెందిన ఏ కంపెనీ ఎంత లాభపడిందో, ఎవరు ఎంత నష్టపోయారో తెలుసు కుందాం. అదానీ ఎంటర్‌ప్రైజెస్ మార్కెట్ క్యాప్ రూ.201.99 కోట్లు లాభపడింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.3,40,096.66 కోట్ల నుంచి రూ.3,40,298.65 కోట్లకు పెరిగింది.అదానీ పోర్ట్, సెజ్ మార్కెట్ క్యాప్ రూ.3,747.85 కోట్లు లాభపడింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.2,97,386.32 కోట్ల నుంచి రూ.3,01,134.17 కోట్లకు పెరిగింది.అదానీ పవర్ మార్కెట్ క్యాప్ రూ.1,581.35 కోట్లు లాభపడగా, కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.2,28,658.62 కోట్ల నుంచి రూ.2,30,239.97 కోట్లకు పెరిగింది.అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ మార్కెట్ క్యాప్ రూ.102.11 కోట్లు లాభపడింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.1,17,209.15 కోట్ల నుంచి రూ.1,17,311.26 కోట్లకు పెరిగింది.అదానీ గ్రీన్ ఎనర్జీ మార్కెట్ క్యాప్ రూ.5,369.88 కోట్లు లాభపడింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.2,53,128.38 కోట్ల నుంచి రూ.2,58, 498.26 కోట్లకు పెరిగింది.అదానీ టోటల్ గ్యాస్ మార్కెట్ క్యాప్ రూ.505.92 కోట్లు లాభపడింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.79,032.35 కోట్ల నుంచి రూ.79,538.27 కోట్లకు పెరిగింది.అదానీ గ్రూప్: ఒకే ఒక్క కంపెనీ అదానీ విల్మార్ మార్కెట్ క్యాప్‌లో క్షీణతను చవిచూసింది. ఈ కంపెనీ రూ.279.43 కోట్ల నష్టాన్ని చవిచూసింది. ఆ తర్వాత కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.44,981.88 కోట్ల నుంచి రూ.44,702.45 కోట్లకు తగ్గింది.అదానీ గ్రూపునకు చెందిన సిమెంట్ కంపెనీ ఏసీసీ లిమిటెడ్ మార్కెట్ క్యాప్ రూ.156.81 కోట్లు లాభపడింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.43, 562.88 కోట్ల నుంచి రూ.43,719.69 కోట్లకు పెరిగింది.అదానీ గ్రూపునకు చెందిన సిమెంట్ కంపెనీ రూ.615.79 కోట్లు లాభపడింది.

## ఇప్పుడు క్రెడిట్ కార్డ్ పొందడం

## అంత సులభం కాదు.. బ్యాంకులు కీలక నిర్ణయం



గత కొన్నేళ్ల నుంచి క్రెడిట్ కార్డుల వాడకం విపరీతంగా పెరిగిపోయింది. బ్యాంకులు కూడా అధిక మొత్తంలో క్రెడిట్ కార్డులను జారీ చేశాయి. కానీ ఇప్పుడు క్రెడిట్ కార్డుల వల్ల సమస్య ఏర్పడటంతో కార్డుల జారీ విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి.చాలా మంది క్రెడిట్ కార్డులు డిఫాల్ట్‌గా మారుతున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) నుండి ఇటీవలి డేటా ప్రకారం, సెప్టెంబర్‌లో కొత్త క్రెడిట్ కార్డ్‌లను జోడించే వేగం గణనీయంగా తగ్గింది. ఇది ఆగస్టులో 9.2 లక్షల కొత్త కార్డుల నుండి సెప్టెంబర్‌లో 6.2 లక్షలకు పడిపోయింది. గత సంవత్సరంతో పోలిస్తే ఇది 64% భారీ క్షీణతను సూచిస్తుంది. మొత్తం క్రెడిట్ కార్డ్‌ల సంఖ్య 106 మిలియన్లకు చేరుకుంది.చాలా మంది క్రెడిట్ కార్డులు డిఫాల్ట్‌గా మారుతుండటంతో ఇక నుంచి కార్డులు జారీ చేసే విషయంలో బ్యాంకులు జాగ్రత్త పడుతున్నాయి. ఆర్బీఐ ఆదేశాల ప్రకారం కార్డుల జారీ విషయంలో వెనుకడుగు వేస్తున్నాయి. పెరుగుతున్న నష్టాల కారణంగా కొత్త కస్టమర్లను చేర్చుకోవడంలో బ్యాంకులు ఇప్పుడు మరింత జాగ్రత్తగా మారాయని విశ్లేషకులు భావిస్తున్నారు. కొత్త కార్డుల జారీలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఎస్‌బిఐ కార్డ్‌లు ముందున్నాయని, అయితే సమీప భవిష్యత్తులో క్రెడిట్ కార్డ్ పంపిణీ వేగం మందగించే అవకాశం ఉందని ఐడిబిఐ క్యాపిటల్ అనలిస్ట్ బంటీ చావ్లా చెప్పారు.

నివేదిక ఏం చెబుతోంది?

ఆర్బీఐ ఇటీవల రిస్క్ ప్రమాణాలను మార్చింది. క్రెడిట్ కార్డులు డిఫాల్ట్‌గా మారుతుండటంతో వ్యక్తిగత రుణాలకు, ఇతర రుణాలపై ప్రభావం పడుతోంది. క్రెడిట్ కార్డ్, ఇతర రక్షణ లేని రుణ విభాగాలలో పెరుగుతున్న నష్టాలను నియంత్రించడం దీని లక్ష్యం. సెప్టెంబర్‌లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ 4.3 లక్షల కొత్త కార్డులను జారీ చేయగా, ఎస్‌బిఐ కార్డ్ 1.4 లక్షలు, యాక్సిస్ బ్యాంక్ 53,000 కార్డులను జారీ చేశాయి.

ఎవరి కార్డులు డిఫాల్ట్‌గా మారుతున్నాయి?

%మీుఎనఋతీఅవ ఋజూుఖ్రీ% నివేదిక ప్రకారం, బ్యాంకుల క్రెడిట్ కార్డ్ పోర్ట్‌ఫోలియోలో డిఫాల్ట్ రేట్లు ఇప్పుడు 6%కి దగ్గరగా ఉన్నాయి. ఇది బ్యాంకింగ్ రంగానికి ఆందోళన కలిగించే విషయం. మధ్య ఆదాయ సమూహంలో క్రెడిట్ కార్డ్ డిఫాల్ట్ రేటు ఎక్కువగా ఉందని ఆర్థిక సేవల పరిశోధన విభాగం అధిపతి సురేష్ గణపతి నివేదికలో తెలిపారు. ఆర్‌బిఐ వ్యక్తిగత రుణాల పరిధిని ఎత్తివేసిన తర్వాత మధ్యతరగతి వారికి బకాయిలు చెల్లించడానికి పరిమిత ఎంపికలు మిగిలిపోయాయని, ఇది పట్టణ ప్రాంతాల్లో మాంద్యం ఏర్పడిందని గణపతి చెప్పారు.

**పండుగల సమయంలో వినియోగదారుల ఖర్చు పెరిగింది:** ఆగస్టులో 1.6% ఉన్న లావాదేవీల వృద్ధి రేటు సెప్టెంబర్‌లో 0.5%కి తగ్గిందని ఆర్‌బిఐ డేటా చూపుతోంది. అయితే, పండుగ సీజన్‌లో వినియోగదారుల వ్యయం పెరిగింది. ఫలితంగా మొత్తం క్రెడిట్ కార్డ్ ఖర్చు ఆగస్టులో రూ. 1.69 లక్షల కోట్ల నుండి సెప్టెంబర్‌లో రూ. 1.77 లక్షల కోట్లకు పెరిగింది. ఇది ఏడాది ప్రాతిపదికన 23.8% పెరుగుదల.

డిఫాల్ట్ ఎందుకు పెరుగుతోంది?

యువత తరచుగా వారి మొత్తం క్రెడిట్ పరిమితిని ఉపయోగించుకుంటాయి. ఫలితంగా డిఫాల్ట్‌లు పెరుగుతాయని, అనేక ఖాతాలు నాన్-పెర్ఫార్మింగ్ అసెట్స్‌గా మారుతాయని నిపుణులు అంటున్నారు. అన్‌సెక్యూర్డ్ కన్స్యూమర్ లోన్‌లు ఇచ్చే సమయంలో జాగ్రత్తగా ఉండాలని బ్యాంకులు, ఎన్‌బిఎఫ్‌సిలను ఆర్‌బిఐ ఇటీవల ఆదేశించింది.

## డిప్రిసియేషన్ కార్ ఇన్సూరెన్స్‌తో మీ కార్ సేఫ్



జీరో డిప్రిసియేషన్ పాలసీలో నష్టానికి సంబంధించి పూర్తి మొత్తం కవర్ అవుతుంది. ఎటువంటి తరుగుదల తీసివేయరు. పూర్తి క్లెయిమ్ పొందవచ్చు. కాంప్రహెన్సివ్ ఇన్సూరెన్స్ కవర్ తో పోలిస్తే జీరో డిప్రిసియేషన్ కార్ ఇన్సూరెన్స్ కాస్త భిన్నంగా ఉంటుంది.జీరో డిప్రిసియేషన్ కార్ ఇన్సూరెన్స్ అంటే ఏమిటో తెలుసుకుందాం. కంప్రహేన్సివ్ ఇన్సూరెన్స్ కవర్ లో ఇన్సూరెన్స్ కంపెనీలు వాహనం ప్రస్తుత విలువ అంచనా వేసి క్లెయిం మొత్తాన్ని ఇస్తాయి.అంటే తరుగుదలను తీసివేసి విలువ కడతాయి. ఈ విధానంలో క్లెయిమ్ 75% మాత్రమె వస్తుంది. అదే జీరో డిప్రిసియేషన్ పాలసీలో నష్టానికి సంబంధించి పూర్తి మొత్తం కవర్ అవుతుంది.ఎటువంటి తరుగుదల తీసివేయరు. పూర్తి క్లెయిమ్ పొందవచ్చు. అయితే, దీనికి ప్రీమియం ఎక్కువ ఉంటుంది. సాధారణ కవర్ కంటే 20-25% ఎక్కువ ఉంటుంది.హై-ఎండ్, మిడ్-సిగ్మెంట్ కార్లకు ఈ పాలసీ మంచిది.అలాగే చాలామంది ఈ రెండూ కాకుండా థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ తీసుకుంటారుఇది పేరుకే తప్ప.. ఎటువంటి బెనిఫిట్స్ ఇవ్వదువీలైనంత వరకూ జీరో డిప్రిసియేషన్ కార్ ఇన్సూరెన్స్ లేదా కాంప్రహెన్సివ్ ఇన్సూరెన్స్ తీసుకోవడం మంచిది.

## కస్టమర్లకు గుడ్ న్యూస్..

## కీలక నిర్ణయం తీసుకున్న ఓలా

ప్రముఖ ఎలక్ట్రిక్ స్కూటర్ సంస్థ ఓలా ఇటీవల కొంత వ్యతిరేకత ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా ఇటీవల ఓలా వాహన సర్వీసులపై విమర్శలు వెల్లువెత్తాయి.ముఖ్యంగా ఓలా సర్వీసింగ్ సెంటర్లు సరిపడ లేవని, కస్టమర్లకు సరైన సేవలు అందించడం లేదని పెద్ద ఎత్తున విమర్శలు ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలో ఓలా కీలక నిర్ణయం తీసుకుంది.ఈ సమస్యకు పరిష్కారం చెప్పేందుకు ఓలా ఎలక్ట్రిక్ తమ సర్వీస్ సెంటర్లను 30 శాతం మేర పెంచింది. కొత్తగా 50 సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు 500 మంది టెక్నీషియన్లను నియమించుకున్నట్లు ఓలా తెలిపింది. వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ఈ నిర్ణయం ఉపయోగపడుతుందని చెబుతున్నారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి తమ సర్వీస్ నెట్‌వర్క్‌ను 1,000 సెంటర్లకు పెంచుకోనున్నట్లు ఓలా వ్యవస్థాపకుడు, సీఎండీ భవీష్ అగర్వాల్ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. కస్టమర్ల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న తరుణంలో కంపెనీ కేంద్రాలను, శ్రామిక శక్తిని పెంచుకుంటోంది. సోషల్ మీడియా వేదికగా ఇటీవల ఓలాకు సంబంధించి నెగిటివ్ రివ్యూలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సర్వీస్ సెంటర్లను పెంచుకునే పనిలో పడింది ఓలా. మార్కెట్‌లో తన ఉనికిని పెంచుకోవడంలో భాగంగా ఈ ఏడాది సెప్టెంబర్‌తో ఓలా హైపర్ సర్వీస్ క్యాంపెయిన్‌ను కంపెనీ ప్రారంభించింది.

## ఈ పథకంలో డిపాజిట్ చేస్తే నెలకు రూ.9250



నెలనెల రాబడి పొందేందుకు పోస్టాఫీసుల్లో అనేక స్కీమ్‌లు అందుబాటులో ఉన్నాయి. ఆకర్షణీయమైన వడ్డీ రేట్లతో, పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ అనేది సురక్షితమైన పెట్టుబడి ఎంపిక.ఇది ఎవరికైనా సాధారణ ఆదాయ వనరుగా మారవచ్చు.

వడ్డీ రేటు సంవత్సరానికి 7.4%

పోస్ట్ ఆఫీస్ నెలవారీ ఆదాయ ఖాతాపై ప్రస్తుత వడ్డీ రేటు సంవత్సరానికి 7.4%. ఇప్పుడు ఒకే ఖాతా ద్వారా గరిష్టంగా రూ.9 లక్షలు, జాయింట్ ఖాతా ద్వారా గరిష్టంగా రూ.15 లక్షలు ఇందులో జమ చేయవచ్చు. పోస్ట్ ఆఫీస్ నెలవారీ ఆదాయ ఖాతా అనేది ప్రభుత్వ మద్దతుతో కూడిన చిన్న పొదుపు పథకం. ఇందులో ఎలాంటి రిస్క్ ఉండదు. ఇది హామీతో కూడిన రాబడిని ఇస్తుంది. పోస్టాఫీసు పథకం అయితే అందులో 100% భద్రత గ్యారంటీ. ఒకే ఖాతా కాకుండా జీవిత భాగస్వామితో కలిసి జాయింట్ అకౌంట్ ఓపెన్ చేసుకునే వెసులుబాటు కూడా ఉంది.

ఎవరు ఖాతాను తెరవవచ్చు

పెద్దల పేరిట ఒకే ఖాతా

జాయింట్ ఖాతా (గరిష్టంగా 3 పెద్దలు కలిసి) (జాయింట్ లేదా జాయింట్ )

మైనర్ సంరక్షకుడు అతని/ఆమె పేరు మీద ఖాతాను తెరవవచ్చు

మైనర్‌కు 10 ఏళ్లు ఉంటే, అతని/ఆమె పేరు మీద ఖాతాను తెరవవచ్చు

**స్కీమ్ డిపాజిట్ నియమాలు:** ఈ ఖాతాను తెరవడానికి కనీసం రూ. 1000 పెటుబడి అవసరం. ఆ తర్వాత రూ.1000 గుణిజాల్లో డిపాజిట్లు చేయవచ్చు.ఒకే ఖాతాలో గరిష్టంగా రూ.9 లక్షలు. ఉమ్మడి ఖాతాలో గరిష్టంగా రూ.15 లక్షలు జమ చేయవచ్చు.

**ఉమ్మడి ఖాతాలో ప్రతి హోల్డర్‌కు పెట్టుబడిలో సమాన వాటా ఉంటుంది.**

ఈ పథకంలో వడ్డీ ఎలా జోడిస్తారు?

ఈ చిన్న పొదుపు పథకం 7.4 శాతం వార్షిక వడ్డీని ఇస్తోంది. అందులో జమ చేసిన డబ్బుపై వార్షిక వడ్డీని 12 భాగాలుగా విభజించి, అది ప్రతి నెలా మీ ఖాతాలోకి వస్తుంది. మీరు నెలవారీ డబ్బును విత్‌డ్రా చేయకపోతే అది మీ పోస్టాఫీసు సేవింగ్స్ ఖాతాలోనే ఉంటుంది. అలాగే ఈ డబ్బును ప్రిన్సిపల్‌తో పాటు జోడించడం ద్వారా మీకు మరింత వడ్డీ లభిస్తుంది. ఈ పథకం మెచ్యూరిటీ 5 సంవత్సరాలు, కానీ 5 సంవత్సరాల తర్వాత కొత్త వడ్డీ రేటు ప్రకారం పొడిగించవచ్చు.

ప్రతి నెలా ఎంత డబ్బు వస్తుంది?

వడ్డీ రేటు: సంవత్సరానికి 7.4 శాతం

ఉమ్మడి ఖాతా నుండి గరిష్ట పెట్టుబడి: రూ. 15 లక్షలు

వార్షిక వడ్డీ: రూ. 1,11,000

నెలవారీ వడ్డీ: రూ. 9250

మీకు ఒకే ఖాతా ఉంటే..

వడ్డీ రేటు: సంవత్సరానికి 7.4%

గరిష్ట పెట్టుబడి: రూ. 9 లక్షలు

వార్షిక వడ్డీ: రూ. 66,600

నెలవారీ వడ్డీ: రూ. 5550.

## సమగ్ర ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

### -మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



**పెద్దపల్లి, నవంబర్ 02(నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ అన్నారు.శనివారం పెద్దపల్లి పట్టణం లోనివార్డుల్లో ఇన్యూమినేటర్లు చేస్తున్న సర్వేను కమిషనర్ పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఎన్యుమీనేటర్ ఒక్క కుటుంబం తప్పకుండ నమోదు చేయాలని, నమోదు చేసిన ఇంటికి తప్పకుండా సర్వేకు సంబంధించిన స్టికర్లు అంటించాలని సూచించారు.ఇంటి వద్దకు వచ్చే మా సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ షాహీధ సబీర్ ఖాన్,ఇన్యుమరేటర్స్ వార్డు సూపరువైజర్లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలకు విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ వినతి



**పెద్దపల్లి, నవంబర్ 02(నినాదం న్యూస్):**
విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్లను కన్వర్షన్ చేయాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ కోరింది.ఈ మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ను కలసి శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లకు ఆర్టిజన్ల సమస్యలను వివరించారు. అర్హులైన వారిని ఆయా విభాగాల్లో భర్తీ చేసి పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్,విజయరమణా రావులు విద్యుత్ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు పెద్దపెల్లి జిల్లా విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ నాయకులు కిషన్ రెడ్డి, ఖలీమ్, ఎల్లయ్య, రఘు, మట్ట రాజు,తిరుపతి తెలిపారు.

## మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య







**మంథని నవంబర్ 2( నినాదం న్యూస్):**
తను ప్రేమించిన యువతికి వేరే సంబంధాలు చూస్తున్నారని మనస్థాపంతో యువకుడు ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన ముత్తారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం మైదబంద గ్రామానికి చెందిన బియ్యాని అజయ్ (24) తాను ప్రేమించిన అమ్మాయి తనకు దక్కదని వేరే వ్యక్తితో వివాహం చేయడానికి సంబంధాలు చూస్తున్నారని మనస్థాపానికి గురైన అజయ్ ఉరివేసుకొని చనిపోయినట్లు తెలిపారు. మృతుని తండ్రి బియ్యాన్ని మొగిలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్సై గోపతి నరేష్ తెలిపారు.


## వరకట్న వేధింపులు తట్టుకోలేక వివహిత ఆత్మహత్య

**మంథని నవంబర్ 2 (నినాదం న్యూస్):**



అదనపు వరకట్న వేధింపులు తట్టుకోలేక వివాహిత మృతి చెందినట్లు ముత్తారం ఎస్సై గోపతి నరేష్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం భూపాల్ పల్లి జిల్లా మలహర్ రావు మండల మల్లారం గ్రామానికి చెందిన చేద సమత( బిక్కుల సమత)(21) గత రెండు సంవత్సరాల క్రితం ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన బిక్కుల సంతోష్ ను ప్రేమించి వివాహం చేసుకున్నారు. గత కొన్ని రోజుల నుండి తన భర్త వరకట్నం తీసుకురావాలని తనను వేధింపులకు గురి చేస్తున్నాడని వేధింపులు తట్టుకోలేక శుక్రవారం పురుగుల మందు తాగగా హాస్పటల్లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. మృతురాలికి పది నెలల కుమారుడు వున్నాడు. మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఏఎంసీ చైర్మన్ సన్మానించిన జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమల్ రావు



**సుల్తానాబాద్, నవంబర్ 02(నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూ తన చైర్మన్ గా నియమితులైన మినుపాల ప్రకాష్ రావును తన నివాసంలో సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ సౌత్ ఇండియా వైస్ చైర్మన్, పె ద్దపల్లి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు జూపల్లి తిరుమల్ రావు, తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ వైస్ చైర్మన్ కస్తూరి లక్ష్మారెడ్డిలు శాలు వతో ఘనంగా సన్మానించారు. తమ ఆత్మీయ సో దరునికి ఏఎంసీ చైర్మన్ పదవి రావడం ఎంతో ఆ నందంగా ఉంది అని తిరుమల్రావు, లక్ష్మరెడ్డి తెలి పారు.

# రైతులకు మోసం జరిగితే సహించేది లేదు

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే
- సన్న వడ్లకు క్వింటాలకు 5 వందల బోనస్ చెల్లిస్తాం





**సుల్తానాబాద్, నవంబర్ 02(నినాదం న్యూస్):**
రైతులకు ఎక్కడైనా మోసం జరిగితే సహించేది లేదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ ర మణారావు స్పష్టం చేశారు. శనివారం సుల్తానా బాద్ మండలం నరసయ్య పల్లి,బొంతకుంటపల్లి, గర్రెపల్లి,భూపతిపూర్, ఐతరాజ్ పల్లి,దుబ్బపల్లి గ్రా మాలలో పిఏసిఎస్,ఐకెపి ల ద్వారా ఏర్పాటు చే సిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రజాప్రతినిధులు కలిసి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లా డుతూ,ఎలాంటి వడ్ల కటింగ్ లు లేకుండా ధాన్యం కొనుగోలు చేపించే బాధ్యత తనదేనని రైతులకు ధైర్యం చెప్పాడు.ప్రతి గింజకు మద్దతు ధర చెల్లిం చి వడ్లను కొనుగోలుచేయడంజరుగుతుందని అ న్నారు.ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలం లో రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేయడం జరిగిందని వివరించారు.అలాగే,సన్న వడ్ల కు క్వింటాలుకు రూ.5 వందల చొప్పున బో నస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ఎన్ని క్విం టాళ్ల సన్న వడ్లు అమ్మితే రైతులకు పరిమితి లే కుండా క్వింటాల్ కు రూ. 500 చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. నాణ్యమైన నిర్ణీత తేమతో కూడిన వడ్లను తీసుకువచ్చే బాధ్యత రై తులదని పేర్కొన్నారు.రైతులకు మోసం జరిగితే సహించేది చేసేది లేదని స్పష్టం చేశారు.ఈ కార్య క్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంత టి అన్నయ్య గౌడ్,సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,సింగిల్ విండో చైర్మన్ సం దీప్ రావు,మండల అధ్యక్షులు చిలుక సతీష్, జా నీ, జూపల్లి తిరుమలరావు,పులి అనుష,వెంకట రమణరావు,రాజిరెడ్డి,వెంకన్న,రమేష్,అశోక్ రెడ్డి ,రాజిరెడ్డి, ప్రజాప్రతినిధులు,మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మ హిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఒలంపియాడ్‌లో ఇంటర్నేషనల్ ర్యాంకులు సాధించిన గాయత్రీ విద్యార్థులు





**పెద్దపల్లి నవంబర్ 0 2 నినాదం న్యూస్ :**
ఒలింపియాడ్ లో గాయత్రీ విద్యానికేతన్ విద్యార్థులు ఇంటర్నేషనల్ ర్యాంకులు సాధించారని గాయత్రీ విద్యా సంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు.సమ్మర్-2024 లో ఇండియన్ స్కూల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్,బెంగుళూరు వారు నిర్వహించిన ఒలంపియాడ్ ఎగ్జామ్ లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన 6 వ తరగతి విద్యార్థులు పెద్ది సాయి తేజ 48 వ ర్యాంక్, చాట్ల శ్రీమాన్ 62 వ ర్యాంక్, మొహమ్మద్ రెహాన్ 62 వ ర్యాంక్ మరియు 8 వ తరగతి విద్యార్థిని ఉట్నూర్ చక్రిక 83 వ ర్యాంకు, ఇంటర్నేషనల్ ర్యాంకులు సాధించినట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారిణి జి. మాధవి మాట్లాడుతూ ఒలింపియాడ్ పరీక్షలను రాయడం వల్ల నేటి పోటీ పరీక్షల విధానం, ప్రశ్నలు అడిగే పద్ధతి తదితర భవిష్యత్ కి ఉపయోగపడే ఎన్నో విషయాలు తెలుసుకునే అవకాశం ఉందన్నారు.పోటీ పరీక్షలు రాసిన అనుభవం ఎక్కువగా లేకపోయినా,ఒలింపియాడ్ ఎగ్జామ్ ని చాలా బాగా రాసి,ఇంటర్నేషనల్ స్థాయి ర్యాంకులు సాధించడం గొప్ప విషయం అన్నారు.ఈ తరహా పరీక్షలు రాసేలా విద్యార్థులను ప్రోత్సహిస్తున్న గాయత్రి విద్యా సంస్థల యాజమాన్యాన్ని మరియు మెడల్స్, ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించి వారికి సర్టిఫికెట్లు మరియు మెడల్స్ ప్రదానం చేశారు. అనంతరం గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు భవిష్యత్ పోటీ పరీక్షల పట్ల ఉన్న భయాన్ని పోగొట్టి,వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంచేలా, ఒలింపియాడ్ పరీక్షలు రాసేలా విద్యార్థులను ప్రోత్సహిస్తూ,వారి పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండడంతో మా పాఠశాల పిల్లలు ఇంటర్నేషనల్ ర్యాంకులు సాధించడం జరిగిందన్నారు.ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో సర్వ శిక్షా అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ పి.ఎం.షేక్, కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్,రజియుద్దీన్ పాల్గొన్నారు.

# కుల గణన సర్వేతో సరికొత్త వెలుగులు

- సమాజంలో సమానత్వం దిశగా సాటిలేని అడుగులు
- తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల గణన సర్వే
- సమగ్ర ఇంటింటి సర్వేలో సంపూర్ణ వివరాలు
- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి, నవంబర్ 02(నినాదం న్యూస్):**
రాష్ట్రంలో కుల గణన సర్వేతో కొత్త వెలుగులు నిండనుందని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు.జిల్లా కేంద్రంలోని ఆర్.కే గార్డెన్స్ లో శనివారం పెద్దపల్లి డిసిసి అధ్యక్షులు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ రాజ్ ఠాకూర్ తో కలిసి కుల గణన సమగ్ర కుటుంబ సర్వే పై పెద్దపల్లి జిల్లా స్థాయి విస్తృత, రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై సమగ్ర కుల గణన ద్వారా ఇంటింటి సర్వే అవశ్యకతను అలాగే ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీల విధంగా కుల గణన చేసి ఎన్రోల్మెంట్ అధికారులతో ప్రతి ఇంటికి గడప కి వెళ్లి సమగ్ర సర్వే అంశాలను నాయకులకు,కార్యకర్తలకు ఎమ్మెల్యే వివరించారు.అనంతరం ఎమ్మెల్యేలు పలు కుల సంఘాల నాయకులు, మేధావులు కుల గణన పట్ల సలహాలను సూచనలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,ప్రాధమిక వ్యవసాయ మార్కెట్ల చైర్మన్లు ఈర్ల స్వరూప,మినుపాల ప్రకాష్ రావు, గోపగోని సారయ్య గౌడ్ పట్టణ కౌన్సిలర్లు,రామగుండం కార్పొరేటర్లు,మంథని నాయకులు, పలు కుల సంఘాల నాయకులు, సభ్యులు,మహిళా సోదరీమణులు, మరియు పెద్దపల్లి,రామగుండం, మంథని, ధర్మపురి నియోజకవర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేను పక్కాగా నిర్వహించాలి

- ఎంపీడీవో దివ్యదర్శనరావు
- గ్రామాల్లో పర్యటిస్తున్న అధికారులు, సిబ్బంది
- 11 385 ఇండ్లకు.. 80 శాతం స్టిక్కర్ అంటించుట పూర్తి



**సుల్తానాబాద్, నవంబర్ 02 (నినాదం న్యూస్):**
సమగ్ర కుటుంబ సర్వేను పక్కాగా తప్పులకు ఆ స్కారం లేకుండా నిర్వహించాలని ఎంపీడీవో దివ్య దర్శన్ రావు సూచించారు. సుల్తానాబాద్ మండ లంలోని గ్రామాలలో సమగ్ర ఇంటింటి కుటుంబ స ర్వేను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటా కు టుంబ సర్వే లో ఖచ్చితమైన సమాచారాన్ని సేక రించాలని, తప్పులకు ఆస్కారం లేకుండా అంకిత భావంతో సిబ్బంది పని చేయాలని సూచించారు. సుల్తానాబాద్ మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం వరకు 11,385 ఇండ్లలకు స్టిక్కర్లు అం టించారని,80 శాతం పూర్తయిందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో 97 మంది ఏన్యుమారేటర్లలకు 10మంది సూపర్వైజర్లు ఈ సర్వేలో బాధ్యతలు సమర్ధ వంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. ప్ర తి ఏన్యుమారే టర్ 150 ఇండ్ల కు సంబంధిం చిన సమగ్ర కుటుంబ సర్వే ప్రక్రియ నిర్వహిస్తారని అ న్నారు. ఆయన వెంట సిబ్బంది తదితరులు ఉ న్నారు.

# 7న జాతీయ సెమినార్‌ను జయప్రదం చేయాలి



**బెల్లంపల్లి నవంబర్ 2 (నినాదం న్యూస్):** నవంబర్ 7న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న జాతీయ సెమినార్ ను జయప్రదం చేయాలని యంసిపిఐ యు జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,సహాయ కార్యదర్శి పసలేటి వెంకటేష్ లు పిలుపునిచ్చారు.శనివారం కన్నెపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో జాతీయ సెమినార్ గోడ పత్రులను వారు విడుదల చేశారు.అనంతరం వారు మాట్లాడుతు ప్రస్తుత రాజకీయ పరిస్థితులు,మతోన్మాద కార్పొరేట్ శక్తుల ప్రమాదం,వామపక్ష కమ్యూనిస్టు శక్తుల కర్తవ్యం అనే అంశంపై జాతీయ సెమినార్ ను జయప్రదం చేయాలని వారు కోరారు.నవంబర్ 5,6,7 తేదీలలో హైదరాబాద్ బాగ్ లింగంపల్లి ఓంకార్ భవన్ లో విప్లవ వార్షికోత్సవానికి ప్రతి ఒక్కరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. దేశంలో కమ్యూనిస్టు పార్టీ లు ఐక్యంగా లేక పోవటం వలన దేశ ప్రజలు ఆర్థికంగా,సామాజికంగా,రాజకీయంగా,విద్యా,ఉద్యోగ,ఉపాధి రంగాల్లో తీవ్ర అణిచివేతకు గురై పేదరికం,నిరుద్యోగం,అసమానతలు తీవ్రంగా పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోందని అన్నారు.వీటికి మరింత ఆజ్యం పోసినట్టుగా కేంద్రంలో అదికారంలో ఉన్న మైనారిటీ బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలపై యుద్ధం చేస్తుందని,దేశంలో 80శాతం ఉన్న హిందు ప్రజలపై జి యస్ టి పేరుతో,రైల్వే రంగం ప్రైవేటీకరణ పేరుతో యల్ ఐ సి,రక్షణ రంగం,విమాన యానం,ఓడ రేవులు,చివరికి యుద్ధ రంగంలో వాడుతున్న పరికారాలను కూడా కార్పోరేట్ సంపన్న వర్గాలైన ఆదాని,అంబానీ లకు అప్పచెప్పి,78 సంవత్సరాల కాలం నుంచి ఉన్న విదేశాంగ విధానాన్ని కూడా దెబ్బ కొట్టేందుకు వెనుకాడడం లేదని ఆరోపించారు.అందులో బాగంగానే ఆదాని ఏరో అండ్ డిఫెన్స్ కంపెనీ హెర్మస్ 900అనే డ్రోన్లను ఇజ్రాయెల్ కు సరపరా చేస్తు బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల ప్రభుత్వంగా మారుతుందని అన్నారు.ఈ కార్పొరేట్ వర్గాల దోపిడీ యదేచ్ఛగా సాగేందుకు ఫాసిస్టు విధానాలను అనుసరించి ప్రజా పోరాటాలను,ఉద్యమాలను అణిచి వేస్తుందని,ప్రజాపక్ష పార్టీలు కమ్యూనిస్టు పార్టీలు తగిన ఐక్య కార్యాచరణతో ముందుకు సాగాడానికి యంసిపిఐ(యు),ఆర్ యం పి ఐ ల ఆద్వర్యంలో కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ జాతీయ సెమినార్ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు)పార్టీ,ఎఐఎఫ్డిడబ్ల్యు నాయకులు దుర్గం లక్ష్మి,కామెర పద్మ,సంతోష్,అనిల్,నరేష్,వెంకట్,రాజలింగు,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**మంథని నవంబర్ 2 (నినాదం న్యూస్):** మంథని పట్టణంలో గిరిజన సంక్షేమ గురుకుల(బాలికల) కళాశాలలో శనివారం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపల్ తోడేంగ శ్రీలత మాట్లాడుతూ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

## సమగ్ర కుటుంబ సర్వే ను పరిశీలించిన కమిషనర్ ఆకుల వెంకటేష్



**సుల్తానాబాద్, నవంబర్ 02 (నినాదం న్యూస్):**
సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఆకస్మితం గా తనిఖీ నిర్వహించారు. శనివారం సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోనివార్డుల్లో ఎన్యూమారేటర్లు చేస్తున్న సర్వేపనితీరును కమిషనర్ పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎన్యుమరేట ర్ ఇంటింటా తిరుగుతూ ప్రతి కుటుంబం వివరా లు తప్పులుతడక లేకుండాపారదర్శకంగా నమో దు చేయాలని ఇబ్బందికి సూచించారు.అలాగే నమోదు చేసిన ఇంటికి తప్పకుండా సర్వేకు సం బంధించిన స్టికర్లు అంటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 42 మంది ఎన్యుమరేటర్లు 4 గురు సూపర్వైజర్లు ఇంటింటా తిరుగుతూ 4వేల5 వం దల ఇండ్లకు, 80 శాతం స్టిక్కర్ అంటించుట పూర్తి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు,యువ నాయకుడు గాజుల హరీష్,మేనేజర్అలిమొద్దిన్, ఎన్యు మరేటర్స్,వార్డు సూపరువైజర్లు మున్సిపల్ సి బ్బంది పాల్గొన్నారు.

## కులగణనలో పాల్గొన్న ఎంపి వంశీకృష్ణ



**బెల్లంపల్లి నవంబర్ 2 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే కులగణన కార్యక్రమంలో శనివారం పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు బెల్లంపల్లి నియోజకవర్గంలో స్థానిక ప్రభుత్వ అధికారులు నాయకులు కులగణన నిర్వహిస్తున్న తీరు గురించి ఆయనకు వివరించారు.ఆయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ సూరిబాబు,టిపిసిసి క్యాంపెనింగ్ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి,మీడియా కమ్యూనికేషన్ విభాగం టిపిసిసి దేశాన్ని ఆనంద్,జిల్లా మాజీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాసర్ల యాదగిరి తదితరులు ఉన్నారు.

## కులగణన సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించిన చైర్ పర్సన్

**బెల్లంపల్లి నవంబర్ 2 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బిసి కులగణన సర్వేలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 20,16,10,11,4,19వార్డలలో శనివారం బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు.కులగణన నివేదిక ప్రకారం ప్రతి ఒక్కరికి సమగ్ర రిజర్వేషన్లు లభించే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కులగణన కార్యక్రమానికి పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమే కోరారు.అదేవిధంగా 4వ వార్డు బెల్లంపల్లి బస్తీలోని 1,2,3వ బ్లాక్ లో ముఖ్యఅతిథిగా హాజరై కులగణన సర్వే ప్రారంభించారు.మున్సిపల్ కమీషనర్, నాయకులు షేక్ యూనిస్,బస్తి వాసులు ఐత నరేష్,రాకేష్,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే లక్ష్యం

## కేంద్ర సహాయ హోంశాఖ మంత్రి బండి సంజయ్

- 25 కోట్ల సిఆర్ఐఎఫ్ నిధులతో డబుల్ రోడ్డు
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సంజయ్



**జగిత్యాల, నవంబర్ 2(నినాదం న్యూస్):** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా నిధులు వెచ్చించి అభివృద్ధికి కృషి చేయనున్నట్లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు జిల్లాలోని మల్యాల ఎక్స్ రోడ్ నుండి కాచారం గ్రామం వరకు చేపడుతున్న సి ఆర్ ఐ ఎఫ్ 25 కోట్ల డబుల్ రోడ్డు నిర్మాణం పనులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ లతో కలిసి సి ఆర్ ఐఫ్ 25 కోట్ల వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.అనంతరం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి పట్టుకొమ్మలని దానిలో భాగంగా డబుల్ బెడ్ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండలం ఎక్స్ రోడ్ వద్ద వేములవాడ నియోజకవర్గం మేడిపల్లి మండలానికి వెళ్లే డబుల్ రోడ్డు విస్తరణ పనులకు భూమి పూజా చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ప్రజా రవాణా సమస్యలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ అశోక్ కుమార్, ఆర్డిఓ మధు సుధన్, ఎమ్మార్వో, ఎంపిడిఓ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారులకు సన్మానం



**అల్వాల్, నవంబర్ 2 (నినాదం):**అల్వాల్ 133 డివిజన్ జనరల్ మేనేజర్‌గా కొత్తగా పదవి బాధ్యతలు స్వీకరించిన డి సునీల్‌ను డివిజన్ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల ఫారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల సురేందర్ రెడ్డి, ఆల్వాల్ వాటర్ వర్క్స్ జిపిఇ బిబిఎం భీంరావు కలిసి సన్మానం చేసి అభినందించారు. కార్యక్రమంలో అధికారులు జి విశ్వనాథం, సత్యవర్ధన్, సీనియర్ అసిస్టెంట్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేసేందుకే సమగ్ర కుటుంబ సర్వే

- అధికారులకు కాంగ్రెస్ శ్రేణులు అండగా నిలవాలి
- బండి సంజయ్,కిషన్ రెడ్డి కేంద్ర మంత్రులుగా ఉండి ఏం చేశారో చెప్పాలి..
- మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్, నవంబర్ 2 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం మేరకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టనున్న నేపథ్యంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశానికి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తోపాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, కరీంనగర్ హుజురాబాద్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు పురుమల్ల శ్రీనివాస్ ఒడితల ప్రణవ్ బాబు జిల్లాకు చెందిన ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ , మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, సమగ్ర కుల గణన ఇంటింటి సర్వే ఆవశ్యకత ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ జిల్లా కాంగ్రెస్ నేతలు కుల గణన చేసే ఎన్రోల్మెంట్ అధికారులతో ప్రతి ఇంటికి గడప కి వెళ్లి చెప్పాల్సిన అంశాల పై కార్యకర్తలకు వివరించడం జరిగింది. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఉన్న 7 అసెంబ్లీ పరిధిలో ఉదయం 7 నుండి సాయంత్రం 7 వరకు ప్రతి అంశం పై మాట్లాడుకుందాం పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు..

తెలంగాణలో 33 జిల్లాలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.కరీంనగర్ జిల్లాలో 3 లక్షల 70 వేల ఇళ్లకు 2500 మంది సర్వే చేస్తారు..ప్రభుత్వం నుండి సర్వే చేస్తున్న అధికారులతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇతర నేతలు ఒక టీం గా ఏర్పడి ఇందిరమ్మ కమిటీ ,బీసీ సెల్,ఎస్సి సెల్ ఇతర కాంగ్రెస్ పార్టీ నేతలు వారికి ఎన్యుమారెట్స్ కి అండగా వెళ్లి కుటుంబాలకు కులగణన సర్వేపై చెప్పాలి.నాలుగైదు రోజుల్లో నియోజకవర్గల వారీగా సమావేశాలు ఏర్పాటు చేసి వారి సమస్యలు తెలుసుకుంటా అని పార్టీ శ్రేణులకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ సమావేశంలో నాయకులు బొమ్మ శ్రీరామ చక్రవర్తి, వైద్యుల అంజన్ కుమార్, సమద్ నవాబ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు ఎండితాజ్, పులి ఆంజనేయులు గౌడ్, మునిగంటి అనిల్, కొరివి అరుణ్ కుమార్, శ్రావణ్ నాయక్, గడ్డం విలాస్ రెడ్డి, మడుపు మోహన్, మధు,చర్ల పద్మ, అబ్దుల్ రహమాన్, బోనాల శ్రీనివాస్, ఆకారపు భాస్కర్ రెడ్డి,ఎం రాజేందర్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, వెన్న రాజ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో సార్వత్రిక శక్తి, ఆధ్యాత్మిక జ్ఞానం

### ఉద్యోగులకు యోగా శిక్షణ.. ఉత్సాహంగా జిల్లాస్థాయి యోగా పోటీలు

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షులు సర్దార్ రవీందర్**



**కరీంనగర్, నవంబర్ 2(నినాదం న్యూస్):** అలసటను దూరం చేస్తూ మానసిక దృఢత్వాన్ని అందిస్తూ, నిత్య నూతన ఉత్సాహాన్నిచ్చే యోగలో జిల్లాలోని ఉద్యోగస్తులకు ప్రత్యేకంగా శిక్షణ వచ్చే నూతన సంవత్సరం నుండి నిర్వహించనున్నట్లు కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. జిల్లా క్రీడలు యువజన శాఖ, యోగా అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో శనివారం జరిగిన జిల్లా స్థాయి ఆహ్వానిత యోగాసనా పోటీల కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు.మన పూర్వీకులు అందించిన వారసత్వ సంపద అయిన యోగాతో కేవలం ఆధ్యాత్మిక జ్ఞానమే కాకుండా సార్వత్రిక శక్తి అలవర్చుకునే అవకాశం ఉందని నేటి సమాజంలో వయసుకు అనుగుణంగా ఇష్టమైన క్రీడల్లో పాల్గొనడం,యోగా చేయడం తప్పనిసరి అన్నారు. తనకు యోగా అంటే అమిత అభిమానమని అవకాశం ఉంటే క్రీడాకారిణీగా, కనీసం జట్టుకు మేనేజర్ గానైనా జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాలని ఉందని అభిలాషించారు. జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షులు సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ, క్రీడాకారులకు ఎక్కువ పోటీల్లో పాల్గొంటే తమ నైపుణ్యాన్ని మెరుగుపరుచుకునే అవకాశం ఉందన్నారు. జిల్లాలో యోగా అభివృద్ధికై విశేషంగా కృషి చేస్తున్న కలెక్టర్ కు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్వర్ణ పతక విజేత దీపక్ ను కోచ్ రామకృష్ణను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి సుధాకర్, జిల్లా క్రీడలు యువజన అధికారి శ్రీనివాస్ గౌడ్, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్ కుమార్ నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు కన్న కృష్ణ ప్రధాన కార్యదర్శి ఎన్. సిద్ధారెడ్డి, తెలంగాణ జూడో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. జనార్ధన్ రెడ్డి, తహసిల్దార్ కాళీ చరణ్ గౌడ్ జిల్లా ఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి పట్టణ అధ్యక్షులు హరిమిందర్ సింగ్ కోచ్ లు వి కిష్టయ్య రామకృష్ణ, మల్లేశ్వరి, ఉప్పాల శ్రీనివాస్ ఆనంద్ కిషోర్ బి సుష్మ ప్రశాంత్ కోటేశ్వరరావు ఉదయ్ కిరణ్ పత్తి రాజు ప్రవీణ వ్యాయామ ఉపాధ్యాయులు సమ్మయ్య శ్రీనివాస్ నారాయణ ఉపాధ్యాయులు సహ క్రీడాకారులు పాల్గొన్నారు.

# మిల్లర్లు త్వరితగతిన ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలి



**మెదక్ ప్రతినిధి, నవంబర్ 2 (నినాదం న్యూస్):**బ్యాంక్ గ్యారంటీ, అండర్ టేకింగ్అందజేసి వీలైనంత తొందరగా ధాన్యం దిగుమతి ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ మిల్లర్లకు సూచిం చారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లాలో రైస్ మిల్లర్స్ తో కలెక్టర్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైసు మిల్లర్లతో జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళు మరియు దిగుమతి పై తగు సూచనలు సలహాలు జారీ చేశారు. జిల్లాలో ధాన్యం కోతలు ప్రారంభం అయ్యి, కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చిన దృష్ట్యా జిల్లాలోని మిల్లర్లూ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం మిల్లర్లూ ప్రభుత్వానికి సహకరించి బ్యాంక్ గ్యారంటీ,అండర్ టేకింగ్ అందజేయాలని సూచించారు. జిల్లాలో రైతుల ధాన్యం వచ్చి ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నదని, ఆకల వర్షాలు కూడా రైతులపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున జిల్లాలోని మిల్లల్ర త్వరితగతిన బ్యాంక్ గ్యారంటీ మరియు అండర్ టేకింగ్అందజేసి వీలైనంత తొందరగా ధాన్యం దిగుమతి ప్రారంభించాలని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నాగేశ్, జిల్లా మేనేజర్ హరి కృష్ణ జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి సురేశ్ రెడ్డి, మిల్లర్లూ పాల్గొన్నారు.

# ఆ బెదిరింపులు నిజమే..!



అండర్ వరల్డ్ డాన్ దావుద్ ఇబ్రహీంని ఉద్దేశించి బాలీవుడ్ హీరో సల్మాన్‌ఖాన్ మాజీ ప్రేయసి సోమీ అలీమాట్లాడారు. అండర్‌వరల్డ్ నుంచి సల్మాన్‌కు గతంలో బెదిరింపులు వచ్చాయని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె చెప్పారు. "నేను బాలీవుడ్‌లో వర్క్ చేసిన సమయంలో దావుద్ ఇబ్రహీం, చోటా షకీల్ గురించి చాలామంది నటీనటులు మాట్లాడుకోవడం విన్నాను. వీరిలో ఎవరూ ప్రత్యక్షంగా మాట్లాడుకునేవారు కాదు. 'అండర్ వరల్డ్' అని కోడ్ లాంగ్వేజ్‌లో మాట్లాడుకునేవారు. సల్మాన్‌తో కలిసి గ్యాలెక్సీ నివాసంలో ఉన్న సమయంలో ఆయనకు ఓసారి అండర్‌వరల్డ్ నుంచి బెదిరింపు కాల్ వచ్చింది. ఫోన్ ఎవరు చేశారో తెలియదు కానీ.. అతడు మాత్రం బెదిరింపులకు పాల్పడ్డాడు. 'సల్మాన్‌కు చెప్పు.. ఆయన ప్రియురాలిని మేము కిడ్నాప్ చేయనున్నామని" అన్నారు. అతడి మాటలతో నాకెంతో భయం కలిగింది. వెంటనే ఆ విషయాన్ని సల్మాన్‌కు చెప్పాను. ఆయన కూడా కంగారుపడ్డారు. ఆ ఫోన్ చేసిన వ్యక్తి ఎవరో తెలుసుకుందామని ఎన్నోసార్లు ప్రయత్నించా. సల్మాన్‌నూ అడిగా. 'ఈ విషయాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది' అని ఆయన చెప్పారు" అని సోమీ అలీ తెలిపారు. చిత్రీకరణ దశలో ఉండగానే ఓ సినిమా ఆగిపోయింది. ఈ సినిమా షూటింగ్ సమయంలోనే సోమీ – సల్మాన్ ప్రేమలో పడినట్లు అప్పట్లో వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ విషయంపై ఓ సందర్భంలో సోమీ స్పందిస్తూ 'సల్మాన్ అంటే నాకెంతో ఇష్టం. సల్మాన్‌కు నా ప్రేమను తెలియజేశా' అని చెప్పారు. కారణాలు తెలీదు కానీ వీరిద్దరూ కొన్నాళ్లకు దూరమయ్యారు.



నినాదం సినిమా


### బిగ్‌బాస్‌లో ఊహించని ట్విస్ట్

# ఎలిమినేటెడ్ అయ్యేది ఆమె.?

బుల్లితెర ఆడియన్స్ ఫేవరేట్ షో బిగ్‌బాస్ 8 తెలుగు సీజన్ తొమ్మిదోవారం చివరిరోజుకు చేరుకుంది. ఇప్పటికే హౌస్ నుంచి బెజవాడ బేబక్క, శేఖర్ బాషా, అభయ్ నవీన్, సోనియా ఆకుల, ఆదిత్య ఓమ్, నైనిక, కిర్రాక్ సీత, నాగ మణికంఠ, మెహబూబ్ దిల్ ఎలిమినేట్ అవ్వగా.. ఈ వారం ఎవరు ఎలిమినేట్ అవ్వనున్నారు అనేది ఆసక్తికరంగా మారింది. ఈవారం నామినేషన్స్ చూసుకుంటే గౌతమ్, యష్మి, టేస్టీ తేజ, హరితేజ, నయని పావని నామినేషన్స్‌లో ఉన్నారు. వీరికి సంబంధించిన ఓటింగ్ కూడా శుక్రవారం ముగిసింది. అయితే గతవారం నామినేషన్స్ లో ఉండి టాప్‌లో నిలిచిన యష్మీ ఈ వీక్ ఓటింగ్‌లో కూడా టాప్‌లో దూసుకెళుతోంది.అయితే ఆన్‌లైన్ ఓటింగ్ ప్రకారం ఊహించని విధంగా గౌతమ్ టాప్ ప్లేస్ లోకి వచ్చినట్లు తెలు స్తుంది.

ఇప్పటివరకు మొదటి స్థానంలోఉన్న యష్మిరెండోప్లేసుకు పడిపోయినట్లు తెలుస్తోంది. గతవారం ఎలి మినేషన్ నుంచి తృటిలో తప్పించుకున్న నయని ఈవారం ఏకంగా మూడో స్థానం లోకి వచ్చింది. ఇక 4, 5స్థానాల్లో వరుసగా టేస్టీ తేజ, హరితేజ ఉన్నారు. ప్రస్తుతం వీరిద్దరే డేంజర్ జోన్‌లో ఉన్నారు.ఎవరు ఊహించని విధంగా ఈవారం హౌస్ నుంచి యష్మి ఎలిమినేట్ అయినట్లు తెలుస్తుంది. పానిపట్టు టాస్క్‌లో యష్మి చూపించిన జోష్ ఆమెకుప్లస్ పాయింట్‌గా మారిన విషయం తెలిసిందే.

అయితే ఈ టాస్క్ అనంతరం యష్మి, నిఖిల్‌కి మధ్య జరిగిన వాదన యష్మీ నిఖిల్‌పై అరవడం, దానికి నిఖిల్ ఏడవడం వంటి అంశాలు యష్మీ పై ప్రేక్షకులలో నెగిటివ్ ఇంపాక్ట్ క్రియేట్ చేశాయని టాక్. మరోవైపు సడన్‌గా యష్మి ఓటింగ్‌లో రెండో ప్లేసుకు పడిపోవడం కూడా దీనికి కారణం అని తెలుస్తుంది. కాగా దీనిపై మరికొన్ని గంటల్లో దీనిపై ఒక క్లారిటీ రానుంది.



Mrunal Thakur

# పోస్టర్ ఎడిట్‌పై మృణాల్ మండిపాటు

'ది ఫ్యామిలీ స్టార్' సినిమా పోస్టర్‌ను ఎడిట్ చేసిన ఓ నెటిజన్‌పై హీరోయిన్ మృణాల్ ఠాకూర్ మండిపడ్డారు. అతను చేసిన పని ఏమాత్రం నచ్చలేదన్నారు. ఇంతకీ నెటిజన్ ఏం చేశాడంటే.. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని సాఖిన్ అనే వ్యక్తి ఇన్‌స్టా వేదికగా ఓ ఫొటో షేర్ చేశాడు. గత ఏడాది దీపావళికి సంబంధించిన 'ది ఫ్యామిలీ స్టార్' పోస్టర్‌ను అతడు ఎడిట్ చేశాడు. విజయ్ దేవరకొండ స్థానంలో తన ఫొటోని పెట్టి.. మృణాల్‌తో కలిసి టపాసులు కాలుస్తున్నట్లు క్రియేట్ చేశాడు. "దీపావళి ఫొటో ఎడిటింగ్.. బాలీవుడ్ నటి ఫొటోషూట్" అని పేర్కొన్నాడు. ఇది కాస్త మృణాల్ కంట పడింది. దీనిని చూసి ఆమె అసహనానికి గురయ్యారు. వెంటనే ఆ పోస్ట్‌కు రిప్లై ఇచ్చారు. "బ్రదర్.. మీకు మీరే ఎందుకు తప్పుడు భరోసా ఇచ్చుకుంటున్నారు? మీరు చేసిన పని బాగుందనుకుంటున్నారా? ఇది ఏమాత్రం బాలేదు" అని తెలిపారు. దీనిపై నెటిజన్లు స్పందిస్తూ అతడు చేసిన పనిని తప్పుబడుతున్నారు. విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన చిత్రం ' ది ఫ్యామిలీ స్టార్'. పరశురామ్ దర్శకత్వం వహించారు. శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు నిర్మించారు. ఎన్నో అంచనాల మధ్య ఈ ఏడాది ఏప్రిల్ 5న ఈ సినిమా విడుదలైంది. అయితే ఆశించిన ఫలితం అందుకోలేకపోయింది. ప్రస్తుతం మృణాల్ ఠాకూర్ బాలీవుడ్‌లో వరుస చిత్రాలు చేస్తున్నారు. 'పూజా మేరీ జాన్', 'హై జవానీ తో ఇష్క్ హోనా హై', 'సన్ ఆఫ్ సర్దార్ 2', 'తుమ్ హీ హో' వంటి చిత్రాల్లో ఆమె నటిస్తున్నారు.

# రింగ్ మాస్టర్ వచ్చేశాడు

### మట్కా ట్రైలర్ రిలీజ్
### 14న ప్రేక్షకుల ముందుకు రానున్న మూవీ



Meenakshi Chaudhary

మెగా హీరో వరుణ్ తేజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం మట్కా . పలాస 1978 సినిమాతో హిట్ అందుకున్న కరుణ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమా నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా ఈ ట్రైలర్‌ను పంచుకున్నారు. "సర్కస్‌లో జోకర్‌ను చూసి జనం అంతా నవ్వుతారు చప్పట్లు కొడతారు. కానీ ఒక చిన్న కర్ర పట్టుకుని అదే సర్కస్‌లో పులులను, సింహాలను ఆడించేవాడు ఒకడు ఉంటాడు. అలాంటోడే వీడు రింగ్ మాస్టర్". అంటూ మాస్ ఎలివేషన్‌తో ట్రైలర్ ప్రారంభమవుతుంది. వరుణ్‌తేజ్ 'వాసు' అనే పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. నవీన్ చంద్ర, కిశోర్, రవీంద్ర విజయ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాకు జీవి ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.

# ఆ సినిమాకు రెమ్యునేషన్ తీసుకోలేదు



టాలీవుడ్ సీనియర్ నటుడు జగపతిబాబుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు ప్రముఖ నిర్మాత దిల్ రాజు. తన నిర్మాణంలో వచ్చిన ఒక సినిమాకు అసలు డబ్బులు తీసుకోకుండా నటించినట్లు తెలిపాడు. ప్రకాశ్‌రాజ్, త్రిష ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం ఆకాశమంతా. ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌పై దిల్ రాజు నిర్మించగా.. రాధ మోహన్ దర్శకత్వం వహించాడు. తండ్రికూతుళ్ల సెంటిమెంట్ నేపథ్యంలో వచ్చిన ఈ చిత్రం 2008లో విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. అయితే రీసెంట్‌గా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న దిల్ రాజు ఈ సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నాడు. ఈ సినిమాకు జగపతిబాబు రెమ్యూనరేషన్ తీసుకోలేదని వెల్లడించాడు. ఈ మూవీ టైంలో ఒక పాత్ర ఉంది చేస్తారా అని జగపతిబాబును సంప్రదించాం.. అయితే ఈ పాత్ర నచ్చడంతో మూవీ ఒకే చెప్పాడు. అనంతరం రెమ్యూనరేషన్ టాపిక్ వస్తే.. ఫ్రీగా చేస్తాను అన్నాడు. దీంతో మేం అందరం షాక్ అయ్యాం. అయితే జగపతిబాబు మాట్లాడుతూ.. నాకు వేతనం వద్దు రాజు.. మంచి చిత్రంలో భాగం అవుతున్న అది చాలు అన్నాడు. దీంతో నా కళ్లల్లో నీళ్లు తిరిగాయి అంటూ రాజు చెప్పుకొచ్చాడు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741